www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
ప్రజల గొంతుక...
దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్   సంపుటి : 16   సంచిక : 148 ఆదివారం, ఫిబ్రవరి 22, 2026, పేజీలు - 12   వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400




- కారిడార్‌ను జాతికి అంకితం చేసిన ప్రధాని మోదీ

2లో

## అందుబాటులోకి ఢిల్లీ-మీరట్
# నమో భారత్ కారిడార్

ఆలయాలే లక్ష్యంగా దాడికి స్కెచ్
నిఘా వర్గాల హెచ్చరికలు జారీ
ఇతర నగరాల్లోనూ పేలుళ్లకు కుట్ర



## ఢిల్లీ ఉగ్రకుట్రకు లష్కరే ప్లాన్

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 21 :** దేశ రాజధాని ఢిల్లీలో మరోసారి పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థ లష్కరే తయిబా(రామ) కుట్ర పన్నింది. ఈ మేరకు నిఘా వర్గాలు హెచ్చరించాయి. దీంతో ఢిల్లీ పోలీసులు హై అలర్ట్ ప్రకటించారు. ఢిల్లీలోని ఎర్రకోట, చాందీనీ చౌక్ ప్రాంతాల్లోని ప్రముఖ దేవాలయాలే లక్ష్యంగా ఎల్ఈటీ దాడులకు కుట్ర పన్నినట్లు నిఘా వర్గాలు వెల్లడించాయి. చాందీనీ మిగతా2లో...

## కాంగ్రెస్‌లో కష్టపడితేనే
# పదవులు వరిస్తాయి

- అవకాశాలను అందిపుచ్చుకుని సాగాలి ● డిసిసి అధ్యక్ష పదవి ఎదిగేందుకు తొలిమెట్టు
- ఎవ్వరికైనా మెరిట్ లిస్ట్ ప్రకారమే అవకాశం
- భిన్నాభిప్రాయాలు పార్టీ కార్యకర్తల స్థయిర్యాన్ని దెబ్బతీస్తాయి
- డిసిసి అధ్యక్షుల శిక్షణ కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి



**వికారాబాద్,ఫిబ్రవరి 21 :** భారతదేశ ఆత్మ గ్రామాల్లోనే ఉందని ముఖ్యమంత్రి తెలిపారు. గాంధీ సిద్ధాంతాలను విశ్వసించే పార్టీ కాంగ్రెస్ అని ఆయన గుర్తుచేశారు. రిజర్వేషన్లను రద్దు చేయాలనే కుట్ర జరుగుతోందని విమర్శించారు.రెండు తెలుగు రాష్ట్రాల డీసీసీ అధ్యక్షుల శిక్షణ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం




వికారాబాద్ జిల్లా అనంతగిరిలో ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ఈ శిక్షణ డీసీసీ అధ్యక్షులకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. వారి అవకాశాలను మెరుగు పరుచుకునేందుకు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పార్టీ విధానాలు, ప్రజల సమస్యలపై మిగతా2లో...

## దేశం నుంచి చొరబాటుదార్లను
# తరిమేస్తాం

ఓటరు జాబితాతో పాటు, దేశంలోనూ స్థానం లేకుండా చేస్తాం
కేంద్రహోంశాఖ మంత్రి అమిత్ షా హెచ్చరిక



**గౌహతి,21 :** నక్సలిజం నుంచి దేశం విముక్తి పొందుతున్నట్లే.. చొరబాటుదారులను ఏరివేయడం కూడా సాధ్యమేనని కేంద్ర మంత్రి అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు. అక్రమ వలసదా రులను కేవలం ఓటర్ల జాబితా నుంచే కాకుండా.. దేశం నుంచే తొలగిస్తా మన్నారు. రాబోయే ఐదేళ్లలో ఈ పనిని పూర్తి చేస్తామని మిగతా2లో...

## రాష్ట్రప్రభుత్వ విన్నపాన్ని
# మన్నించిన సిసిఐ

- కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండిలు వెంటనే స్పందించారు
- పత్తి కొనుగోళ్లు ఈ నెలాఖరు వరకు కొనసాగుతాయి
- పత్తి రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి
- వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావువెల్లడి

**హైదరాబాద్,ఫిబ్రవరి 21 :**రాష్ట్రంలో ఫిబ్రవరి నెలాఖరు వరకు కొనసాగనున్న పత్తి కొనుగోళ్లు కొనసాగుతా యని, ఈ అవకాశాన్ని పత్తిరైతులు వినియోగించుకోవాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. తమ అభ్యర్థన మేరకు పత్తి కొనుగోళ్లను ఫిబ్రవరి నెలాఖరు వరకు సీసీఐ పొడిగించిందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో పత్తి కొనుగోళ్ల గడువును పొడిగించాలని ఇప్పటికే కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లను కోరినట్లు మంత్రి తుమ్మల వెల్లడించారు. పొడిగించిన గడువును మిగతా2లో...



## మహిళల ఆర్థిక సాధికారతే
# తెలంగాణ ప్రగతి

- జాతీయ ఆర్థిక సాక్షరత సదస్సులో మంత్రి సీతక్క



**హైదరాబాద్,ఫిబ్రవరి 21 :** మహిళల ఆర్థిక సాధికారతే తెలంగాణ ప్రగతి అని మంత్రి సీతక్క అన్నారు. వారిని ఆర్థికంగా స్థితిమంతులుగా చేయడానికి ఇందిరా మహిళా శక్తి పథకాన్ని విజయ వంతంగా అమలు చేస్తున్నట్లు చెప్పారు. జాతీయ ఆర్థిక సాక్షరత సదస్సులో మహిళా సాధికారతలో తెలంగాణ సాధించిన ఆర్థిక ప్రగతిని ఆవిష్కరించారు. 46.68 లక్షల మంది మహిళలు 4.37 లక్షల స్వయం సహాయక సంఘాల ద్వారా ఆర్థికంగా ఎదుగుతున్నారని వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తోందని చెప్పారు. గడిచిన రెండేండ్లలో మహిళా సంఘాలకు రూ.35.435 కోట్ల బ్యాంకింగ్ రుణాల మంజూరు మిగతా2లో...

## అన్ని దేశాలపై 10 శాతం
# సుంకాలు


- సుంకాలు వెంటనే అమల్లోకి..
- సుప్రీం తీర్పు తర్వాత ట్రంప్ ప్రకటన
- సుప్రీం తీర్పుపై ట్రంప్ తీవ్ర నిరాశ
- వాణిజ్య దిగ్బంధం విధిస్తానని హెచ్చరిక



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 21 :** ప్రపంచ దేశాలపై అమెరికా విధించిన సుంకాలను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన తర్వాత అధ్యక్షుడు ట్రంప్ కీలక నిర్ణయం తీసుకున్నారు. అన్ని దేశాలపై 10 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించారు. ఈ సుంకాలు వెంటనే అమల్లోకి వస్తాయని ప్రకటించారు. ఈ సుంకాలు వెంటనే అమల్లోకి వచ్చేలా ఒక ఉత్తర్వుపై సంతకం చేశారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. అయితే ఈ సుంకాలు ఫిబ్రవరి 24 నుంచి అమల్లోకి వస్తాయని వైట్‌హౌస్ వెల్లడించింది. ఇవి 150 రోజుల పాటు అమల్లో ఉంటాయని తెలిపింది.అన్ని దేశాలపై 10 శాతం సుంకాలు విధించేందుకు ఓవల్ ఆఫీస్ నుంచి సంతకం చేయడం మిగతా2లో...

## సర్వే నంబర్ 333, 334
# వక్ఫ్ బోర్డ్ కాదా..?

టైటిల్ లేదు, లింక్ డాక్యుమెంట్ లేవు.
ఓ ఆర్ సి ఎవరికి ఉంది...?



వివరాలు 6లో

## అమెరికాతో ఒప్పందం
# రైతాంగానికి నష్టం

- దేశ రైతులతో పాటు తెలంగాణకూ ముప్పే ● మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు



**హైదరాబాద్,ఫిబ్రవరి 21 :** కేంద్ర ప్రభుత్వం అమెరికాతో ఇటీవల చేసుకున్న ఒప్పందాల వల్ల తెలంగాణ రైతులతో పాటూ దేశంలోని రైతులు తీవ్ర నష్టానికి గురయ్యే ప్రమాదం ఉందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. అమెరికాలో సాగవుతున్న జొన్న, మొక్కజొన్న, సోయాబీన్, పత్తి వంటి పంటలను భారతదేశంలోకి ఎలాంటి టాక్స్ లేకుండా అనుమతించడం వల్ల మన దేశంలో వివిధ రాష్ట్రాల్లో ఉన్న రైతులతో పాటు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న రైతులు ప్రమాదంలో పడతారని తెలిపారు. మన దేశంలో కూడా అన్నదాతలు మొక్కజొన్న, జొన్న, సోయాబీన్, పత్తి పంటలని ఎక్కువగా పండిస్తూ జీవనం సాగిస్తున్నారని వివరించారు. అమెరికా దేశం నుంచి ఈ పంటలను దిగుమతి మిగతా2లో...

## గ్రామీణ ప్రాంతాల్లో గడచిన 12 ఏండ్లల్లో
# ఒక్క ఇల్లు కూడా లేదు

కనీసం ఈ ఏడాదిలోనైనా 3 లక్షల ఇండ్లు మంజూరు చేయండి
పేదల సొంతింటి కల నెరవేర్చడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సంకల్పం
కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు మంత్రి పొంగులేటి విజ్ఞప్తి



**హైదరాబాద్,ఫిబ్రవరి 21 :** తెలంగాణ ప్రాంత ప్రజల ఆశలు ఆకాంక్షలకు అనుగుణంగా 2014-23 వరకు దాదాపు పది సంవత్సరాలలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో పేదల ఇండ్ల నిర్మాణం జరగలేదు. దీంతో ఇండ్ల నిర్మాణానికి ప్రజల నుంచి భారీ ఎత్తున డిమాండ్ ఉంది. దీనిని దృష్టిలో పెట్టుకొని తెలంగాణ రాష్ట్రానికి అవసరమైన ఇండ్లను మంజూరు చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పేదల సంక్షేమాన్ని మిగతా2లో...

# కాంగ్రెస్‌లో కష్టపడితేనే పదవులు వరిస్తాయి

(మొదటి పేజీ తరువాయి)

చర్చించేందుకు ఈ తరగతులు సహాయపడతాయని సీఎం అన్నారు. గాంధీజీపై లాఠీలు ఎత్తడానికి బ్రిటిషర్లు బయపడ్డారని, దేశభక్తులమని అనుకునే కొందరు తూటాలతో గాంధీని చంపారని విమర్శించారు. పార్టీలో భిన్నాభిప్రాయాలు ఉంటాయని, గాంధీ ఆలోచనలపై కూడా భిన్నాభిప్రాయాలు చెప్పినవారు ఉన్నారని తెలిపారు. 'భిన్నాభిప్రాయాలు చెప్పిన వారిని తరిమేస్తే మనకే నష్టం.. అందరూ కలిసి పనిచేస్తే అనుకున్నది సాధించవచ్చు' అని రేవంత్ అన్నారు. పార్టీలో ఏ లిస్టులకు చోటు లేదు.. కేవలం మెరిట్ లిస్టు ప్రకారమే అవకాశాలు వస్తాయి. డీసీసీ పదవి ఎంతో విలువైనది.. వచ్చిన అవకాశం దుర్వినియోగం చేసుకోవద్దు. డీసీసీ నుంచి పీసీసీ కావొచ్చు. ఎమ్మెల్యే కావొచ్చు.. ఎంపీ కావొచ్చు.. సీఎం కావొచ్చని రేవంత్ రెడ్డి అన్నారు.రెండున్నర శాతం ఓట్ల నుంచి 40 శాతం వరకు కాంగ్రెస్ పార్టీని తీసుకొచ్చామన్నారు. డిజిటల్ మెంబర్‌షిప్‌పై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. కాంగ్రెస్‌లో తొలి నుంచి భిన్నాభిప్రాయాలు వెలువరించే స్వేచ్ఛ ఉందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. భిన్నాభిప్రాయాలు చెప్పినంత మాత్రాన వారిని వేధించే సంస్కృతి పార్టీలో లేదన్నారు. మనలో మనం కొట్లాడుకుంటే పార్టీ కోసం కష్టపడే లక్షలాది కార్యకర్తలకు అన్యాయం చేసినవాళ్లమవుతామన్నారు. ఎన్నికలకు సమగ్ర సన్నద్ధత, ప్రజలతో అనుసంధానమే లక్ష్యంగా తెలంగాణ, ఏపీకి చెందిన డీసీసీ అధ్యక్షులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. మోతీలాల్ నెహ్రూ దేశం కోసం రూ.వేల కోట్ల ఆస్తులను త్యాగం చేశారు. జవహర్‌లాల్ నెహ్రూ దేశం కోసం ఎన్నో ఏళ్లు జైలులో ఉన్నారు. ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ ఈ దేశం కోసం ప్రాణాలు అర్పించారు. ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు రాహుల్‌గాంధీ కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు పాదయాత్ర చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పాదయాత్ర చేసి ప్రజల మధ్య రోజుల తరబడి ఉన్నారు. పార్టీలో అందరి పనితీరు మీద నిరంతరం పర్యవేక్షణ ఉంటుంది. మెరిట్ ఉన్నవారికి పార్టీలో కచ్చితంగా న్యాయం జరుగుతుందన్నారు. పార్టీ బాధ్యతలు తీసుకున్న వారిని వెతికి మరీ పదవులు ఇచ్చామని సీఎం చెప్పుకొచ్చారు. నాయకుల ప్రతీ కదలికను గమనిస్తూనే ఉంటామని.. మెరిట్ కోటా తప్ప కాంగ్రెస్‌లో ఏ కోటా లేదని స్పష్టం చేశారు. మెరిట్ కోటాలో పాస్ అయితేనే పదవులు వస్తాయని చెప్పారు. కాంగ్రెస్ అధ్యక్ష పదవి చాలా విలువైనదని.. ఈ పదవిని దుర్వినియోగం చేస్తే దేవుడు కూడా కాపాడలేడన్నారు. 'డీసీసీ అధ్యక్ష పదవి మీ ఉన్నతికి తొలిమెట్టు' అని పేర్కొన్నారు. అవినీతి ఆరోపణలతో కాంగ్రెస్ అగ్రనాయకులను అవమానపరచాలని బీజేపీ కుట్ర చేస్తోందని మండిపడ్డారు. రాహుల్ గాంధీకి ఉండడానికి సొంత ఇల్లు కూడా లేదని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలపై సీఎం రేవంత్ రెడ్డి పొగడ్తల వర్షం కురిపించారు. రాజకీయ వారసత్వం నుంచి షర్మిల వచ్చినా ఆమె అవకాశాలను తీసుకోలేదన్నారు. ముళ్లబాటలో కూడా ఏపీలో కాంగ్రెస్ కోసం షర్మిల కష్టపడుతున్నారని తెలిపారు. ప్రజల దగ్గరికి వెళ్ళి రాజకీయాల్లో రాణించాలని షర్మిల చేస్తున్న కృషిని ఆదర్శంగా తీసుకోవాలని ముఖ్యమంత్రి అన్నారు. కాగా, డీసీసీ అధ్యక్షుల శిక్షణ కార్యక్రమానికి తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, ఆంధ్రప్రదేశ్ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల హాజరయ్యారు. అలాగే, రెండు రాష్ట్రాల నుంచి సుమారు 70 మంది డీసీసీ అధ్యక్షులు ఈ శిక్షణ తరగతుల్లో పాల్గొన్నారు

# రాష్ట్రప్రభుత్వ విన్నపాన్ని మన్నించిన సిసిఐ

(మొదటి పేజీ తరువాయి)

వినియోగించుకొని పత్తిని అమ్ముకోవాలని పత్తి రైతులను మంత్రి తుమ్మల కోరారు.రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు, రాష్ట్రంలోని పత్తి రైతులకు ఇబ్బంది కలగకుండా, ఫిబ్రవరి నెలాఖరు వరకు పత్తి కొనుగోళ్లను కొనసాగించాలని సీసీఐ అంగీకరించినట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలియజేశారు. రైతుల ప్రయోజనాలను ప్రాధాన్యంగా తీసుకొని కొనుగోళ్ల గడువును పొడిగించాలని కేంద్ర ప్రభుత్వం మరియు సీసీఐ దృష్టికి తీసుకెళ్లగా, వారు సానుకూలంగా స్పందించారని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో ఈ సీజన్‌లో పత్తి సాగు ఆలస్యంగా ప్రారంభమవడంతో దిగుబడులు కూడా ఆలస్యంగా మార్కెట్‌కు వస్తున్నాయి. ఈ వాస్తవ పరిస్థితిని కేంద్రానికి వివరిస్తూ కొనుగోళ్ల గడువును పొడిగించాలని మంత్రి గారు కోరారు. అలాగే కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ తో రాష్ట్ర పరిస్థితిని వివరించి, రైతులకు నష్టం జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలో ఈ సంవత్సరం 45.32 లక్షల ఎకరాలలో పత్తిని సాగు చేయగా, 28.29 లక్షల మెట్రిక్ టన్నుల పత్తి ఉత్పత్తి అవుతుందని అంచనా వేయడం జరిగింది. ఇప్పటివరకు 8,80,053 మంది రైతుల నుంచి రూ.12,823 కోట్ల విలువైన 16.15 లక్షల మెట్రిక్ టన్నుల పత్తిని సీసీఐ కొనుగోలు చేసింది. అదేవిధంగా ఇప్పటివరకు మార్కెట్ ద్వారా 2.24 లక్షల మెట్రిక్ టన్నుల నాణ్యత ప్రమాణాలు లేని పత్తిని కోనుగోలు చేయడం జరిగింది. అయినప్పటికీ రాష్ట్రంలో ఇంకా 9.99 లక్షల మెట్రిక్ టన్నుల పత్తి రైతుల వద్ద ఉందని మార్కెటింగ్ అధికారులు అంచనా వేయడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ సంవత్సరం కొత్తగా తీసుకొచ్చిన కపాస్ కిసాన్ పై మొదట రైతులు మరియు జిన్నర్ల నుండి వ్యతిరేకత వచ్చినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్కటిగా సమస్యలను పరిష్కరిస్తూ, రైతులకు దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం తీసుకోచ్చిన యాప్ కి రాష్ట్ర ప్రభుత్వం సపోర్టు చేసిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. దీంతో ఈ యాప్ ద్వారా రైతులు క్యూలలో నిలబడే అవకాశం లేకుండా, సమయపాలన పాటిస్తూ, రైతులకు దగ్గరలోని పత్తి కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించుకునే అవకాశం కలగడంతో పాటు, పత్తి కొనుగోళ్లను రెగ్యులేట్ చేస్తూ, పారదర్శకంగా కొనుగోళ్లను చేపట్టే వెసులుబాటు కలిగిందన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో రైతులకు సమయానికి ఎరువుల పంపిణీకి తమ సర్కారు మొబైల్ యూరియా బుకింగ్ యాప్ ని తీసుకొచ్చిందన్నారు. తద్వారా యూరియా బ్లాక్ మార్కెటింగ్ అరికట్టడంతో పాటు అధిక నిల్వలను నియంత్రిస్తూ పారదర్శక పంపిణీ వ్యవస్థ అమల్లోకి వచ్చిందన్నారు. పంట పూర్తిగా మార్కెట్‌కు రాకముందే సీసీఐ వారు పత్తి కొనుగోళ్లు నిలిపివేస్తారనే సమాచారంతో రైతుల్లో ఆందోళన నెలకొందని, నాణ్యమైన పత్తిని ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ ధరకు అమ్ముకోవాల్సి వస్తుందనే భయం రైతుల్లో ఉన్న నేపథ్యంలో, మరో 30 రోజులు కొనుగోలు కేంద్రాలను కొనసాగించాలని మంత్రి తుమ్మల సీసీఐను ప్రత్యేకంగా కోరారు.

# అమెరికాతో ఒప్పందం రైతాంగానికి నష్టం

(మొదటి పేజీ తరువాయి)

చేసుకోవడం వల్ల తెలంగాణలో ఉన్న రైతులంతా నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో రైతులకు సంబంధించిన ఓ కార్యక్రమానికి హరీశ్‌రావు ఇవాళ (శనివారం) హాజరయ్యారు. వివిధ స్టాల్స్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. రైతులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకొని వ్యవసాయం చేస్తే మంచి లాభాలు పొందే అవకాశం ఉందని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా వస్తున్న యాంత్రిక పరికరాలను ఉపయోగించుకోవాలని దిశానిర్దేశం చేశారు. గత రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ సర్కార్ రైతు భరోసా రావడం లేదని హరీశ్‌రావు ఆరోపించారు.

# మహిళల ఆర్థిక సాధికారతే తెలంగాణ ప్రగతి

(మొదటి పేజీ తరువాయి)

చేశామన్నారు.ఇందిరా మహిళా శక్తితో 2.05 లక్షల సూక్ష్మ వ్యాపారాలను మహిళా సంఘాలు స్థాపించాయని చెప్పారు. సమ్మక్క, సారలమ్మ జాతరలో ప్రభుత్వ ప్రోత్సాహంతో మహిళా సంఘాలకు రూ.3.5 కోట్లు లాభాలు వచ్చాయన్నారు. వారికి స్థిరమైన ఆదాయం కల్పించేందుకు ఆర్టీసీ అ÷-దదె బస్సులు, పెట్రోల్ బంకులు, సోలార్ ఎలాంట్లు మహిళా సంఘాలతో ఏర్పాటు చేయిస్తున్నామని తెలిపారు. జీడీపీలో మన దేశ మహిళల భాగస్వా మ్యం 18 శాతమే నమోదైందని ఆవేదన వ్యక్తం చేశారు. అదే అభివృద్ధి చెందిన దేశాల్లో ఇది 40 శాతంగా ఉందన్నారు. మంత్రి సీతక్క ప్రసంగాన్ని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ప్రశంసించారు.

# అన్ని దేశాలపై 10 శాతం సుంకాలు

(మొదటి పేజీ తరువాయి)

తనకు చాలా గౌరవంగా ఉందని ట్రూత్ పోస్ట్‌లో పేర్కొన్నారు. ఇవి దాదాపు వెంటనే అమల్లోకి వస్తాయని తెలిపారు. ఈ విషయంపై అందిరికి ధన్యవాదాలు అని రాసుకొచ్చారు. చట్టపరమైన మరో అధికారాన్ని అమలు చేసే వరకు ఈ కొత్త సుంకం అమల్లో ఉంటుందని వైట్ హౌస్ అధికారి ఒకరు పేర్కొన్నారు. వాణిజ్య భాగస్వాములు అమెరికాతో కుదుర్చుకున్న ఒప్పందాలు ప్రకారం టారిఫ్‌లు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. భారత్ 10 శాతం టారిఫ్ చెల్లించాలా అలాగే ఇది గతంలో ఇంటర్నేషనల్ ఎమర్జెన్సీ ఎకానమీక్ పవర్ యాక్ట్(ఐఈఈపీఏ) కింద విధించిన టారిఫ్‌లను భర్తీ చేస్తారా అని ప్రశ్నకు వైట్‌హౌస్ అధికారి ఈ మేరకు స్పందించారు. ఈ 10 శాతం గ్లోబల్ టారిఫ్ అనేది అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేపట్టిన రక్షణాత్మక వాణిజ్య విధానంలో భాగమని పేర్కొన్నారు. చెల్లింపుల సమతుల్యత లోటును తగ్గించడం, అన్యాయ వాణిజ్య విధానాలను పరిష్కరించే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. మరోవైపు రష్యా నుంచి దిగుమతి చేసుకుంటున్న చమురు కొనుగోళ్లను భారత్ తన అభ్యర్థన మేరకు గణనీయంగా తగ్గించిందని డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. భారత్‌తో తనకు అద్భుతమైన సంబంధం ఉందని తెలిపారు. వైట్‌హౌస్‌లో అమెరికా సుప్రీంకోర్టు తను విధించిన టారిఫ్‌లను రద్దు చేస్తూ ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఇక భారత్‌తో ట్రేడ్ డీల్ కొనసాగుతుందని ట్రంప్ స్పష్టం చేశారు. పరస్పర టారిఫ్‌లను 18 శాతానికి తగ్గించిన ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాలు కొత్త చట్టపరమైన మార్గాల ద్వారా కొనసాగుతాయని సంకేతాలు ఇచ్చారు. ఇదిలా ఉండగా, సుంకాలతో భారత్- పాక్ యుద్ధాన్ని పరిష్కరించినట్లు డొనాల్డ్ ట్రంప్ పునరుద్ఘాటించారు. 'నేను పరిష్కరించిన 8 యుద్ధాల్లో 5 యుద్ధాలను టారిఫ్‌ల ద్వారా ముగించాను. మీకు నచ్చినా, నచ్చకపోయినా నేను 8 యుద్ధాలను ముగించాను. అందులో భారత్-పాకిస్థాన్ వంటి అణు యుద్ధానికి దారితీసే పెద్ద వివాదాలు కూడా ఉన్నాయి. గురువారం జరిగిన పీస్ బోర్డ్ సమావేశంలో పాకిస్థాన్ ప్రధానమంత్రి మాట్లాడుతూ, అధ్యక్షుడు ట్రంప్ జోక్యం వల్ల 3.5 కోట్ల ప్రాణాలు కాపాడారని అన్నారు. వారు చాలా ప్రమాదకర చర్యలకు సిద్ధమవుతున్నారు' అని ట్రంప్ వ్యాఖ్యానించారు.భారత్-పాక్ ఘర్షణ సమయంలో 10 యుద్ధవిమానాలు కూల్చివేసినట్లు ట్రంప్ తెలిపారు. గురువారం 11 విమానాలు కూల్చివేశారని చెప్పిన ఆయన, ఇప్పుడు సంఖ్యను 10కి తగ్గించారు. ఆ యుద్ధం అణు యుద్ధానికి దారితీసేలా సాగుతోందని అన్నారు. దానిని టారిఫ్‌ల ద్వారానే ఆపినట్లు చెప్పారు. ఇరు దేశాలకు యుద్ధం చేయాలనుకుంటే చేయండని, కానీ అమెరికాతో వ్యాపారం చేయలేరు తేల్చి చెప్పాను. ప్రతి దేశంపై 200 శాతం టారిఫ్ విధిస్తాను హెచ్చరించాను. దీంతో ఇరుదేశాలు ఫోన్ చేసి విరమణ ఒప్పందానికి వచ్చినట్లు చెప్పారని ట్రంప్ పేర్కొన్నారు.మరోవైపు తన పన్నుల విధింపు అధికారాన్ని కట్టడి చేస్తూ అమెరికా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అగ్గిమీద గుగ్గిలమవుతున్నారు. శ్వేతసౌధంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన న్యాయవ్యవస్థపై ధ్వజమెత్తారు. ఈ తీర్పు దేశానికి తీరని అవమానమని, కొందరు న్యాయమూర్తులకు దేశం కోసం సరైన నిర్ణయం తీసుకునే ధైర్యం లేదని విమర్శించారు. అంతటితో ఆగకుండా, ఈ తీర్పు వెనుక 'విదేశీ ప్రయోజనాలు' ఉన్నాయని, న్యాయమూర్తులు బయటి వ్యక్తుల ప్రభావానికి లోనయ్యారని సంచలన ఆరోపణలు చేశారు. సుప్రీంకోర్టు తీర్పు తనను ఆపలేదని ట్రంప్ స్పష్టం చేశారు. పాత చట్టం కింద వేసిన పన్నులను కోర్టు కొట్టివేస్తే, తక్షణమే 'సెక్షన్ 122' కింద 10 శాతం గ్లోబల్ టారిఫ్ విధిస్తూ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై సంతకం చేశారు. "నేను ఎంత పన్ను వేయాలనుకుంటే అంత వేస్తాను.

పాత చట్టాల కంటే ఇప్పుడు మా దగ్గర ఉన్నవి చాలా శక్తిమంతమైనవి. అవసరమైతే ఏ దేశంపైనైనా వాణిజ్య దిగ్బంధం విధిస్తాను, ఇతర దేశాల వాణిజ్యాన్ని దెబ్బతీసే అధికారం నాకుంది" అంటూ ఆయన తన దూకుడును ప్రదర్శించారు. సుంకాల విధింపు వల్ల అమెరికాలో పరిశ్రమలు కళకళలాడుతున్నాయని ట్రంప్ చెప్పుకొచ్చారు. జార్జియాలోని ఒక స్టీల్ ప్లాంట్ యజమాని తనను కలిసి "సార్, మిమ్మల్ని ముద్దు పెట్టుకోవాలని ఉంది" అని అన్నారని ఆయన గుర్తు చేసుకున్నారు. విదేశీ వస్తువుల దిగుమతి ఆగిపోవడంతో అమెరికాలో నిరు ద్యోగం తగ్గిందని, స్టాక్ మార్కెట్ 50 వేల మార్కును దాటిందని ఆయన గర్వంగా ప్రకటించారు. సుప్రీం కోర్టు తీర్పుతో గతంలో వసూలు చేసిన సుమారు 175 బిలియన్ డాలర్ల పన్ను ఆదాయం ఇప్పుడు అనిశ్చితిలో పడింది. ఆ డబ్బును వెనక్కి ఇవ్వాల్సి ఉంటుందా అన్న ప్రశ్నకు.. "కోర్టు ఆ విషయం గురించి చర్చించలేదు, దీనిపై మరో ఐదేళ్ల పాటు కోర్టులో పోరాటం సాగుతుంది" అని ట్రంప్ దాటవేశారు.

# అందుబాటులోకి ఢిల్లీ-మీరట్ నమో భారత్ కారిడార్

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 21 :** ఢిల్లీ, పశ్చిమ ఉత్తరప్రదేశ్ మధ్య ప్రయాణాన్ని సులభతరం చేస్తూ కేంద్ర ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం మీరట్‌లో పర్యటించి సుమారు రూ.12,930 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ పర్యటనలో భాగంగా 82 కిలోమీటర్ల పొడవైన ఢిల్లీ-ఘజియాబాద్-మీరట్ 'నమో భారత్' రీజనల్ రాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్కారిడార్‌ను పూర్తిస్థాయిలో జాతికి అంకితం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధాని మోదీ 'మీరట్ మెట్రో' సేవలను కూడా జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం శతాబ్ది నగర్ స్టేషన్ నుంచి మీరట్ సౌత్ స్టేషన్ వరకు మెట్రోలో ప్రయాణించారు. తాజా ప్రారంభోత్సవంతో ఢిల్లీలోని సారాయ్ కాలే ఖాన్ నుంచి మీరట్‌లోని మోదీపురం వరకు ప్రయాణ సమయం కేవలం 58 నిమిషాలకు తగ్గనుంది. ఇంతకుముందు ఈ ప్రయాణానికి దాదాపు మూడు గంటల సమయం పట్టేది. గంటకు 120 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించే మీరట్ మెట్రో, దేశంలోనే అత్యంత వేగవంతమైన మెట్రో వ్యవస్థగా నిలవనుంది. మరో విశేషమేమిటంటే, ఒకే రైల్వే ట్రాక్‌పై రీజనల్ రైలు (నమో భారత్), లోకల్ మెట్రో (మీరట్ మెట్రో) నడవడం దేశంలో ఇదే తొలిసారి. ఈ కొత్త విధానం పట్టణ రవాణా వ్యవస్థలో ఒక మైలురాయిగా నిపుణులు అభివర్ణిస్తున్నారు. ఈ ప్రాజెక్టుల ద్వారా రద్దీ తగ్గడంతో పాటు పర్యావరణ హితమైన రవాణాకు మార్గం సుగమం అవుతుందని ప్రభుత్వం తెలిపింది.

# ఢిల్లీ ఉగ్రకుట్రకు లష్కరే ప్లాన్

(మొదటి పేజీ తరువాయి)

చౌక్ ప్రాంతంలోని ఒక దేవాలయంపై ఐఈడీతో దాడి చేసేందుకు ఉగ్రవాదులు వ్యూహం పన్నుతున్నట్లు నిఘా వర్గాలు హెచ్చరించాయి. ఫిబ్రవరి 6న పాకిస్థాన్‌లోని ఇస్లామాబాద్‌లోని ఒక మసీదులో జరిగిన పేలుడుకు ప్రతీకారంగా, భారత్‌లోని ప్రముఖ ధార్మిక స్థలాలపై దాడులు చేయాలని లష్కరే ప్లాన్ చేస్తోందని నిఘా వర్గాలు చెబుతున్నాయి. కేవలం ఢిల్లీలోనే కాకుండా, దేశంలోని ఇతర ప్రాంతాల్లోని ప్రముఖ దేవాలయాలు కూడా ఉగ్రవాదుల హిట్ లిస్టులో ఉన్నట్లు తెలుస్తోంది. గత ఏడాది నవంబర్ 10న ఎర్రకోట మెట్రో స్టేషన్ సమీపంలో జరిగిన కారు బాంబు పేలుడులో 12 మంది మరణించిన సంగతి తెలిసిందే. ఆ ఘటనపై దర్యాప్తు ఇంకా కొనసాగుతూనే ఉంది. ఈ క్రమంలో మరోసారి ఎర్రకోట పరిసర ప్రాంతాలపై ముప్పు పొంచి ఉందని నిఘా వర్గాల నుంచి హెచ్చరికలు రావడం దేశ రాజధానిలో కలకలం రేపుతోంది.

# దేశం నుంచి చొరబాటుదార్లను తరిమేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

చెప్పారు. అస్సాంలోని కామ్‌రూప్‌లో పోలీస్ 10వ బెటాలియన్ కొత్త క్యాంపస్‌కు శంకుస్థాపన చేసిన అనంతరం ఓ సభలో ఆయన ఈమేరకు ప్రసంగించారు. చొరబాటుదారుల ఆక్రమణల నుంచి విడిపించిన స్థలంలోనే ఈ కొత్త క్యాంపస్‌ను నిర్మిస్తున్నట్లు తెలిపారు.చొరబాటుదారులను వారు ఆక్రమించిన స్థలాల నుంచి తరిమికొట్టినంత మాత్రాన సమస్య తీరిపోదు. వారు మరోచోట స్థిరపడే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో వారిని మొత్తంగా దేశం నుంచే బయటకు పంపించాలి. అక్రమ వలసదారులను బహిష్కరిస్తామని గతంలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చెప్పారు. కానీ.. కాంగ్రెస్ ఆ పని చేయబోదు. ఎందుకంటే వారే ఆ పార్టీకి ఓటు బ్యాంకు' అని అమిత్ షా ఆరోపించారు. చొరబాటుదారులను రక్షించాలనే హస్తం పార్టీ విధానాలు.. అస్సాంకు ముప్పుగా మారాయని విమర్శించారు. ఒకవేళ వారిపై చర్యలు తీసుకునే విషయానికి కాంగ్రెస్ కట్టుబడి ఉంటే.. పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఆ విషయాన్ని పొందుపర్చాలని సవాల్ విసిరారు.రానున్న ఐదేళ్లలో ఈశాన్య భారతంలో అస్సాం పారిశ్రామిక కేంద్రంగా మారుతుందని అమిత్ షా చెప్పారు. అనంతరం గువాహటిలో నిర్వహించిన సీఆర్పీఎఫ్ డే పరేడ్‌లో పాల్గొన్నారు. శౌర్యపరాక్రమాలు, దేశభక్తిలో అందరికీ ఆదర్శంగా సీఆర్పీఎఫ్ నిలుస్తోందని పేర్కొన్నారు.

# ఆరు రాష్ట్రాల్లో పూర్తయిన సర్ ప్రక్రియ

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 21 :** ఆరు రాష్ట్రాలు,కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఎన్నికల కమిషన్ చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పూర్తయింది. ఆ వివరాలను ఎన్నికల కమిషన్ శనివారంనాడు విడుదల చేసింది. రివిజన్ పక్రియలో భాగంగా ఆయా రాష్ట్రాల్లో పెద్ద సంఖ్యలో అనర్హత కలిగిన ఓటర్లను జాబితా నుంచి తొలగించింది. తాజాగా విడుదల చేసిన జాబితాలో అన్ని రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల కంటే గుజరాత్‌లో అత్యధికంగా ఓటర్ల తొలగింపు చోటుచేసుకుంది. రికార్డు స్థాయిలో 68 లక్షల 12 వేల 711 మందిని జాబితా నుంచి తొలగించింది. ఎస్ఐఆర్ పక్రియకు ముందు 5,08,43,436 మంది ఓటర్లు ఉండగా అది ప్రస్తుతం 4,40,30,725కు తగ్గింది. మధ్యప్రదేశ్‌లో 34,25,078 మందిని ఓటర్ల జాబితా నుంచి తొలగించింది. దీంతో ఓటర్ల సంఖ్య 5,74,06,143 నుంచి 5,39,81,065కు తగ్గింది. తర రాష్ట్రాల్లోన్రూ గణనీయంగా ఓటర్ల జాబితాలో సవరణలు చేటుచేసుకున్నాయి. రాజస్థాన్‌లో ఓటర్ల సంఖ్య 5,46,56,215 నుంచి 5,15,19,929 మందికి తగ్గింది. ఛత్తీస్‌గఢ్‌లో 2,12,30,737 నుంచి 1,87,30,914కు, కేరళలో 2,78,50,855 నుంచి 2,69,53,644కు తగ్గింది. గోవాలో ఓటర్ల సంఖ్య 11,85,034 నుంచి 10,57,566కు తగ్గింది. కేంద్ర పాలిత ప్రాంతాలైన అండమాన్ నికోబార్ ఐలాండ్స్‌లో 52,364 మందిని జాబితా నుంచి తొలగించారు. దీంతో ఓటర్ల సంఖ్య 3,10,404 నుంచి 2,58,040కి తగ్గింది. పుదుచ్చేరిలో ఓటర్ల సంఖ్య 10,21,578 నుంచి 9,44,211 మందికి, లక్షద్వీప్‌లో 57,813 నుంచి 57,607కు తగ్గింది. ఓటర్ల మరణం, శాశ్వతంగా నివాసస్థలాల మార్పు, పలుచోట్ల రిజిస్టర్ చేయించుకోవడం, ఇతర అనర్హత కారణాల వల్ల ఓటర్ల తొలగింపు జరిగిందని, కొత్త ఓటర్లకు జాబితాలో చోటు కల్పించామని ఈసీ తెలిపింది. ఎన్నికల జాబితా అప్‌డేట్ అనేది నిరంతర పక్రియ అని, అర్హత కలిగిన పౌరులు అప్లయ్ చేసుకోవడం, ఎంట్రీల కరెక్షన్ వంటివి చేసుకోవచ్చని పేర్కొంది.

# గ్రామీణ ప్రాంతాల్లో గడచిన 12 ఏండ్లల్లో ఒక్క ఇల్లు కూడా లేదు

(మొదటి పేజీ తరువాయి)

విస్మరించిన ఆనాటి ప్రభుత్వం పది సంవత్సరాలల్లో కేంద్రం నుండి ఒక ఇల్లు కూడా తీసుకోలేదు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు గ్రామీణ ప్రాంతాలకు ఇండ్లు మంజురు చేయాలని గడిచిన రెండు సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వానికి పదేపదే విజ్ఞప్తి చేస్తూనే ఉన్నాం. కానీ కేంద్రం నుంచి సానుకూల స్పందన రావడం లేదు. కనీసం ఈ ఆర్థిక సంవత్సరంలోనైనా గ్రామీణ ప్రాంతాలకు 3 లక్షల ఇండ్లు మంజురు చేయాలని కేంద్రాన్ని కోరారు. కేంద్ర వ్యవసాయ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ రాష్ట్ర పర్యటనకు వచ్చిన సందర్భంగా శనివారం హైదరాబాద్ లో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆయనతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో గృహ నిర్మాణానికి సంబంధించి పలు అంశాలను ప్రస్తావించారు. ఈ మేరకు వినతి పత్రాన్ని అందజేశారు. గత ప్రభుత్వం రాష్ట్రంలో గృహ నిర్మాణాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. పది సంవత్సరాలలో సంవత్సరానికి కనీసం పదివేల ఇండ్లను కూడా నిర్మించలేదు. పైగా కేంద్ర ప్రభుత్వం నుంచి ఒక ఇల్లు కూడా తీసుకోలేదు. ఈ పరిస్థితుల నేపథ్యంలో రెండేళ్ల క్రితం రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అధికారంలోకి వచ్చిన మా ప్రభుత్వం పేదల ఇండ్ల నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. వచ్చే మూడు సంవత్సరాలలో రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ ఇండ్లు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటికే ఈ ఏడాది దాదాపు నాలుగు లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజురు చేయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం చేయూతనిస్తే ఈ కార్యక్రమం మరింత వేగవంతం అవుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం గతంలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ 1.0లో భాగస్వామ్యం కాలేదు. తెలంగాణ రాష్ట్రంలో గత 12 ఏళ్లలో ఏర్పడిన పెండింగ్ డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని రాష్ట్రంలోని పరిస్థితులను అర్థం చేసుకొని ఈ ఆర్థిక సంవత్సరములో 3 లక్షలు, వచ్చే ఏడాది మరో రెండు లక్షల ఇండ్లను మజూరు చేయాలని' మంత్రి పొంగులేటి కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కి విజ్ఞప్తి చేశారు. పేద కుటుంబాలకు సురక్షితమైన, గౌరవప్రదమైన నివాసాన్ని కల్పించడం రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని, పేదలకు సొంతింటి కల నెరవేర్చడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సంకల్పమని, ఈ లక్ష్య సాధనలో కేంద్రం సానుకూలంగా స్పందిస్తుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

## కోటంచ దేవస్థానాన్ని సందర్శించిన ఆయిల్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి



**రేగొండ, ప్రతినిధి ఫిబ్రవరి 21 (పీపుల్స్ న్యూస్):**మండలంలోని కోటంచ గ్రామంలోని సుప్రసిద్ధ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు సందర్శిస్తున్నారు. విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి ముందుగా ఆయిల్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి ఆలయానికి రావడంతో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తో పాటు కాంగ్రెస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ముందుగా ఎమ్మెల్యే దొంతి , స్థానిక ఎమ్మెల్యే గండ్ర, ఆలయ చైర్మన్ నాయినేని సంపత్ రావు తో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం పూజారులు స్వామివారి తీర్థ ప్రసాదాలను, స్వామి వారి జ్ఞాపకతో కూడిన చిత్రపటాన్ని ఆయనకు అందజేశారు.కాగా కాంగ్రెస్ శ్రేణులు జిల్లా సీనియర్ నాయకులు మీడియా ఇన్చార్జి మోడెం ఉమేష్ గౌడ్ ఆధ్వర్యంలో జంగా రాఘవరెడ్డిని శాలువలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సంపత్ రావు తో పాటు మాజీ ఎంపీటీసీ కేసిరెడ్డి ప్రతాపరెడ్డి, స్థానిక సర్పంచ్ చావటి మొగిలి పంచాయతీ కార్యదర్శి అమూల్య జీవిత మమతా రెడ్డి రేపాక, సర్పంచి గూట్ల తిరుపతి పలు మండలాల కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్పీకర్ గడ్డం ప్రసాద్ ను కలిసిన రేగొండ గ్రామ సర్పంచ్ మౌనిక అజయ్.



**రేగొండ, ప్రతినిధి ఫిబ్రవరి21 (పీపుల్స్ న్యూస్)**రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ ఆలయంలో నిర్వహిస్తున్న విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా రేగొండ మేజర్ గ్రామపంచాయతీ వారణాసి మౌనిక అజయ్ మర్యాదపూర్వకంగా కలిశారు. స్వామి వారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కు ఎమ్మెల్యే గండ్రతో కలిసి సర్పంచి మౌనిక అజయ్ గ్రూప్ ఫోటో దిగి ఆనందపడ్డారు. కార్యక్రమాల అనంతరం స్పీకర్ ఆలయ పునర్ నిర్మాణం అభివృద్ధి పనులతో శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం మరో యాద్రాద్రిగా ఈ ప్రాంత ప్రజలకు అందుబాటులోకి స్థానిక ఎమ్మెల్యే గండ్ర కృషి అభినందనీయమన్నారు.

## రామప్ప దేవాలయంను సందర్శించిన ఆర్టిఐ కమిషనర్



**(రామప్ప)ములుగు జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 21 (పీపుల్స్ న్యూస్):** మండలంలోని పాలంపేట గ్రామంలో గల రామప్ప దేవాలయంను శనివారం ఆర్టిఐ కమిషనర్ పి.వి. శ్రీనివాసరావు కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించారు ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు ఉమాశంకర్ ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేసి,శాలువాలతో సన్మానించారు. ఆలయ విశిష్టతను శిల్పకళా ప్రాముఖ్యతను టూరిజం గైడ్ గోరంటాల విజయ్ కుమార్ వివరించారు, వారి వెంట టూరిస్ట్ పోలీస్ బద్రు వెంకటాపూర్ పోలీసులు దేవాదాయ పురావస్తు పర్యాటక శాఖల సిబ్బంది ఉన్నారు

## దివంగత నేత కీ:శే స్వర్గీయ నల్లెల్ల కుమార స్వామి 3వ వర్ధంతి

### నివాళులు అర్పించిన రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క..





**ములుగు జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 21 (పీపుల్స్ న్యూస్):**ములుగు జిల్లా కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు కీ:శే స్వర్గీయ నల్లెల్ల కుమార స్వామి 3వ వర్ధంతి సందర్భంగా వారి నివాసంలో రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క పాల్గొని వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారు జిల్లాలో చేసిన సేవలు స్మరించుకుంటూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్,మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి,ములుగు మున్సిపాలిటీ చైర్మన్ చింతనిప్పుల చంద్రకళ బిక్షపతి, వైస్ చైర్మన్ ఆసియా షాహిన్ రియాజ్ మీర్జా ,కౌన్సిలర్లు,సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ముఖ్య మంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన

### జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్. మహేందర్.జి.





**ములుగు జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 21 (పీపుల్స్ న్యూస్)**శనివారం కన్నాయి గూడెం దేవాదుల ప్రాజెక్ట్ రాష్ట్ర ముఖ్య మంత్రి పర్యటన ఏర్పాట్లను అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, జిల్లా ఇంచార్జ్ ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ తో కలిసి పరిశీలించారు.ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి కన్నాయిగూడెం దేవాదుల ప్రాజెక్ట్ పరిశీలన పర్యటన సందర్భంగా అదనపు కలెక్టర్ ప్రాజెక్ట్ ఆవరణలో అధికారుల సమావేశ ప్రాంతాన్ని , హెలిపాడ్,గోదావరి నది వ్యూ పాయింట్‌ను పరిశీలించి,అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఇర్రిగేషన్ఈఈ శంకరయ్య, నారాయణ, ఆర్ డి ఓ వెంకటేష్, డి పి ఓ వెంకయ్య ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## "నిర్వహణ" సిద్ధంతంగా మారిన "నియంత్రణ" నినాదం

శతాబ్ధంలో కొత్త శబ్ధం:

.........................................

మోహన్ భగవత్... హిందూ మూలాలతో పరోక్షంగా దేశాన్ని నడిపిస్తున్న కీలక వ్యక్తి. ఆర్ఎస్ఎస్ చీఫ్ కూడా... ఆయన ఏ వ్యాఖ్యలు చేసినా వెనుక అంతర్యార్థాలు ఎన్నో కనబడతాయి... ఇటీవల =లూ శాతాబ్ధి వేడుకల్లో మోహన్ భగవత్ మరో కొత్త నినాదాన్ని అందించిండ్రు. అదే ప్రతొక్కరూ ముగ్గురు పిల్లలు కనాల్సిందేనని... దేశంలో కొన్ని నివేదికలు కూడా జనాభా విషయంలో ఇద్దరి కంటే ఎక్కువ మంది అవసరమని స్పష్టం చేశాయి. దీని ఆధారంగా దేశాన్ని దృష్టిలో ఉంచుకొని చెబుతున్నట్లు తెలిపిండ్రు.. ప్రస్తుతం దేశంలో సరిపడే జనాభా ఉండాలి, లేకుంటే దేశంలోని కాలానుగుణంగా సమస్యలను ఎదుర్కోలేం, అందుకే ప్రతొక్కరూ ముగ్గురు మాత్రమే.. ఎక్కువ ఉండకూడదనేది అందరూ అంగీకరించాల్సిందేనని తెలిపిండ్రు.. హిందూ సమాజాన్ని ఐక్యం చేసి సాధికారత కల్పించాలని పిలుపునిచ్చిండ్రు. హిందూ కుటుంబాలు ముగ్గురు పిల్లలను కనాలి.. అలాగే చొరబాటు దారులు, మతం మారినోళ్లను గుర్తించాలి, ఉద్యోగాల్లో ఉంటే వారిని బహిష్కరించాలి. ఇదే హిందూ సమాజానికి కీలక మందు. తగ్గుతున్న హిందూ జనాభాను చూస్తే ఆందోళనకరంగా ఉందని మోహన్ భగవత్ అన్నారు. ఇప్పటికే హిందూ కుటుంబాలు సగటు కంటే తక్కువగా సంతానోత్పత్తి ఉన్న సమాజాలు భవిష్యత్తులో నిర్వీర్యమవుతాయని చెప్పిండ్రు... ప్రస్తుతం ముందున్న పరిష్కారం కొత్త జనరేషన్ కు ముగ్గురు పిల్లల అవగాహన కల్పించాల్సిందే, సృష్టిని ముందుకు తీసుకెళ్లడమే మన లక్ష్యం. పౌర సమాజమంతా ఒకే దేశం, ఒకే జన్మభూమిపై పట్టుబిగించాలి. కాలానుగుణంగా సనాతన ఆలోచనలను ముందుకు తీసుకెళ్లాలని దేశానికి పిలుపునిచ్చారు... మన దేశ సాంప్రదాయం మహిళలకు గౌరవప్రదమైన స్థానం ఇస్తుంది, యావత్తు ప్రపంచంలోని సమస్యలకు పరిష్కార మార్గాలు మన దేశ నాగరికతలో ఉన్నాయి.. అందుకోసం బలహీన వర్గాలకు మద్దతుగా నిలిచి సమాజిక సామరస్యాన్ని పెంపొందించాలని మోహన్ భగవత్ అన్నారు... పరోక్షంగా అమెరికా, చైనాలో కొన్ని శక్తులు దేశానికి వ్యతిరేకంగా పనిచేస్తున్నాయని విమర్శించారు. కెరీర్ అంటే కేవలం ఎక్కువ సంపాదించడం లేదా వినియోగించడం కాదు.. ఇతరులను పంచుకోవడం, సేవ చేయడమనేది పిల్లలకు నేర్పించాలి. ముఖ్యంగా దేశానికి అన్నిటికంటే ఉన్నత విలువలు ఉన్న కుటుంబాలను అందించాలి. సమాజానికి వ్యక్తి కాదు, కుటుంబమే ప్రాథమిక యూనిట్ అని, సామాజిక ప్రవర్తన దానిలోనే రూపుదిద్దుకుంటుందని భగవత్ అన్నారు.

కాలంతో కరిగిపోయిన నినాదం:

.........................................

1990లో దేశ జనాభా విపరీతంగా పెరిగిపోతున్న నేపథ్యంలో యావత్ దేశం ఆందోళనలో పడింది. అప్పట్లో జనాభా నియంత్రణ కోసం అందుబాటులో ఉన్న అవకాశాలన్నీ ఉపయోగించేశారు. "ముగ్గురు వద్దు...ఇద్దరు ముద్దు" అనే నినాదాన్ని ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు కూడా ఉద్యమంలా ప్రచారాలు చేశాయి. ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లలు ఉంటే పథకాలు రావని, అనర్హతగా పరిగణించి కట్టడి చర్యలు తీసుకున్నారు. స్థానిక సంస్థల్లో పోటీ చేసేందుకు కూడా ఇద్దరు పిల్లల నిబంధన గ్రామ, పట్టణ అమలు చేయడం జరిగింది. ఆంధ్రప్రదేశ్‌తో పాటు గుజరాత్, మహారాష్ట్ర, ఉత్తరాఖండ్, ఒడిశా, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో ఈ నిబంధనలతో చట్టాలు చేసి అమలు చేస్తున్నారు. జనాభా పెరగడం వల్ల వచ్చే అనర్థాలను కళ్లకు గట్టినట్లు చెప్తూ ప్రచారం చేసేవారు. అయితే కాలం మారే కొద్దీ ఇద్దరు బిడ్డల నినాదం మరింత బలంగా మారి ఆర్థిక అవకాశాలకు తలొగ్గి ఒక్కరికే పరిమితమైన కుటుంబాలు పెరిగాయి. అధిక సంతానం వల్ల వారి పోషించడంలో భారం, చదువు వ్యయం భరించలేమన్న భయం బాగా ఫలించింది. కానీ ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి. సరికొత్త నినాదం అమల్లోకి వచ్చింది. పిల్లలను ఎక్కువ మందిని పిల్లలు ఉంటేనే జాతి నిర్వీర్యాన్ని అడ్డుకోగలమని ముందున్న లక్ష్యంగా మారింది. ఒకప్పుడు స్థానిక సంస్థలు, సర్పంచ్ ఎన్నికల్లోనూ ముగ్గురు పిల్లలు ఉంటే పోటీకి అనర్హులుగా ప్రకటించారు. సమాజంలో ఇద్దరు పిల్లలు నినాదాన్ని బలేపేతం చేసేందుకే ఆ నిబంధనను అనుచరించిండ్రు.. తాజాగా మరిన పరిస్థితుల దృష్ట్యా నిబంధను కూడా ఎత్తివేసే పరిస్థితి వచ్చింది. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ నిబంధన ఎత్తివేయడంపై చర్చనీయంగా మారింది. మొన్నటి వరకు పాత నిబంధననే అమలులో ఉంచిండ్రు.. కొత్త చట్టాన్ని రూపొందించినప్పుడు ప్రభుత్వాలు మార్చుకోలేదు. పలు రాజకీయ పక్షాలతో పాటు ప్రముఖులు నిబంధన ఎత్తివేయాలని కోరడంతో ఇద్దరు పిల్లల నిబంధనకు చెక్ పడింది. తెలంగాణలో ఆమోదానికి రాలేదు కానీ ఆంధ్ర ప్రదేశ్ లో మాత్రం చంద్రబాబు పంచాయతీ రాజ్ చట్టాన్ని సవరించి ఇద్దరి కంటే ఎక్కువ మంది ఉన్నా పోటీ చేసుకునేలా వెసులుబాటు కల్పించింది.

ముగ్గురు పిల్లల వెనుక అంతర్భావం:

.........................................

మోహన్ భగవంత్ సంఘ్ సభలో ప్రకటించిన నినాదంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇది ఇప్పుడిప్పుడే చెబుతున్నది కాదు.. ఎంతో కాలం నుంచి జనాభా విషయంలో అప్రమత్తంగా ఉండాలని జనాభా పెరగాలని చెప్పుకుంటూ వస్తున్నారు అయితే అది ఒక వర్గానికి అనుసరించినదే. ఎన్నికల సమయంలో చంద్రబాబు కూడా ఇదే విషయాన్ని నొక్కి చెప్పిండ్రు. అయితే ఒక బ్రహ్మచారి.. కుటుంబ విలువలు, భావనల కోసం చెప్పడం హస్యాస్పదంగా ఉందనేది పలువురి ప్రముఖుల మాట. అన్ని మతాలను విమర్శించకుండా పిల్లలను కనాలని చెప్పడం వెనుక స్వార్థపూరికతమైన లక్ష్యం కనబడుతోంది. ఎక్కువ మంది పిల్లలతో జిందగీని సాగించేవాళ్లకు తెలుస్తుంది నొప్పేంటోనని, సనాతన ధర్మాన్ని అడ్డుపెట్టుకొని స్వార్థ భావనలు ప్రచారం చేసిన సన్నాసులకు, కుటుంబ బతులకులంటే తెలియని బ్రహ్మచారులు, సాధువులు, మునులకు ఎలా తెలుస్తుంది?.ముందుగా ముగ్గురు పిల్లలను వర్గంలో ఎంతమంది కంటున్నారు, వాళ్లకు బతుకు భరోసా ఎలా ఉందో, జనాభా పెరగాలన్నే లక్ష్యానికి ఎంతమంది కట్టుబడి ఉన్నారో అనేది ఆచరణలో చూపించాలి.జనాభా రేటు తగ్గడమనేది నిరంతరంగా జరుగుతున్న ప్రక్రియనే... అయితే హిందూ సమాజం తగ్గుతోందనడం సరైనదికాదు.. ఓట్ల కోసమే బలం మాటున భావనను ప్రదర్శిస్తున్నారనేది కనబడుతోంది. దేశంలో ముస్లిం,ఇతర మతాలు రాకముందు ఉన్న మత మేంటి..? దానితో మనకు ఒరిగిందేమిటి ?జనాభా పేరుతో హిందువులు తగ్గుతున్నారనేదే ముఖ్యమైన అంశం. ప్రస్తుతం హిందువుల మనుగడ పుట్టే పిల్లలపై ఆధారపడి ఉందనేది తెలుస్తుంది.. మరో వర్గం ముస్లింలను అడ్డుకొనే శక్తి కోసమే పిల్లలు కనాలనేది కనబడుతోంది. హిందూ సమాజం నిర్వీర్యం అయితే ఏం జరుగుతుంది.. ఇతర దేశాల్లోనూ మన దేశ సంతతివాళ్లు ఉన్నారు..మరి అక్కడ దేశ సంస్కృతులు పాటించకుండా ఉండలేరెమో కాదా...? మన దేశంలో హిందు మాటున ఉన్న హింసాత్మక వ్యక్తుల మనుగడ కోసం నినాదాలను తీసుకొస్తున్నారు.

ఎవరిది తప్పు:

..............................

దేశ ఆర్థిక బలం కోసం, మానవాభివృద్ధి పేరుతో సంతానోత్పత్తిని తగ్గించే చర్యలు కొనసాగుతున్నప్పుడూ జనాభాలో తగ్గుముఖం పడుతూనే వస్తోంది. అప్పటికి ఆర్థిక బలమే నిజమైన నినాదం... మూలాలు అంటూ హిందు సమాజానికి పిలుపునిచ్చి ముందుకు తీసుకెళ్లారు... మరో పక్క ముస్లిం వర్గంలో మాత్రం పిల్లలు భవిష్యత్తు దేవుళ్లగా పరిగణించి ముందుకెళ్తున్నా వాళ్లనూ జనాభా సమతూకంలో ఉండాలని కట్టడి చర్యలకు గురి చేశారు.. అయినా వాళ్లు పరోక్షంగా పిల్లల భవిష్యత్తేనే కొనసాగించారు. ఇప్పుడు జనాభా నియంత్రణ నుంచి జనాభా నినాదానికి మార్చుకుంటున్నారు. పిల్లలను కనాలి.. ఎంత మంది కనాలని చెప్తే అంతే కనాలి... ఇదే ఆర్ఎస్ఎస్ కు ఉన్న స్వార్థపూరితమైన లక్ష్యం.. మతానికి బలం చేకూర్చేందుకు పిల్లలు అవసరమైతే కనాలనే చెబుతున్నారు.. మరి ఆర్థిక బలం సంగతేంటి..? జనాభా తగ్గితే అభివృద్ధికి మూలం అన్నారు.. ఇప్పుడేమో జనాభా పెరగాలంటున్నారు. ఇప్పటి వరకు ఆర్థిక బలమూ లేదు, అభివృద్ధి లేదు.. కేవలం మతోన్మాద బలమే సాధించినట్లా... ఇతర ముస్లిం, క్రైస్తవ దేశాల్లో సంతానోత్పత్తితో సమానంగా అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లే చర్యలు పాటించినాయి..ఎంత పెద్ద కుటుంబమైనా, ఎంతమంది పిల్లలు ఉన్నా ఆర్థిక భరోసాను బాధ్యతగా తీసుకున్నాయే తప్ప ఎలాంటి కట్టడి చర్యలు తీసుకోలేదు..మరి మనదేశంలో జరుగుతున్నదేంటి..? పిల్లలను కనాలని చెబుతున్న ఆర్ఎస్ఎస్.. కేంద్ర ప్రభుత్వం ఆర్థిక బాగోగుల కోసం ఏం చేస్తుంది.. మద్దతు ప్రభుత్వాలకు ఏం భరోసా ఇస్తుందో స్పష్టం చేయాల్సిందే.

పట్ట. హరిప్రసాద్, రైటర్

## మంత్రి సీతక్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన సుమారు 100 మంది బీజేపీ బిఆర్ఎస్ పార్టీ నాయకులు..



**ములుగు జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 21 (పీపుల్స్ న్యూస్):** కన్నాయిగూడెం మండలం భూపాలపూర్ గ్రామానికి చెందిన సుమారు 25 మంది బిఆర్ఎస్ పార్టీ నాయకులు మరియు ఏటూరునాగారం మండల కేంద్రానికి ఆకులవారి ఘనపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన 85 మంది రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు మంత్రి సీతక్క కాంగ్రెస్ పార్టీలోకి వారిని ఆహ్వానించి ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరిన వారందరికీ పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామన్నారు



ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి,ఏటూరునాగారం మండల ఇంచార్జి ఇర్సవడ్ల వెంకన్న,కన్నాయిగూడెం మండల పార్టీ అధ్యక్షుడు ఎండీ అప్సర్ పాషా,సీనియర్ నాయకులు చిటమట రఘు,బుట్టాయగూడెం సర్పంచ్ జాడి రాంబాబు,జిల్లా కార్యదర్శి వావిలాల ఎల్లయ్య,మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మధు జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు





## మరోసారి ములుగు జిల్లాలో విహారయాత్రకు ముఖ్యమంత్రి, మంత్రులు..

### ముఖ్యమంత్రి, మంత్రుల జిల్లా పర్యటనతో రైతులకు ఒరిగేది ఏమీ లేదు..
### దేవాదుల ప్రాజెక్టుకు ఒక్క రూపాయి నిధులు కేటాయించనీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జిల్లాలో పర్యటించే అర్హత లేదు...
### బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి

**ములుగు జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 21 (పీపుల్స్ న్యూస్)**రెండు సంవత్సరాలుగా దేవాదుల ప్రాజెక్టు లో తట్టెడు మట్టి తీయలే,సుక్క నీరు ఇవ్వలే..దేవాదుల ప్రాజెక్టును రెండు సంవత్సరాల లో పూర్తి చేస్తామని అసెంబ్లీ ఎన్నికలలో హామీ ఇచ్చి ,జిల్లా రైతులను మోసం చేసి గెలిచింది కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి,మంత్రుల వైఫల్యం దేవాదుల ప్రాజెక్టు ఆయకట్టు రైతులకు శాపంగా మారింది..దేవాదుల ప్రాజెక్టు పూర్తి చేస్తామని హామీ ఇచ్చి రెండు సంవత్సరాలు గడిచింది ఒక్క పంపుహౌస్ ను సరిగా నడపలేకపోతుంది..కాంగ్రెస్ ప్రభుత్వం, జిల్లా మంత్రుల నిర్లక్ష్యం వల్ల వరంగల్ జిల్లా రైతులకు దేవాదుల నీళ్లు సరిపడా అందడం లేదు మాజీ మంత్రి హరీష్ రావు పర్యటనతో



నిద్రలేచిన ప్రభుత్వం..గోదావరి నదిలో సరిపడా నీళ్లు ఉన్నా, ప్రభుత్వ నిర్లక్ష్యంతో గోదావరి నీళ్ల ను రైతులకు అందించడం లేదు ఒక్క సాగునీటి ప్రాజెక్టును కూడా పూర్తిచేసి రైతులకు సాగునీరు ఇవ్వలేని అసమర్థ ప్రభుత్వశీ 90 శాతం ప్రాజెక్టు పనులను కేసీఆర్ ప్రభుత్వం పూర్తి చేస్తే రెండున్నర సంవత్సరాలుగా ఒక్క శాతం పని కూడా రేవంత్ రెడ్డి సర్కార్ చేయలేకపోయింది పంట కాలువల కోసం భూ సేకరణ చేయ డంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫల మైంది కేసీఆర్ పైన మొరగడానికే ముఖ్యమంత్రికి, మంత్రులకు రెండు సంవత్సరాలు సరిపోయింది..రాబోవు పరిషత్ ఎన్నికలలో రైతులు కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెబుతారని, ఓటమి భయంతో ముఖ్యమంత్రి ప్రాజెక్టు పేరుతో ములుగు జిల్లా పర్యటన చేస్తున్నాడు..

# సంత్ సేవాలాల్ మహారాజ్ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయం















### పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు, ఫిబ్రవరి 21, (పీపుల్స్ న్యూస్ ) :** బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ ఫంక్షన్ హాల్ లో శనివారం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287 వ జయంతి ఉత్సవాలను అధికారికంగా ఎమ్మెల్యే జిఎంఆర్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సేవాలాల్ మహారాజ్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం బోగ్ బండార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని గిరిపుత్రులు, గిరిజనుల సంక్షేమానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్నామన్నారు. పటాన్ చెరు మండలం భానూరు పరిధిలోని బిడిఎల్ లో సంత్ సేవాలాల్ మహారాజ్ దేవాలయం నిర్మాణానికి పదిహేను లక్షల రూపాయల సొంత నిధులు అందించనున్నట్లు ఆయన ప్రకటించారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానం నుండి జిఎంఆర్ ఫంక్షన్ హాల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే జిఎంఆర్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కిందని అన్నారు. సామాజిక ఆర్థిక రాజకీయ ప్రభుత్వ ఉద్యోగ రంగాల్లో గిరిజనులకు పెద్ద పీట వేయడం జరిగిందని తెలిపారు. గిరిజన విద్యార్థుల ఉన్నత విద్యాభ్యాసం కోసం ప్రత్యేకంగా ఉపకార వేతనాలు అందిస్తున్నామని తెలిపారు. ప్రతి రంగంలోనూ గిరిజన బిడ్డలు ఉన్నత స్థాయిలో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించడం గర్వకారణ మని అన్నారు.పటాన్ చెరు నియోజకవర్గంలోని వెలిమెల, కొల్లూరు, రాళ్లకత్వ, ఐలాపూర్,కొత్తపల్లి తండాల పరిధిలో సొంత నిధులతో శ్రీ భవానీ మాత సేవాలాల్ మహారాజ్ దేవాలయాలను నిర్మించామని గుర్తు చేశారు. జయంతులు, వర్ధంతుల సమయాల్లోనే మహనీయుల సేవలను గుర్తించుకోవడం కాకుండా.. నిరంతరం వారి నుండి స్ఫూర్తి పొంది ముందుకు కొనసాగాలని సూచించారు. భగవంతుడు ఇచ్చిన గొప్ప వరం మానవజన్మ అని.. పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకున్నప్పుడే ఆ జన్మకు పరిపూర్ణత లభిస్తుందన్నారు.ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన అనంతరం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం ప్రారంభమైందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల విద్యార్థులను నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.అనంతరం ఉత్సవ సమితి ప్రతినిధులు ఎమ్మెల్యే జిఎంఆర్ ను ముత్తమ్మ సాంప్రదాయ పద్ధతిలో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, బంజారా సంక్షేమ సంఘం, బంజారా ఉద్యోగ సంఘం ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా భాగస్వామ్యంతో పోలీసింగ్‌లో నూతన ఒరవడి

**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, ఫిబ్రవరి 21, (పీపుల్స్ న్యూస్) :** ప్రజా భాగస్వామ్యంతో పోలీసింగ్‌లో నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు. యువత , నిపుణుల నైపుణ్యాలను పోలీస్ విభాగం యొక్క సంస్థాగత సామర్థ్యం పెంచేందుకు వినియోగించుకునేలా 'ఇంటర్న్‌షిప్' 'వాలంటీర్ ఎంగేజ్‌మెంట్' ప్రోగ్రామ్‌లను ప్రారంభించింది. ఆధునిక పోలీసింగ్ విధానాల్లో యువతలోని సృజనాత్మకతను , విద్యాపరమైన నైపుణ్యాన్ని భాగస్వామ్యం చేసేలా ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. నగర పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనర్ మాట్లాడుతూ సమాజ భాగస్వామ్యాన్ని పెంపొందించడం , విజ్ఞాన ఆధారిత పోలీసింగ్‌ను బలోపేతం చేసే దిశగా హైదరాబాద్ సిటీ పోలీస్ ఒక వినూత్న ముందడుగు వేసింది. 25 ఏళ్ల లోపు వయస్సు కలిగి, ప్రస్తుతం డిగ్రీ లేదా పీజీ చదువుతున్న విద్యార్థులు ఈ ప్రోగ్రామ్‌కు దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. ఎంపికైన ఇంటర్న్‌లకు పోలీస్ శాఖ ప్రాధాన్యతలకు అనుగుణంగా డేటా అనాలిసిస్, పరిశోధన ఆధారిత ప్రాజెక్టులు , నిర్దిష్ట విధులను కేటాయించడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు ప్రభుత్వ పరిపాలన , పోలీసింగ్ వ్యవస్థపై ఆచరణాత్మక అవగాహన లభిస్తుందన్నారు. ఇంటర్న్‌షిప్‌ను విజయవంతంగా పూర్తి చేసిన వారికి అధికారిక సర్టిఫికేట్ అందజేస్తారు. విద్యార్థులు పోలీసు అధికారులతో కలిసి పనిచేస్తూ, విభాగపు పనితీరులో సరికొత్త ఆలోచనలను జోడించడానికి ఇదొక చక్కని వేదిక అని అన్నారు. పోలీస్ శాఖకు యువత నుంచి నూతన దృక్పథం లభిస్తాయన్నారు. వివిధ రంగాల్లో అనుభవం ఉన్న నిపుణులు సైతం తమ వంతు సహకారాన్ని అందించేలా వాలంటీర్ అవకాశాలను కల్పించారు. సాంకేతిక లేదా ప్రక్రియ ఆధారిత పనుల్లో నిపుణులు తమ నైపుణ్యాన్ని ఉపయోగించి పోలీస్ విభాగపు అభివృద్ధికి , నూతన ఆవిష్కరణలకు తోడ్పడవచ్చునన్నారు. ఈ కార్యక్రమాలన్నింటినీ పోలీస్ కమిషనర్ ప్రత్యక్ష పర్యవేక్షణలో సమ్మిట్ సెల్ నోడల్ యూనిట్‌గా వ్యవహరిస్తూ సమన్వయం చేస్తుందన్నారు. అర్హత ప్రమాణాలు, మార్గదర్శకాలు మరియు ఆన్‌లైన్ దరఖాస్తు ఫారమ్ కోసం హైదరాబాద్ సిటీ పోలీస్ అధికారిక వెబ్‌సైట్ www.hyderabadpolice.gov.in ను సందర్శించగలరు

# నిర్ణీత సమయానికి చెత్తను సేకరించి, డంపింగ్ యార్డులకు తరలించాలి





### బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి

**సైబరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, ఫిబ్రవరి 21, (పీపుల్స్ న్యూస్) :** స్వచ్ఛ ఆటో నిర్వాహకులు ప్రతిరోజూ నిర్ణీత సమయానికి చెత్తను సేకరించి, వెంటనే డంపింగ్ యార్డులకు తరలించాలని బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి ఆదేశించారు. శనివారం జీహెచ్ఎంసీ సిబ్బంది , స్వచ్ఛ ఆటో నిర్వాహకులతో బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి, సీఐ నర్సింహా రాజు ల ఆధ్వర్యంలో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ నరేష్ రెడ్డి మాట్లాడుతూ వేసవి కాలం సమీపిస్తున్న తరుణంలో నగరంలో పెరుగుతున్న అగ్నిప్రమాదాల నివారణే లక్ష్యంగా బాలానగర్ పోలీసులు అప్రమత్తమయ్యారు. ఇటీవల చోటుచేసు కున్న పలు అగ్నిప్రమాదాలకు రోడ్ల పక్కన పేరుకుపోయిన చెత్తాచెదారమే ప్రధాన కారణమని ఏసీపీ విశ్లేషించారు.దేశ సరిహద్దుల్లో సైనికులు ఎలాగైతే రక్షణ కల్పిస్తారో, ప్రజారోగ్యాన్ని కాపాడటంలో పారిశుద్ధ్య కార్మికులు ప్రాణాలకు తెగించి పోరాడుతున్నారని వారి సేవలను కొనియా డారు. అనంతరం సమావేశంలో సీఐ నర్సింహా రాజు మాట్లాడు తూ రోడ్లపై చెత్త పేరుకుపోవడం వల్ల కేవలం అగ్నిప్రమాదాలే కాకుండా, దోమల బెడద, వీధి కుక్కల సమస్య లు, రోడ్డు ప్రమాదాలు కూడా సంభవిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరైనా బాధ్యతారాహిత్యంగా రోడ్లపై చెత్త వేస్తే వారి వివరాలను వెంటనే పోలీసులకు తెలియజేయాలి. అగ్నిప్రమాదాల రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు పారిశుద్ధ్య కార్మికులు, పోలీసులు సమన్వయంతో పనిచేయాలి." అని సీఐ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఎస్ఎఫ్ఏలు నాగరాజు, పాండు, స్వచ్ఛ ఆటో నిర్వాహకులు జి. బాలయ్య, సుంకన్న, పెద్దయ్య, రామాంజి, సూరి, సుధా తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రీ-లెఫ్ట్ నిబంధనల ఉల్లంఘనలపై హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ ప్రత్యేక డ్రైవ్

### : 12 రోజుల్లో 9,142 కేసులు నమోదు

**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, (పీపుల్స్ న్యూస్) :** నగరంలో రోడ్డు భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ , ప్రమాదాల నివారణే లక్ష్యంగా హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ నిరంతరం ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తోందని హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ పోలీస్ కమిషనర్ డి. జోయల్ డేవిస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో వాహనదారుల సౌకర్యార్థం ఉంచిన 'ఫ్రీ-లెఫ్ట్ మార్గాలను అడ్డుకోవడం వల్ల ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతున్నట్లు గుర్తించి, దీనిపై కఠిన చర్యలు చేపట్టింది. జంక్షన్ల వద్ద ఫ్రీ-లెఫ్ట్ మార్గాలను బ్లాక్ చేయడం వల్ల వాహనాల సహజ ప్రవాహానికి ఆటంకం కలగడమే కాకుండా, అనవసరమైన ట్రాఫిక్ జామ్ , ప్రమాదాలకు దారితీస్తోంది. ఇది నిబంధనలు పాటించే ఇతర వాహనదారులకు తీవ్ర ఇబ్బందిని కలిగిస్తోంది. ఫ్రీ-లెఫ్ట్ నిబంధనలను ఉల్లంఘించే వారిపై నిఘా పెంచిన క్రమంలో, కేవలం ఈ నెల 09నుండి 20వ తేది వరకు నిర్వహించిన తనిఖీల్లో మొత్తం 9,142 కేసులు నమోదు చేయడం జరిగింది. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై మోటారు వాహన చట్టం ప్రకారం జరిమానాలు విధిస్తామన్నారు. చట్టపరమైన చర్యలతో పాటు, సోషల్ మీడియా వేదికల ద్వారా వాహనదారులలో బాధ్యతాయుతమైన డ్రైవింగ్ పట్ల అవగాహ న కల్పిస్తున్నామన్నారు. జంక్షన్ల వద్ద ఫ్రీ-లెఫ్ట్ మార్గాలను అడ్డుకోవద్దని, అది ఇతరుల ప్రాణాల కు ముప్పు కలిగించడమే కాకుండా ట్రాఫిక్ సమస్యలను పెంచుతుందని వాహనదారులను హెచ్చరిస్తున్నాము. ట్రాఫిక్ ఉల్లంఘనలను గమనించిన పౌరులు మా అధికారిక సోషల్ మీడియా ఖాతాల (Facebook, X) ద్వారా లేదా ట్రాఫిక్ హెల్ప్‌లైన్: 9010203626, ఈ-చలాన్ హెల్‌కడెస్క్: 8712661690 నంబర్లకు ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు.

# బిజెపి నాయకుల అక్రమ అరెస్ట్.....





**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 21, (పీపుల్స్ న్యూస్ ) :** బిజెపి యువమోర్చ రాష్ట్ర శాఖ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయం ముట్టడికి పిలుపునిచ్చిన నేపద్యంలో శనివారం ఆల్విన్ కాలనీ డివిజన్ బిజెపి నాయకులు ఆశంగారి సురేష్, విష్ణువర్ధన్ రెడ్డి, సందీప్, చాంద్ పాషా ఇతర బిజెపి నాయకులను అక్రమంగా అరెస్టు చేసి జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా అరెస్ట్ చెయ్యడం దుర్మార్గం అన్నారు. బిజెపి నాయకులపైన కాంగ్రెస్ ప్రభుత్వ వ్యవహార శైలి సరైనది కాదని అరెస్టయిన బిజెపి నాయకులు అన్నారు.బిజెపి పార్టీ అంటే కాంగ్రెస్ పార్టీకి భయమైతుంది అందుకే ముందస్తు అక్రమ అరెస్టులని అన్నారు...


# ప్రేమ వివాహం విఫలం కావడంతో యువతి ఆత్మహత్య



**సైబరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, ఫిబ్రవరి 21, (పీపుల్స్ న్యూస్ ) :** ప్రేమ వివాహం విఫలం కావడంతో ఓ యువతి ఆత్మహత్య చేసుకున్న సంఘటన జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం....... పావని అనే అమ్మాయి ఆత్మహత్య చేసుకోవడం జరిగింది ఈ ఆత్మహత్య చేసుకున్నట్లుగా వారి కుటుంబీకులు ఇస్తున్న ఫిర్యాదు మేరకు శ్యామ్ పై కేసు నమోదు జరిగింది శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం భీమిలి పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక లాడ్జిలో ఆ యొక్క ఈ కేసులో నిందితుడు కూడా ఆత్మ చేసుకుని మృతి చెందినట్లు తెలిసింది. వీరికి గత ఆరు సంవత్సరాలుగా ప్రేమ వివాహం ఉన్నట్లు గతంలో రెండు కుటుంబాలు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు కూడా చేసుకున్నారుఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# రంజాన్ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

### కేపీహెచ్‌బీ ఇన్‌స్పెక్టరు రాజశేఖర్ రెడ్డి



**సైబరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, ఫిబ్రవరి 21, (పీపుల్స్ న్యూస్ ) :** రంజాన్ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కేపీహెచ్‌బీ ఇన్‌స్పెక్టరు రాజశేఖర్ రెడ్డి కోరారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో ముస్లిం మత పెద్దలు, మసీదు కమిటీ ప్రతినిధులతో ఆయన శనివారం శాంతి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్ స్పెక్టర్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ప్రార్థనలకు వచ్చే వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ క్రమబద్ధీకరణతో పాటు పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. పండుగను సోదరభావంతో జరుపుకోవాలని, ఎక్కడైనా సమస్యలు తలెత్తితే తక్షణమే పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. మత పెద్దలు పోలీసులతో సమన్వయం పాటిస్తూ శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ మసీదుల కమిటీ సభ్యులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# సర్వే నంబర్ 333, 334
# వక్ఫ్ బోర్డ్ కాదా..?









## టైటిల్ లేదు, లింక్ డాక్యుమెంట్ లేవు. ఓ ఆర్ సి ఎవరికి ఉంది...?

**కుత్బుల్లాపూర్ : ఫిబ్రవరి 21(పీపుల్స్ న్యూస్):**గాజుల రామారంలోని సర్వేనెంబర్ 333,334 లో ఉన్న 3 ఎకరాల వక్ఫ్ బోర్డు స్థలాన్ని కొందరు ఆక్రమించారు. కొన్ని సంవత్సరాలుగా ఒక ప్రణాళిక బద్దంగా ఆక్ర మించినట్లు తెలుస్తుంది. లాలా బేగం నుండి ఎలాంటి టైటిల్ లేకుండానే.. మొత్తం 3 ఎకరాల స్థలాన్ని కొం దరు ఆక్రమించి ఏకంగా ప్లాట్ చేసి విక్రయిస్తున్నట్లు తెలుస్తుంది. ఒక్కో ప్లాట్ ను 120 గజాలుగా చేసి అధిక రేటుకు విక్రయిస్తున్నట్లు ప్రజలు పేర్కొంటున్నారు.లేఅవుట్ కు అనుమతి లేకుండానే ప్లాట్ ను విక్రయిస్తూ ప్రజలను, ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నారు. ఇందులో ఇన్వాల్వ్ అయిన వ్యక్తులపై 2019 కేసులు కూడా నమోదు అయ్యాయి.

**భూభారతిలోను లాలబేగం పేరు.**

333, 334 సర్వే నెంబర్ లో ఉండే 3 ఎకరాల స్థలం ఇప్పటికీ దస్త్ గరుధ ఇనామ్ ల్యాండ్ అని ఉంది. కానీ కొందరు లాలా బేగం నుండి ఎలాంటి టైటిల్ తీసుకోకుండానే నకిలీ పత్రాలు సృష్టించి, ఒకవైపు కోర్టును, మరోవైపు రిజిస్టర్ ఆఫీస్ లనుతప్పు దోవ పట్టించే సేల్ డీడ్ జరిగాయి. దీనిపై రెవెన్యూ అధికారులు గతంలో అనేక హెచ్చరికలు చేసినప్పటికీ సదరు ఆక్రమణదారులు మాత్రం వాటిని ఏమాత్రం పట్టించుకోకుండా యదేచ్ఛగా కబ్జాలో ఉన్నారు.

చట్ట ప్రకారం ఆక్యుఫెన్సీ రైట్స్ కేవలం వారసులకు మాత్రమే రావాల్సి ఉన్నప్పటికీ మరి వీరికి ఎలా వచ్చాయి అన్నది తెలియాల్సి ఉంది. ఒక్కో ఫ్లాట్ ను 120 గజాలుగా సెల్ డీడ్ చేసి విక్రయించే హక్కు వీళ్లకు ఎలా వచ్చింది అన్నదానిపై రెవెన్యూ అధికారులు లోతుగా పరిశీలించాలి. ఇనాం,వక్ఫ్ బోర్డ్ ల్యాండ్ లను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ప్రజలు గుర్తు చేస్తున్నారు. రెవెన్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ డిపార్ట్మెంట్లను తప్పు తోవ పట్టించిన వ్యక్తులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# దాడులకు లష్కరే తొయిబా ప్లానింగ్..
# ఢిల్లీలో హై అలర్ట్

**ఢిల్లీ:**దేశ రాజధాని ఢిల్లీలో అధికారులు హై అలర్ట్ ప్రక టించారు. అలాగే ప్రధాన దేవాలయాల్లోనూ అలర్ట్ కొనసాగుతోంది. దీనిలో భాగంగా అనేక చోట్ల భద్రతను కట్టుదిట్టం చేశారు. దేశ రాజధాని ఢిల్లీతోపాటు పలు దేవాలయాలపై పాకిస్తాన్‌కు చెందిన లష్కరే తొయిబా అనే తీవ్రవాద సంస్థ దాడులకు కుట్ర పన్నిందని ఇంటెలిజెన్స్ హెచ్చరించిన సంగతి తెలిసిందే.ఢిల్లీతోపాటు ప్రముఖ నగరాలు, ప్రధాన దేవాలయాలు వంటి రద్దీ ప్రదేశాల్ని లష్కరే తొయిబా సంస్థ టార్గెట్ చేసుకున్నట్లు నిఘా వర్గాల సమాచారం. ముఖ్యంగా ఢిల్లీ లోని చారిత్రక ప్రదేశాలైన ఎర్రకోట, చాందినీ చౌక్, పరిసర దేవాలయాల్లో ఐఈడీలతో



పేలుడుకు కుట్ర పన్నినట్లు తెలుస్తోంది. దీంతో అప్రమత్తమైన అధికారులు భద్రతను మరింత పెంచి హై అలర్ట్ ప్రకటించారు. అన్ని స్థాయిల్లో భద్రతను 24 గంటలు పర్యవేక్షించేలా పార్ల మెంటరీ బృందాలు పని చేస్తున్నాయి. ఇటీవల పాకి స్తాన్‌లో మసీదు వద్ద మానవ బాంబు దాడిలో పలువురు ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ ఘటనకు పాకిస్తాన్ ప్రతీకారం తీర్చు కోవాలనుకుంటోంది. దీనిలో భాగంగా పాక్‌కు చెందిన ఉగ్రసంస్థ లష్కరే తొయిబా ఇండియాలో పేలుళ్లకు ప్లాన్ చేసినట్లు రహస్య సమాచారం అందింది.దేశంలోని ప్రధాన దేవాలయాల్ని కూడా ఈ ఉగ్రసంస్థ తెలుస్తోంది.

# మార్చి 31లోగా దేశంలో నక్సలిజం అంతం: మంత్రి అమిత్ షా

**గౌహతి:** మార్చి 31 లోగా దేశం నుంచి నక్సలిజాన్ని నిర్మూలించనున్నట్లు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తెలిపారు. 87వ సీఆర్పీఎఫ్ డే పరేడ్‌లో ఆయన పాల్గొన్నారు. జమ్మూకశ్మీర్‌లో సీఆర్పీఎఫ్ దళాలు కీలక పాత్ర పోషించినట్లు ఆయన చెప్పారు. అక్కడ రాళ్లు రువ్వే ఘటనలు సున్నాకు పడిపోయినట్లు వెల్లడించారు. మణిపూర్‌లోనూ వర్గ హింసను ఆ దళాలు కట్టడి చేసినట్లు చెప్పారు. కేవలం మూడేళ్లలో మావోయిస్టుల వెన్ను విరిచినట్లు సీఆర్పీఎఫ్‌ను మంత్రి షా కీర్తించారు. సీఆర్పీఎఫ్‌పై నమ్మకంతో కాన్ఫిడెంట్‌గా చెబుతున్నానని, దేశంలో 2026 మార్చి 31వ తేదీ వరకు నక్సల్ సమస్యను నిర్మూలించనున్నట్లు షా తెలిపారు.

చత్తీస్‌ఘడ్-తెలంగాణ బోర్డర్‌లో ఉన్న కర్రెగుట్టలో ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్‌ను చేపట్టిన దళాలపై మంత్రి షా ప్రశంసలు కురిపించారు. ఆ ఆపరేషన్‌లో గత ఏడాది ఏప్రిల్, మే మధ్య కాలంలో 31 మంది నక్సల్స్ మరణించారు. సుమారు 46 డిగ్రీల ఎండలో ఆ ఆపరేషన్ చేపట్టినట్లు చెప్పారు. నక్సల్స్ ఆధీనంలో ఉన్న ఆ కొండల్ని విముక్తి చేసేందుకు కేంద్ర రిజర్వ్ పోలీసులు దళాలు అత్యంత ధైర్యాన్ని ప్రదర్శించినట్లు తెలిపారు.పదేళ్ల క్రితం దేశంలో మూడు అతిపెద్ద హాట్‌స్పాట్ కేంద్రాలు ఉండేవని, జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదం, ఈశాన్యంలో చొరబాటులు, చత్తీస్‌ఘడ్ అడవుల్లో నక్సలిజం పెద్ద సమస్యగా ఉండేవని, కానీ



ఇప్పుడు ఆ ప్రాంతాలు ప్రగతి, శాంతికి సంకేతంగా మారాయన్నారు. ఈశాన్య రాష్ట్రాల్లో 700 మంది సీఆర్పీఎఫ్, నక్సల్ ప్రాంతాల్లో 780 మంది, జమ్మూకశ్మీర్‌లో 540 మంది సీఆర్పీఎఫ్ సిబ్బంది ప్రాణాలు కోల్పోయినట్లు మంత్రి వెల్లడించారు. వీరి త్యాగాల వల్ల ఒకప్పుడు హింసకు కేంద్ర బిందువులైన ఆ ప్రాంతాలు ఇప్పుడు శాంతియుతంగా మారాయన్నారు.

# ముగిసిన ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్.. న్యూఢిల్లీ డిక్లరేషన్‌కు ఆమోదం



**ఢిల్లీ:**న్యూఢిల్లీ వేదికగా జరిగిన మెగా 'ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026 శనివారం విజయవంతంగా ముగిసింది. ఈ సదస్సులో 'న్యూఢిల్లీ డిక్లరేషన్ ఆన్ ఏఐ ఇంపాక్ట్ ఆమోదం తెలిపారు. భారత్ సహా 88 దేశాలు, అంతర్జాతీయ సంస్థలు దీనికి మద్దతు తెలిపాయి. ఇది ప్రపంచ ఏకాభిప్రాయానికి నిదర్శనంగా నిలిచింది.ఆర్థికవృద్ధి, సామాజిక శ్రేయస్సు కోసం ఏఐని ఎలా ఉపయోగించుకోవాలనే దానిపై ఈ డిక్లరేషన్ ఒక స్పష్టమైన మార్గాన్ని నిర్దేశిస్తోంది. 'సర్వజన హితాయ, సర్వజన సుఖాయ (అందరి సంక్షేమం, అందరి ఆనందం)' అనే భారతీయ తాత్విక సూత్రాన్ని స్ఫూర్తిగా తీసుకుని ఈ డిక్లరేషన్‌ను రూపొందించారు. ఏఐ ద్వారా లభించే ప్రయోజనాలు ప్రపంచంలోని ప్రతి ఒక్కరికీ సమానంగా అందాలనే ఆశయాన్ని ఇది పునరుద్ఘాటించింది.'వసుధైవ కుటుంబం (ప్రపంచమంతా ఒకే కుటుంబం)' అనే భావనతో అన్ని దేశాలు తమ పౌరుల ప్రయోజనాల కోసం ఏఐని అభివృద్ధి చేసి, వినియోగించుకునేలా వనరులను అందుబాటులోకి తీసుకురావాల్సిన ప్రాముఖ్యతను ఈ తీర్మానం నొక్కి చెప్పింది. అంతర్జాతీయ సహకారాన్ని బలోపేతం చేయడం, అన్ని భాగస్వామ్య పక్షాలను కలుపుకొనిపోవడం, దేశాల సార్వభౌమత్వాన్ని గౌరవించడం, విశ్వసనీయమైన ఫ్రేమ్‌వర్క్‌ల ద్వారా ఏఐ పురోగతిని ప్రోత్సహించడం లాంటి అంశాలకు ఇందులో ప్రాధాన్యం ఇచ్చారు.

# మంత్రి రాజీనామా చేయాలి.. విమాన ప్రమాదంలో అజిత్‌పవార్ మృతిపై రోహిత్ పవార్



**ఢిల్లీ:**విమాన ప్రమాదం అజిత్ పవార్‌మరణించిన ఘటనపై దర్యాప్తు పూర్తయ్యేవరకు పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తన పదవికి రాజీనామా చేయాలని.. అజిత్ పవార్ మేనల్లుడు, శరద్‌పవార్ ఎన్సీపీ వర్గం ఎమ్మెల్యే రోహిత్ పవార్ డిమాండ్ చేశారు. దర్యాప్తు పారదర్శకంగా జరగాలంటే పౌరవిమానయాన మంత్రి రాజీనామా చేయాలని అన్నారు. శనివారం మధ్యాహ్నం శరద్‌పవార్ నివాసంలో రోహిత్ పవార్ మీడియాతో మాట్లాడారు. ప్రమాదానికి గురైన ఎయిర్‌క్రాఫ్ట్ ఆపరేటర్‌కు ఉన్న రాజకీయ, ఆర్థిక సంబంధాల పాత్ర ఇందులో ఏమైనా ఉందేమోనని ఆయన అనుమానం వ్యక్తంచేశారు. ఈ విషయమై తాను ప్రధాని నరేంద్రమోదీకి లేఖ రాశానని చెప్పారు. ఆ లేఖ మరో కాపీని కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు కూడా పంపినట్లు తెలిపారు.

# వేగంగా దూసుకొచ్చి వ్యాన్‌ను ఢీకొట్టిన బస్సు.. ఐదుగురు దుర్మరణం



**మధ్యప్రదేశ్ :**బస్సు వేగంగా దూసుకొచ్చి వ్యాన్‌ను ఢీకొట్టిన ఘటనలో ఐదుగురు దుర్మరణం పాలయ్యారు. మధ్యప్రదేశ్ రాష్ట్రం భింద్ జిల్లా జాతీయ రహదారి 719పై ఇవాళ తెల్లవారుజామున ఈ ప్రమాదం చోటుచేసుకుంది. గొహాద్ చౌరాహ పోలీస్‌స్టేషన్ పరిధిలోని చిమ్కా గ్రామం సమీపంలో ప్రమాదం జరిగింది.ప్రమాదం జరిగిన సమయంలో వ్యాన్ గ్వాలియర్ నుంచి భింద్‌కు వెళ్తుండగా.. బస్సు భింద్‌లో పెళ్లి బృందాన్ని దించి గ్వాలియర్‌కు ఖాళీగా తిరిగి వస్తోంది. బస్సు ఢీకొట్టగానే వ్యాన్‌లోని నలుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చి సహాయక చర్యలు చేపట్టారు. ఏడుగురు క్షతగాత్రులను వెలికి తీసి ఆస్పత్రికి తరలించారు.

ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరో వ్యక్తి మరణించడంతో మృతుల సంఖ్య ఐదుగురు పెరిగింది. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం క్షతగాత్రులను గ్వాలియర్‌కు తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. బస్సు డ్రైవర్ మితిమీరిన వేగం కారణంగానే ప్రమాదం జరిగిందని ప్రాథమిక దర్యాప్తులో తేలిందని చెప్పారు.

# ఈ పానీయాలు ఆల్కహాల్ కంటే హానికరం తెలుసా..




చాలామంది ఆల్కహాల్ మాత్రమే ఆరోగ్యానికి హాని చేస్తుందని అనుకుంటారు. కానీ మనం తీసుకునే పానీయాల్లో కొన్ని ఆల్కహాల్ కంటే ఎక్కువగా ఆరోగ్యానికి హాని తలపెడుతాయి. ముఖ్యంగా కిడ్నీలపనితీరును దెబ్బతీస్తాయి. అయితే ఏ పానీయం ఎక్కువ హాని చేస్తుందో.. మూత్రపిండాల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి మనం ఏం చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం.. మన శరీరంలోని అతి ముఖ్యమైన అవయవాల్లో మూత్రపిండాలు కూడా ఒక భాగం. కిడ్నీలు ఫిల్టర్లుగా పనిచేస్తాయి. అంతే కాదు శరీరం నుంచి వ్యర్థాలు, విషాన్ని తొలగించి ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో తోడ్పడుతాయి. అందుకే మూత్రపిండాలు దెబ్బతిన్నప్పుడు శరీరంలో విషపదార్థాలు పేరుకుపోయి అలసట, వాపు, వికారం, శ్వాసలోపం, రక్తహీనత, రక్తపోటు పెరుగుదల, నిద్రలేమి లాంటి లక్షణాలు కనిపిస్తాయి.ఎందుకంటే కిడ్నీలు శరీరంలోని దాదాపు ప్రతి భాగాన్ని ప్రభావితం చేస్తాయి. అందువల్ల మూత్రపిండాలు సరిగ్గా పనిచేయడం శరీర ఆరోగ్యానికి చాలా ముఖ్యం. కిడ్నీలు ఆరోగ్యంగా ఉండాలంటే దూరం పెట్టాల్సిన డ్రింక్స్ ఏవో ఇప్పుడు చూద్దాం.. ముఖ్యంగా ఎనర్జీ డ్రింక్స్ కిడ్నీలకు ఆరోగ్యానికి చాలా ప్రమాదకరమని, వాటికి దూరంగా ఉండటం మంచిదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.
ఇటీవలి కాలంలో ఎనర్జీ డ్రింక్స్ తాగేవారి సంఖ్య పెరుగుతోంది. తరచూ ఎనర్జీ డ్రింక్స్ తీసుకోవడంవల్ల కిడ్నీలు దెబ్బతింటాయి. అంతేకాదు ఈ డ్రింక్స్ కిడ్నీలపై అదనపు ఒత్తిడిని కలిగిస్తాయి. ఆరోగ్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా ఎనర్జీ డ్రింక్స్ గురించి హెచ్చరించింది. ఇక మూత్రపిండాల సమస్యలు ఉన్నవాళ్లైతే ఆ ఎనర్జీ డ్రింక్స్ జోలికి అస్సలే వెళ్లకుండా ఉండటం మంచిదని నిపుణులు సలహా ఇస్తున్నారు.ఎనర్జీ డ్రింక్స్‌ను దూరం పెట్టడంతోపాటు రోజూ కావాల్సిన నీళ్లు తాగడం ద్వారా మూత్రపిండాలను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. నిమ్మరసం కూడా మూత్రపిండాల ఆరోగ్యానికి చాలా మంచిదని అంటున్నారు. అల్లం నీరు, కాపాడుకోవచ్చని చెబుతున్నారు.

# స్వీట్ కార్న్‌ను తింటే మనకు లాభమా.. నష్టమా..



స్వీట్ కార్న్ చాలా రుచిగా ఉంటుంది. దీనితో రకరకాల చిరుతిళ్లను తయారు చేసి తీసుకుంటూ ఉంటారు. స్వీట్ కార్న్ అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. చాలా మంది దీనిలో ఎక్కువగా పిండి పదార్థాలే ఉంటాయని భావిస్తారు. కానీ వీటిలో యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. గుండె ఆరోగ్యాన్ని కాపాడడంలో, జీర్ణక్రియను మెరుగుపరచడంలో ఇవి ఎంతో సహాయ పడతాయి. అయితే చాలా మంది దీనికి దూరంగా ఉంటారు. దీనిలో కార్బోహైడ్రేట్స్ పుష్కలంగా ఉంటాయని దీనిని తీసుకోవడం వల్ల శరీర బరువు పెరుగుతుందని చాలా మంది భావిస్తారు. కానీ దీనిని తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని డయాబెటిస్ ఉన్నవారు కూడా దీనిని తీసుకోవచ్చని పోషకాహార నిపుణ ులు చెబుతున్నారు. అయితే వీటిని ఉడికించి లేదా తేలికగా కాల్చి తీసుకున్నప్పుడు మాత్రమే ఆరోగ్య ప్రయోజనాలను పొందగలమని నిపుణులు చెబుతున్నారు. స్వీట్ కార్న్ ను ఉడికించి తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.జీర్ణక్రియకు సహాయం..స్వీట్ కార్న్ లో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది జీర్ణక్రియకు మద్దతును ఇస్తుంది. ప్రేగు కదలికలు పెరుగుతాయి. మలబద్ధకం సమస్య తగ్గుతుంది. దీనిలో ఉండే కరగని ఫైబర్ జీర్ణక్రియకు మద్దతును ఇస్తుంది. దీంతో గట్ మైక్రోబయోమ్ పోషకాల శోషణను పెంచుతుంది. స్వీట్ కార్న్ లో జియాక్సంతిన్, లుటీన్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఫ్రీరాడికల్స్ వల్ల కలిగే ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించి కణ ఆరోగ్యాన్ని కాపాడడంలో సహాయపడతాయి. వీటిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు గుండె జబ్బులు, కంటి వ్యాధులు వంటి దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు రాకుండా చేయడంలో సహాయపడతాయి. స్వీట్ కార్న్ సంక్లిష్ట కార్బోహైడ్రేట్స్ ను కలిగి ఉంటుంది. ఇవి నెమ్మదిగా జీర్ణమవుతాయి. కనుక శక్తి స్థాయిలు స్థిరంగా ఉంటాయి. పిల్లలు, ఆటలు ఎక్కువగా ఆడేవారు వీటిని తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది.కళ్ల ఆరోగ్యానికి..వీటిలో ఫైబర్ తో పాటు పొటాషియం, మెగ్నీషియం వంటి పోషకాలు కూడా ఉంటాయి. స్వీట్ కార్న్ ను తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలు అదుపులో ఉంటాయి. రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. స్వీట్ కార్న్ లో కెరోటినాయిడ్లతో పాటు యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఉంటాయి. కనుక వీటిని తీసుకోవడం వల్ల కంటి ఆరోగ్యం మెరుగుపడుతుంది. వయసు సంబంధిత మాక్యులర్ క్షీణత, అంధత్వం, దృష్టి లోపాలు రాకుండా ఉంటాయి. కంటి చూపు మెరుగుపడుతుంది. స్వీట్ కార్న్ లో డైటరీ ఫైబర్ ఉండడం వల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది. దీంతో ఆకలి ఎక్కువ సమయం వరకు కాకుండా ఉంటుంది. దీంతో తక్కువ ఆహారాన్ని తీసుకునే అవకాశం ఉంటుంది. ఇది శరీర బరువును అదుపులో ఉంచడంలో సహాయపడుతుంది.

# అవకాడోలతో ఎన్నో ఉపయోగాలు.. ఎలా తీసుకోవాలంటే..




గుండె ఆరోగ్యానికి మేలు చేసే ఆహారాల్లో అవకాడోలు కూడా ఒకటి. ఇవి క్రీమి టెక్స్చర్ తో చాలా రుచిగా ఉంటాయి. టోస్ట్, స్మూతీ, సలాడ్ ఇలా ఏ రూపంలో తీసుకున్న కూడా ఇవి ఎంతో రుచిగా ఉంటాయి. అవకాడోలో ఆరోగ్యకరమైన కొవ్వులు, ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు వంటి పోషకాలు ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడడంతో పాటు మొత్తం శరీర ఆరోగ్యానికి మేలు కలుగుతుంది. అయితే ఇతర పండ్లల్లో కంటే ఇవి ప్రత్యేకమైనవి అని చెప్పవచ్చు. వీటిలో హృదయనాళ సమతుల్యతను ప్రోత్సహించే బయోయాక్టివ్ సమ్మేళనాలు ఉంటాయి. అవకాడోలో ఉండే మోనోఅన్‌శాచురేటెడ్ కొవ్వులు చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించడంలో సహాయపడతాయి. మంచి కొలెస్ట్రాల్ స్థాయిలకు మద్దతును ఇస్తాయి. దీనిలో ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో, చక్కెర స్థాయిలను నిర్వహించడంలో ఇది ఎంతో సహాయపడుతుంది.గుండె ఆరోగ్యానికి..అవకాడోలో ఉండే పొటాషియం రక్తపోటును తగ్గించడంలో, సోడియం ప్రభావాలను సమతుల్యం చేయడంలో దోహదపడుతుంది. వీటిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించి వాపుతో పోరాడడంలో ఉపయోగపడతాయి. అవకాడో గుండె లయకు అవసరమయ్యే ఫోలేట్, మెగ్నీషియంలను కూడా కలిగి ఉంటుంది. వీటిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఎండోథెలియల్ పనితీరు మెరుగుపడుతుంది. రక్తనాళాలు వ్యాకోచం చెందే సామర్థ్యం పెరుగుతుంది. హృదయనాళ వ్యవస్థపై ఒత్తిడి తగ్గుతుంది. అవకాడోలను తీసుకోవడం వల్ల రక్తనాళాల ఆరోగ్యం మెరుగుపడడంతో పాటు అడ్డంకులు ఏర్పడడాన్ని తగ్గిస్తుంది. ఆరోగ్యకరమైన లిపిడ్ ప్రొఫైల్ నిర్వహించడానికి సహాయపడుతుంది.కొలెస్ట్రాల్ తగ్గేందుకు..
అవకాడోలను తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలు కూడా అదుపులో ఉంటాయి. వీటిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. మంచి కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయి. రక్తప్రవాహం నుండి కొలెస్ట్రాల్ తొలగించబడుతుంది. అవకాడోలను తీసుకోవడం వల్ల గుండె జబ్బులకు కారణమయ్యే ట్రైగ్లిజరాయిడ్ స్థాయిలు కూడా తగ్గుతాయి. కొలెస్ట్రాల్ తో పాటు రక్తపోటును నియంత్రించడంలో కూడా అవకాడో సహాయపడుతుంది. అధిక రక్తపోటు గుండె ఆరోగ్యానికి హానిని కలిగిస్తుంది. అవకాడోలో పొటాషియం, మెగ్నీషియం వంటి పోషకాలు సమృద్ధిగా ఉంటాయి.

# నెమ్మదించిన కీలక రంగాలు.. జనవరిలో 4 శాతం మాత్రమే




గత కొన్ని నెలలో దూసుకుపోయిన కీలక రంగాలు మళ్లీ నెమ్మదించాయి. జనవరి నెలకుగాను ఎనిమిది కీలక రంగాల్లో వృద్ధి రెండు నెలల కనిష్ఠ స్థాయి 4 శాతానికి పరిమితమైంది. క్రితం ఏడాది ఇదే నెలలో నమోదైన 5.1 శాతంతో పోలిస్తే భారీగా తగ్గింది. ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన నివేదిక వెల్లడిం చింది. అలాగే డిసెంబర్ 2025లో నమోదైన 4.7 శాతం కంటే తక్కువగా నమోదు కావడం విశేషం. క్రూడాయిల్, సహజ వాయువు ఉత్పత్తి గణనీయంగా పడిపోవడం వల్లనే కీలక రంగాల్లో నిస్తేజం ఆవహిం చిందని పేర్కొంది. అలాగే రిఫైనరీ ఉత్పత్తి స్థిరంగా నమోదైంది. దీంతోపాటు బొగ్గు, సిమెంట్ రంగాల్లో వృద్ధి 3.1 శాతం గాను, 10.7 శాతానికి పరిమిత మయ్యాయి.క్రితం ఏడాది ఇదే నెలలో వీటి ఉత్పత్తి 4.6 శాతం, 14.3 శాతంగా ఉన్నాయి. కానీ, ఎరువులు, స్టీల్, విద్యుత్ ఉత్పత్తి మాత్రం గణనీయంగా పెరిగింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి జనవరి మధ్యకాలంలో కీలక రంగాల్లో వృద్ధి 2.8 శాతానికి పరిమితమైంది. అంతక్రితం ఏడాది ఇది 4.5 శాతంగా నమోదైంది. ఈ సందర్భంగా ఇక్రా ప్రధాన ఆర్థికవేత్త అదితి నాయర్ మాట్లాడుతూ..ఎనిమిది కీలక రంగాల్లో మందిగించాయన్నారు.

# భోజనానికి ముందు వీటిని తింటే బరువు ఇట్టే తగ్గుతారు



చిన్నగా ఉన్నప్పటికీ చియా విత్తనాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. రక్తపోటును తగ్గించడంలో, పేగుల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో, బరువును అదుపులో ఉంచడంలో ఇవి ఎంతో సహాయపడతాయి. ఫైబర్, మొక్క ఆధారిత ప్రోటీన్ తో పాటు, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు, యాంటీ ఆక్సిడెంట్లు వీటిలో పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరానికి అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. చక్కటి ఆరోగ్యం కోసం వీటిని చాలా మంది ఆహారంలో భాగంగా తీసుకుంటున్నారు. అలాగే చాలా మందికి వీటిని ఏ సమయంలో తీసుకోవాలి అనే సందేహం కూడా కలుగుతూ ఉంటుంది. గరిష్ట ఫైబర్ ప్రయోజనాల కోసం చియా విత్తనాలను ఏ సమయంలో తీసుకోవాలి.. ఎంత మోతాదులో తీసుకోవాలి.. వీటిని ఎలా తీసుకోవడం వల్ల మేలు కలుగుతుందో.. వైద్యుల మాటల్లో తెలుస ుకుందాం.బరువు తగ్గేందుకు..ఒక టేబుల్ స్పూన్ చియా విత్తనాల్లో సుమారు 4 నుండి 5 గ్రాముల ఫైబర్ ఉంటుంది. వీటిలో కరిగే, కరగని రెండు రకాల ఫైబర్ లు ఉంటాయి. జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో, ప్రేగు కదలికలను పెంచడంలో, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో, గుండె ఆరోగ్యాన్ని కాపాడడంలో ఈ ఫైబర్ ఎంతో సహాయపడుతుంది. చియా విత్తనాల్లో ఉండే కరిగే ఫైబర్ కారణంగా జెల్ లాంటి స్థిరత్వం ఏర్పడుతుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడానికి, కడుపు నిండిన భావనను కలిగించడంలో సహాయపడుతుంది. ఇక వీటిని తీసుకునే సమయాన్ని బట్టి శరీరానికి ఆరోగ్య ప్రయోజనాలు అందు తాయి. ఉదయం ఖాళీ కడుపుతో తీసుకోవడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. రోజంతా శక్తి స్థాయిలు స్థిరంగా ఉంటాయి. రాత్రి సమయంలో తీసుకోవడం వల్ల పేగుల ఆరోగ్యం మెరుగుపడుతుంది. అలాగే భోజనానికి ముందు వీటిని తీసుకోవడం వల్ల ఆకలి నియంత్రణలో ఉంటుంది. తద్వారా శరీర బరువు అదుపులో ఉంటుంది.ఇలా తీసుకోవాలి..

# ఏఐ స్టార్టప్ ఆంథ్రోపిక్ కొత్త ఫీచర్ ప్రకటన.. సైబర్ సెక్యూరిటీ షేర్లు ఢమాల్




అగ్రరాజ్యం అమెరికా చెందిన ఏఐ స్టార్టప్ సంస్థ ఆంథ్రోపిక్ వరుస సంచలనాలు సృష్టిస్తోంది. కొద్దిసేపటి క్రితం ఆ సంస్థ సామాజిక మాధ్యమాల్లో షేర్ చేసిన పోస్ట్‌తో సైబర్ సెక్యూరిటీ షేర్లు కుప్పకూలాయి. అమెరికా మార్కెట్‌లో ఆయా కంపెనీల స్టాక్స్ భారీగా పతనమ య్యాయి.సైబర్ సెక్యూరిటీ కోసం ఆంథ్రోపిక్ కొత్త ఫీచర్ 'క్లాడ్ కోడ్ సెక్యూరిటీ'ని ప్రకటించింది. ఈ క్లాడ్‌కోడ్ సెక్యూరిటీ సాఫ్ట్‌వేర్ కోడ్‌బేస్‌లను స్కాన్ చేస్తుంది. అందులోని లోపాలను గుర్తించి, వాటిని సరిదిద్దే ందుకు పరిష్కారాలను సిఫార్సు చేస్తుంది. దాంతో కోడింగ్ ప్రాసెస్‌లోనే డెవలపర్లు భద్రతాపరమైన లోపాలను గుర్తించి, పరిష్కరించుకోవడానికి వీలు కలుగుతుంది.
సంప్రదాయ పద్ధతుల్లో గుర్తించని లోపాలను కనుగొనేందుకు ఈ టూల్ ఉపయోగపడుతుందని ఆంథ్రోపిక్ వెల్లడించింది. ఈ ఏఐ ఆధారిత ఫీచర్ ప్రస్తుతం పరిశీలన దశలో ఉంది. ఆంథ్రోపిక్ పోస్టుతో సైబర్ సెక్యూరిటీ సంస్థల షేర్లు 5 శాతం నుంచి 9 శాతం మేర పతనమయ్యాయి. సైబర్‌సెక్యూరిటీతో సంబంధం ఉన్న సాఫ్ట్‌వేర్ సంస్థలైన గిట్‌ల్యాబ్, జెఫ్రాగ్ షేర్లు కూడా పడిపోయాయి. గ్లోబల్ ఎక్స్ సైబర్ సెక్యూరిటీ ఈటీఎఫ్ 5 శాతం పతనమైంది. మొత్తంగా మదుపర్ల సంపద 10 బిలియన్ డాలర్ల మేర ఆవిరైందని మార్కెట్ వర్గాలు తెలిపాయి.

ఆదివారం, ఫిబ్రవరి 22, 2026
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# నయా నియంతృత్వంలో ట్రంప్

ట్రంప్ కారణంగా ప్రపంచ దేశాలకు పీడతప్పడం లేదు. సుంకాలపై అమెరికా సుప్రంకోర్టు చెంప ఛెళ్లు మనిపించినా తగ్గేది లేదంటున్న ట్రంప్‌తో చిక్కులు, ముప్పు తప్పేలా లేదు. ఎందుకంటే ప్రత్యామ్నాయ మార్గాలు ఉన్నాయని, సుప్రీం తీర్పును అధ్యయనం చేస్తున్నామని ప్రకటించారు. ఇది ఓ రకంగా అమెరికా పౌరులకే కాకుండా, ప్రపంచ పౌరులకు కూడా అశనిపాతం లాంటిది. ఇంకా చెప్పాలంటే ప్రపంచానికి ట్రంప్ ఇప్పుడు గుదిబండగా మారారు. ఆయన యుద్ధ పిపాస కూడా ప్రపంచ దేశాలకు శాపంగా మారుతోంది. అధికారం లేకున్నా.. అత్యవసర చట్టం కింద అడ్డగోలు సుంకాలు విధిస్తామంటే కుదరదని.. అది రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు తేల్చిచెప్పింది. సుంకాలు విధించే అధికారం కాంగ్రెస్‌కే ఉంది తప్ప.. రాజ్యాంగ నిర్మాతలు ఆ హక్కును కార్యనిర్వాహక శాఖకు అప్పగించలేదని స్పష్టం చేసింది. ట్రంప్ నిర్ణయం రాజ్యాంగ విరుద్ధమని కోర్టు చెబితే.. సర్వోన్నత న్యాయస్థానం తీర్పు అమెరికా ప్రయోజనాలకే విరుద్ధంగా ఉందంటూ ట్రంప్ మండిపడ్డారు! విదేశీ శక్తుల ప్రభావానికి లోనయ్యారంటూ జడ్జీలపైనే ఆరోపణలు చేశారు. వారు అమెరికాకే అవమానకరమని దుయ్యబట్టారు. సుంకాలపై తగ్గేదేలేదని..వాటి స్థానంలో ప్రత్యామ్నాయ మార్గాలను అమలుచేస్తామని తేల్చిచెప్పారు. వేరే చట్టాల కింద..అన్ని దేశాలపైనా 10శాతం ప్రత్యామ్నాయ సుంకాలు విధిస్తున్నట్టు ప్రకటించారు. అంటే కోర్టులన్నా ట్రంప్ లెక్కచేయడం లేదని అర్థం చేసుకోవాలి. ఇది ఓ రకంగా చెప్పాలంటే నాజీలను మించిన నియంతృత్వ ధోరణిలో ట్రంప్ ఉన్నారు. నాజీనేత హిట్లర్‌ను మించిన నియంతగా ఇప్పుడు ట్రంప్ అవతరించాడు. ముక్కుపిండి



సుంకాలు విధించడం, యుద్ధాలతో బెదరించడం అలావాటు చేసుకున్న ఆధునిక నియంతలా ట్రంప్ మారాడు. ఇది ప్రపంచానికి ఓ హెచ్చరిక కావాలి. 'విమోచన దినం' పేరుతో గత ఏడాది ఏప్రిల్ 2వ తేదీన.. అంతర్జాతీయ అత్యవసర ఆర్థిక అధికారాల చట్టం కింద పలు దేశాలపై ఆయన విధించిన భారీ టారిఫ్‌లను కొట్టేస్తూ శుక్రవారం తీర్పు నిచ్చింది. ఆ చట్టం కింద ఇతర దేశాలతో వాణిజ్యాన్ని నియంత్రించే హక్కు మాత్రమే ఉంటుంది తప్ప సుంకాలు విధించే హక్కు ఉండదని తేల్చిచెప్పింది. తన అధికార పరిధిపై ట్రంప్ చేసిన అత్యంత వివాదాస్పద వాదనలను తోసిపుచ్చింది. అమెరికా రాజ్యాంగం ప్రకారం పన్నులు విధించే అధికారం కాంగ్రెస్‌కే ఉంటుందని.. టారిఫ్‌లు కూడా పన్నుల్లో భాగమేనని మెజారిటీ జడ్జిలు స్పష్టం చేశారు. అయితనా జడ్జిల తీర్పును తప్పు పట్టారు. ఇది న్యాయవ్యవస్థ ఉనికికి కూడా సవాల్ లాంటిదే. సుప్రీం తీర్పును కూడా సవాల్ చేసే స్థితికి ఇప్పుడు ట్రంప్ ఎదిగారంటే ఏమవుతుందో అన్న భయం అమెరికన్ల లోనే ఎక్కువగా ఉంది. టారిఫ్‌ల రూపంలో తాము కట్టిన సొమ్మును తిరిగి చెల్లించాలంటూ అతి పెద్ద వేర్‌హౌస్ చైన్ కాస్ట్‌కో సహా పలు కంపెనీలు ఇప్పటికే దిగువ కోర్టులకు క్యూ కట్టిన నేపథ్యంలో.. ఆ పక్రియ సంక్లిష్టంగా ఉండొచ్చని న్యాయమూర్తి బ్రెట్ క్యావనో అభిప్రాయపడ్డారు. అంతేకాదు.. ఆయన తన తీర్పులో భారత్‌పై విధించిన 25శాతం అదనపు సుంకాల గురించి కూడా ప్రస్తావించారు. చైనా, యూకే, జపాన్, ఇతర దేశాలతో వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకోవడానికి అధ్యక్షుడు ఈ సుంకాలను ఒక సాధనంగా ఉపయోగించుకున్నారు. రష్యా నుంచి చమురు కొంటున్న భారత్‌పై అదనంగా 25శాతం సుంకాలను విధించారు. రష్యా చమురు కొనబోమని భారత్ హామీ ఇవ్వడంతో ఆ సుంకాలను తొలగించారని క్యావనో గుర్తుచేశారు. ఇక.. ఈ తీర్పుతో అమెరికా స్టాక్ మార్కెట్ సూచీల్లో పెరుగుదల కనిపించింది. అంటే ఓ రకంగా మార్కెట్లు కూడా సుంకాల బారిన పడి విలవిల్లాడుతున్నాయని గుర్తించాలి. ట్రంప్ విధించిన టారిఫలతో అమెరికా ప్రభుత్వం గత ఏడాది ఏప్రిల్ నుంచి డిసెంబరు 14 దాకా 3,01,000 మందికిపైగా దిగుమతిదారుల నుంచి 133 బిలియన్ డాలర్లు అంటే రూ.12 లక్షల కోట్లు వసూలు చేసింది. ఆ తర్వాత నుంచి ఇప్పటిదాకా వసూలైన మొత్తం కూడా కలిపితే అది 175 బిలియన్ డాలర్ల రూ.16 లక్షలకోట్లకు పైగానే ఉంటుందని అంచనా. ఇవి ఓ దేశ బడ్జెట్‌కన్నా ఎక్కువే. ట్రంప్ ప్రారంభించిన ఈ వాణిజ్య యుద్ధం.. అమెరికా వాణిజ్య భాగస్వాములతో సంబంధాలను దెబ్బతీయడమే కాక, ఆర్థిక మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపి ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో తీవ్ర అనిశ్చితికి కారణమైంది. ట్రంప్ టారిఫ్ విధానాలు చట్ట విరుద్ధమని సుప్రీంకోర్టు తేల్చి చెప్పినట్లైందని కెనడా అభిప్రాయపడింది. తీర్పు ప్రభావాన్ని అధ్యయనం చేస్తున్నామని యూరోపియన్ యూనియన్ తెలిపింది. పరిస్థితులు ఎలా ఉన్నా అమెరికాతో తమ ప్రత్యేక వ్యాపార, వాణిజ్య సంబంధాలు కొనసాగుతాయని బ్రిటన్ తెలిపింది. అమెరికాతో కలిసి పనిచేస్తామంది. ట్రంప్ టారిఫ్‌ల వల్ల నష్టపోయిన వ్యాపారసంస్థలు, డెమొక్రాట్ల పాలనలో ఉన్న 12 అమెరికా రాష్ట్రాలు కోర్టును ఆశ్రయించాయి. ట్రంప్ తన అధికార పరిధిని మించి ఈ చట్టాన్ని వాడారని, పన్నులు వేసే అధికారం అధ్యక్షుడికి లేదని దిగువ కోర్టు తీర్పు ఇచ్చింది. ట్రంప్ సర్కారు ఆ తీర్పును సుప్రీంకోర్టులో సవాల్ చేయగా.. సుప్రీం కూడా ఆ తీర్పును సమర్థించింది. ఈ తీర్పును వెలువరించిన ధర్మాసనంలో.. ట్రంప్ తొలిసారి అధ్యక్షుడిగా ఉన్నప్పుడు నియమించిన ముగ్గురు కన్జర్వేటివ్ జడ్జీలు ఉన్నారు. దీంతో తీర్పు ప్రభుత్వానికి అనుకూలంగా వస్తుందని చాలా మంది భావించారు. ట్రంప్ కూడా.. ఇది అమెరికా చరిత్రలోనే అత్యంత ముఖ్యమైన కేసుల్లో ఒకటని.. ఒకవేళ తీర్పు వ్యతిరేకంగా వస్తే అది దేశ ఆర్థిక వ్యవస్థకు గట్టి దెబ్బ అవుతుందని హెచ్చరించారు. అయితే ఈ దశలో ట్రంప్ మొండివైఖరి కారణంగా అమెరికా పెత్తనం చెలాయించాలన్న పట్టుదల కనిపిస్తోంది. ప్రపంచ దేశాలు ఏమైనా తనకు అక్కర్లేదన్న ధోరణి కనిపిస్తోంది.

# తిరుమలలో పెరిగిన రద్దీ

**దర్శనానికి 18 నుంచి 20 గంటలు**

**వేసవి రద్దీకి అనుగుణంగా టిటిడి ప్రణాళిక**

**తిరుమల,ఫిబ్రవరి21:** తిరుమల శ్రీవారి దర్శనానికి శనివారం యాత్రికులు పోటెత్తారు. దీంతో స్వామి వారి సర్వదర్శనానికి ఏకంగా 18 నుంచి 20 గంటల సమయం పడుతోంది. వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని కంపార్ట్‌మెంట్లు పూర్తిగా నిండిపోయి, క్యూలైన్లు బయట శిలాతోరణం వరకు విస్తరించాయి. కాగా శుక్రవారం ఒక్కరోజే 68,156 మంది స్వామివారిని దర్శించుకున్నారు. 28,295 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించిన కానుకల ద్వారా హుండీ ఆదాయం రూ. 3.46 కోట్లుగా నమోదైంది. ఇదిలావుంటే త్వరలో ప్రారంభం కానున్న వేసవి సెలవులకు రానున్న భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పక్కా ప్రణాళికతో సమర్థవంతంగా చేపడుతున్నట్లు టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి తెలిపారు. గత రెండు,మూడు సంవత్సరాల వేసవి డేటాను విశ్లేషించి, దర్శనాల సంఖ్య, వేచి ఉండే సమయం, తర్వాత రోజు దర్శనాలకు క్యూలైన్లలో వేచి ఉండే భక్తుల సంఖ్య వంటి అంశాలపై విస్తృతంగా చర్చించినట్లు తెలిపారు.భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు అన్నప్రసాదం, తాగునీటి పంపిణీ, నడక దారి భక్తులకు మార్గమధ్యంలో షెడ్ల ఏర్పాటు, మాడ వీధులు తదితర ప్రాంతాల్లో కూల్ పెయింటింగ్, అవసరమైన చోట్ల షెడ్లు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. అలాగే మజ్జిగ పంపిణీ పాయింట్ల సంఖ్యను పెంచి వేసవిలో భక్తుల దాహార్తిని తీర్చేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని చెప్పారు. వేసవి సెలవుల్లో కుటుంబాలతో కలిసి అధిక సంఖ్యలో



భక్తులు వచ్చే నేపథ్యంలో వసతి సదుపాయాలు, అన్నప్రసాదం నిర్వహణను మరింత సమర్థంగా అమలు చేయాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. నడకదారి భక్తులు, అధిక రద్దీ ప్రాంతాల్లో వైద్య సదుపాయాలను బలోపేతం చేసి మరింత మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. సామాన్య భక్తులు దర్శనం కోసం వేచి ఉండే సమయాన్ని తగ్గించి వీలైనంత త్వరగా దర్శనం కలిగేలా చర్యలు చేపట్టడంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు అదనపు ఈవో తెలిపారు. ఈసారి ఇంటిగ్రేటెడ్ ఏఐ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా టెక్నాలజీ వినియోగాన్ని మరింత పెంచి, గంటల వారీగా ఇన్‌అవుట్ ఎ÷-లో, వేచి ఉండే సమయాన్ని ప్రతి నిమిషం పర్యవేక్షిస్తూ అవసరమైన చోట తక్షణ నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు. వివిధ కేటగిరీల దర్శనాలను డేటా ఆధారంగా హేతుబద్ధంగా కంపా÷-టం÷-మెంట్లు, క్యూ లైన్లలో భక్తులు వేగంగా దర్శనం పొందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.గత వేసవిలో జూన్ నెలలో సగటున రోజుకు 80 వేల నుంచి 82 వేల మందికి దర్శనం కల్పించామని, అలాగే 2026 జనవరిలో రోజుకు సగటున 74 వేల మందికి పైగా దర్శనం కల్పించినట్లు గుర్తు చేశారు. ఇది సమర్థవంతమైన టైమ్ మేనేజ్‌మెంట్, అన్ని విభాగాల సమన్వయంతో సాధ్యమైందని వివరించారు.వేసవిలో భక్తులకు వేగవంతమైన, సౌకర్యవంతమైన దర్శనం కల్పించడమే లక్ష్యంగా టీటీడీ అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తాయని అదనపు ఈవో ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# ప్రధాని నివాసం కోసం మురికివాడల ఖాళీ

- **ఇప్పటికే నోటీసులు ఇచ్చిన అధికారులు**
- **దాదాపు 700 కుటుంబాలకు ఈ నోటీసులు జారీ**

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి21:** దేశ రాజధాని న్యూఢిల్లీలో పరధాని నూతన నివాస నిర్మాణం.. దాని చుట్టుపక్కల ప్రాంతాల్లో మురికి వాడల్లో నివాసముంటున్న కుటుంబాలపై పడింది. అక్కడి నుంచి ఖాళీ చేయాలని కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వశాఖ వారిని ఆదేశించింది. ఈ మేరకు వారికి నోటీసులు పంపింది. అక్కడి నుంచి ఖాళీ చేయకపోతే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చ రించింది. దాదాపు 700 కుటుంబాలకు ఈ నోటీసులు అందాయని తెలుస్తున్నది. అయితే కచ్చితమైన గడువు తేదీని పేర్కొనకపోవడం, పునరావాసంపై ఎలాంటి స్పష్టతా లేకపోవడంతో అక్కడి స్థానికులు ఆందోళనకు గురవుతున్నారు. ప్రధాని నూతన నివాసం నిర్మాణం నేపథ్యంలో భద్రతా కారణాల దృష్ట్యా ఈ నోటీసులు వచ్చినట్టు అంతా భావిస్తున్నారు. రేస్‌కోర్స్ రోడ్ వెంట ఉన్న భాయిరామ్ క్యాంప్, మస్జీద్ క్యాంప్, డిఐడి క్యాంప్ నివాసితులకు ఈ నోటీసులు అందినట్టు సమాచారం. నోటీసులో ఆ భూమిని ప్రభుత్వానికి చెందినదనీ, ఇకపై అక్కడ నివసించడం అనధికారికంగా పరిగణిస్తామని అధికారులు పేర్కొన్నారు. ఆదేశాలను పాటించకపోతే చట్ట ప్రకారం అక్కడి నుంచి తొలగింపు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. దీనిపై అధికారిక ప్రకటన మాత్రం వెలువడలేదు.ఈ నోటీసుతో అక్కడి స్థానికుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. చాలా మంది నిరుపేదల అక్కడ నివసిస్తూ సమీప ప్రాంతాల్లో ఉపాధి పొందుతున్నారు. ఖాళీ చేయాల్సిన గడువు, పునరావాసం, ప్రత్యామ్నాయాలపై ఎలాంటి స్పష్టతా ఇవ్వలేదని వారు అంటున్నారు. కాగా వారు స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులను సంప్రదించి.. పునరావాసంపై స్పష్టత కోరే అవకాశాలు కనిపిస్తున్నాయి. కాగా ఈ చర్యలు రాజధాని సెంట్రల్ జోన్ ప్రాంతంలోని ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకునే విస్తృత ప్రణాళికలో భాగమని అధికారులు తెలిపారు.

# గుండెలు పిండే వికృత నేరకాండ

అమెరికా న్యాయశాఖ జనవరి 30న ఎప్‌స్టీన్ ఫైల్స్ విడుదల చేసిన నాటి నుంచి ఆ దేశంలోనూ యూరప్‌లోనూ తీవ్ర అలజడి చెలరేగింది. 30 లక్షల ఇ-మెయిల్ సంభాషణలు, లక్షకు పైగా ఫొటోలు, వేయికి పైగా వీడియో క్లిప్పింగులతో కూడిన ఈ పత్రాల విడుదలతో ఘోరమైన నేరస్త చర్యలు బయటపడ్డాయి. అయితే ఈ ఘోరాల పర్వం మొత్తం ఎప్‌స్టీన్ పాత్ర చుట్టూనే తిప్పుతూ తనే లక్ష్యంగా చర్చ సాగుతున్నది. అయితే ఎప్‌స్టీన్ అమానుష దురంతాలు అతనేదో వంటరి వ్యక్తిగా చేసినవి కాదని సుస్పష్టమవుతూనే వుంది. ఒక వ్యవస్థీకృ త వాతా వరణంలోనే ఇవన్నీ జరిగాయి. ఈ తప్పులు దశాబ్దాల పాటు సాగుతూ వచ్చాయి. మొదట్లో 2008లో వ్యక్తిగత స్థాయి లో చేస్తూ వచ్చిన ఆరోపణలు ఉన్నత స్థాయిలో వారి నేరస్థ చర్యలపై దర్యాప్తుగా మారింది. తర్వాత ఆయన్ను అరెస్టు చేయడ ం, 2019లో ఎప్‌స్టీన్ ఆత్మహత్య చేసుకున్నట్టు చెబుతున్నారు. 1980లు, 90లలో అతను స్త్రీలనూ బాలికలనూ రిక్రూట్ చేసుకోవడం మొదలు పెట్టాడు.




ఎప్‌స్టీన్ తన చెల్లెళ్ల ఫొటోలు దొంగిలించి, ఆ విషయాన్ని బయటపెడితే చంపుతానని బెదిరించినట్టు ఒక నటి ఎఫ్‌బిఐ గూఢచారి సంస్థకు చెప్పారు. 1998లో అతను వర్జిన్ దీవులలో లిటిల్ సెయింట్ జేమ్స్ దీవ్ని కొనుగోలు చేశాడు. ఎప్‌స్టీన్ సెక్స్ దురంతాలలో ఇదే కేంద్ర బిందువుగా తయారైంది. అతనికి మసాజ్ సేవకురాలిగా మారనున్న మహిళ 2000 సంవత్సరంలోనే తాను సెక్స్ బానిసగా వున్నానని ప్రకటించింది.**తప్పించిన తొలి విచారణ** పద్నాలుగేళ్ల బాలికపై లైంగికదాడి జరిగిందన్న కథనాలు వచ్చాక 2005 మార్చిలో పామ్ బీచ్‌లో దర్యాప్తు ప్రారంభమైంది. వ్యభిచారాన్ని నడిపిస్తున్నారన్న అధికారిక ఆరోపణతో ఎప్‌స్టీన్‌ను 2006 జులైలో అరెస్టు చేశారు. ఒక మైనర్ బాలికను వ్యభిచారం చేయవలసిందిగా అడిగినట్టు అతను ఫ్లోరిడా కోర్టులో నేరం అంగీకరించాడు. తర్వాత ఎప్‌స్టీన్ 'ప్రేమ పూర్వక' అభ్యర్థన తర్వాత అమెరికా ప్రభుత్వ న్యాయవాది అలెగ్జాండర్ అకోస్టా ఆమోదిం చడంతో ప్రభుత్వ ఆరోపణలు తప్పించుకుని 18 నెలల శిక్షతో బయటపడ్డాడు. 2011లో వర్జీనియా గుఫ్రే (అంతకు ముందు పేరు వర్జీనియా రాబర్ట్స్) బహిరంగంగా బయటికొచ్చి ప్రిన్స్ ఆండ్రూతో వ్యభిచారం కోసం తనను పంపి నట్టు బయటపెట్టింది. 2018 నవంబర్‌లో మియామి హెరాల్డ్ ప్రచురించిన సిరీస్‌లో 2008 నాటి అభ్యర్థన వివ రాలు వెల్లడైనాయి. దాంతో ప్రజల దృష్టి, చట్టాల దృష్టి కూడా కేంద్రీకృతమైంది. 2019 జులై ఆరున ఎప్‌స్టీన్ న్యూ యార్క్‌లో అరెస్టయ్యాడు. మైనర్లను వినియోగించి, జాతీయ మానవ అక్రమ రవాణా చట్టం కింద నేరాలు, కుట్రలకు పాల్పడినట్టు కేసు వేశారు. 2019 ఆగస్టు 10న జైలులో అనుమానాస్పద పరిస్థితుల్లో ఉరితాడుకు వేలాడుతూ కనిపించాడు. దాన్ని ఆత్మహత్యగా నిర్ధారించారు.

# యూజీసీ డ్రాఫ్ట్ రూల్స్‌ను ఉపసంహరించాలి'

**- కొత్త నిబంధనలపై దేశవ్యాప్తంగా మొదలైన వ్యతిరేకత**
**- యుజిసి కొత్త నిబంధనల్లో లోపాలను తక్షణమే సరిదిద్దాలి**
**- పి.ఆర్.టీ యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు మంచన్ పల్లి, శ్రీనివాస్**



**పరిగి ఫిబ్రవరి 22 :** కళాశాలలు, విశ్వ విద్యాలయాల్లో కుల ప్రాతిపదిక వివక్షను కట్టడి చేసేందుకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్(యూజీసీ) జారీ చేసిన కొత్త నిబంధనలపై వివాదం రేగింది. ఈ నిబంధనలు దుర్వినియోగం అవుతాయని, తప్పుడు ఫిర్యాదులకు శిక్ష విధించే నిబంధన లేదనే ఉద్దేశంతో యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) ముసాయిదా నిబంధనలను ఉపసంహరించాలని డిమాండ్, చేశారు. జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ)కి అనుగుణంగా ఈ నిబంధనలను సవరించినట్లు చేస్తున్న వాదనలో పస లేదని జాతీయ అంబేద్కర్ అవార్డ్, అంబేద్కర్ విజ్ఞాన వేదిక ప్రధాన కార్యదర్శి, పి.ఆర్.టీ యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉపాధ్యాయులు, మంచన్ పల్లి, శ్రీనివాస్, తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొన్ని వేల సంవత్సరాలుగా భారత దేశంలోని దళి త ,బహుజనులని గుడి, బడికి మహిళలకు విద్యను దూరం చేసిన మనుధర్మశాస్త్రం శూద్రులు, అతి శూద్రులు చదివితే ,వింటే సీసం పోసిన, గ్రామాలలోకి వెళ్ళితే ముడ్డికి చీపురు, నోటికి ముంతను కట్టుకొని వెళ్లే సందర్భంలో, ఎంతో మంది మహనీయులు పోరాటలు చేసిన భారతదేశంలో స్వాతంత్ర్యానికి ముందు జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి, షేక్ పాతిమ వంటి వారు విద్యాద్వారానే మనిషికి విలువలు పెరుగుతాయని పోరాటంచేసి, ఈ దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, ఇట్టి విషయాన్ని రాజ్యాగంలో పొందు పరిచి మనకు విద్యా, ఉద్యోగ రంగాలలో రిజర్వేషన్లు కల్పించి విద్యా ద్వారానే సామాజిక, ఆర్థిక అభివృద్ధి జరుగుతుందని అలాంటి విద్యా, వైద్యని ప్రభుత్వాలు ప్రజలకు అందించాలన్నారు. అంటరాని తనం నిషేధమని ఇందు కోసం ఎన్నో చట్టాలు చేసి మనకు ఓటు హక్కును కలిపించిన మహనీయుడు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు. అలాంటి విద్యా రంగానికి మతం రంగును ఎక్కువగా పులుముతోంది. కుల వివక్షను చట్టబద్ధం చేసే, వర్ణ ప్రాతిపదిక, అణచివేత, దోపిడీ సామాజిక వ్యవస్థల గురించి గొప్పగా చెప్పే మనుస్మృతి వంటి పాఠ్యాంశాలను ప్రవేశపెట్టడం వల్ల కులం, లింగ ఆధారిత పక్షపాతాలు మరింత ఎక్కువవుతాయి. ప్రభుత్వం తక్షణమే ఇటువంటి అభ్యంతరకరమైన పాఠ్యాంశాలను సిలబస్ నుండి తొలగించాలి. విద్యా సంస్థల్లో కుల విభజనలను మరింత రెచ్చగొట్టేందుకు ఈ నిబంధనలను ఆర్ఎస్ఎస్, దాని అనుబంధ సంస్థలు మరింత విచ్చలవిడిగా ఉపయోగించుకుంటున్నాయి. అటువంటి ప్రయత్నాలను ఆపేందుకు ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలి, అటువంటి వారిపై కఠినంగా వ్యవహరించాలి. సమిష్టి ప్రయత్నాల ద్వారా మాత్రమే కుల వివక్షపై సమర్ధవంతంగా పోరాడగలమని అందువల్ల అందరూ ఐక్యంగా వుండాల్సిందిగా విద్యార్థులకు, విద్యా సంస్థలతో ముడిపడిన అందరికీ శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. యూజీసీ ఫ్రేమ్ చేసిన 2026 బిల్లు ను అన్ని వర్గాల మేధావులు కలసి చర్చ చేసి ఇందులో అన్ని రిజర్వేషన్ విద్యార్థులను కలపాలి ఎవ్వరూ వివక్షతకు గురైన వారికి యూజిసి రక్షణగా ఉండాలి ,అసలు వివక్షకు గురికాకుండా ఉండే విధంగా రూల్స్ ఫ్రేమ్ చెయ్యాలని శ్రీనివాస్ డిమాండ్ చేశారు.

# వెలగని వీధి దీపాలు.. రహదారంతా కమ్ముకున్న చీకట్లు

**- అధ్వానంగా మారిన వీధిలైట్ల నిర్వహణ**
**- అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టింపు కరువు**

**పరిగి ఫిబ్రవరి 22 :** వీధి దీపాల నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. అధికారుల పర్యవేక్షణ లేక పలు ప్రాంతాల్లో సమస్య జఠిలమై వీధుల్లో చీకట్లు కమ్ము కుంటున్నాయి. నిర్వహణను విస్మరించడంతో కొన్ని చోట్ల రోజ ంతా వెలుగుతుండగా మరికొన్ని ప్రాంతాల్లో రాత్రి వేళ చీకట్లు నెలకొంటున్నాయి. బస్తీలు, కాలనీలు అంధకారం నెలకొనడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొత్తగా వీధి దీపాల ఏర్పాటు, నిర్వహణ కోసం లక్షల రూపాయాలు ఖర్చు చేస్తున్న వెలుగులు పంచకపోవడంతో రాత్రివేళ్లలో భయంతో వాహ నదారులు రాకపోకలు సాగిస్తున్నారు. కొన్ని నెలలుగా సమస్య నెలకొన్నా అధికారులు పట్టించుకోవడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.వికారాబాద్ జిల్లా పరిగి పట్టణ మున్సిపల్ పరిది లోని వివిధ వార్డులతోపాటు సబ్ రిజిస్టర్ కార్యాలయం నుండి గాంధీ చౌరస్తా వరకు తహసిల్దార్ కార్యాలయం నుండి కోర్టు వరకు రహదారి గుండా ఏర్పాటు చేసిన స్తంభాలకు 10 పోల్స్ కి మధ్య ఒకటి లేదా రెండు స్తంభాలకు లైట్లు వెలుగుతూ... మిగతా స్తంభాలకు ఏర్పాటు చేసిన లైట్లు వెలగకపోవడంతో గత కొన్ని రోజులుగా ఆ రహదారుల గుండా కారు చీకట్లు అలుముకున్నాయి. రాత్రి సమయంలో చీకటిగా ఉండటం వల్ల ప్రమాదాల బారిన పడుతున్నామని స్థానికులు, వాహనదారులు వాపోతున్నారు. వీధి దీపాలు వెలుగడం లేదనే విషయం ఉన్నతాధికారులకు తెలిసినా కిందిస్థాయి సిబ్బందిని ముందుకు




నడిపించడంలో విఫలమవుతున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపం, ప్రజా ప్రతినిధులు బాధ్యతారాహిత్యం వల్ల డివిజన్‌లో వీధి దీపాల సమస్య నెలల తరబడి కొనసాగుతుందని స్థానిక ప్రజలు విమర్శిస్తున్నారు. నూతన లైట్లు ఏర్పాటు చేసి సమస్య పరిష్కరించాలని మున్సిపల్ అధికారులకు అనేకసార్లు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోవడం లేదంటూ మండిపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ఎన్నుకోబడి బాధ్యతలు చేప ట్టిన మున్సిపల్ చైర్మన్, సంబంధిత కౌన్సిలర్లు, స్పందించి వీధి దీ పాల సమస్యను పరిష్కరించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# సమస్యలపై చర్చించేందుకు ఈ శిక్షణ సహాయపడుతుంది

**- అనంతగిరిలో శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి**

**వికారాబాద్ ఫిబ్రవరి 22 :** గాంధీ సిద్ధాంతాలను విశ్వసించే పార్టీ కాంగ్రెస్ అని గుర్తుచేశారు. రిజర్వేషన్లను రద్దు చేయాలనే కుట్ర జరుగుతోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, విమర్శించారు.రెండు తెలుగు రాష్ట్రాల డీసీసీ అధ్యక్షుల శిక్షణ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వికారాబాద్ జిల్లా అనంతగిరిలో శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ఈ శిక్షణ డీసీసీ అధ్యక్షులకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. అవకాశాలను మెరుగు పరుచుకునేందుకు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.పార్టీ విధానాలు, ప్రజల సమస్యలపై చర్చిం చేందుకు ఈ తరగతులు సహాయపడతాయని రేవంత్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డీసీసీ పదవి ఎంతో విలువైనది.. వచ్చిన అవకాశం దుర్వినియోగం చేసుకోవద్దు. డీసీసీ నుంచి పీసీసీ కావచ్చు. ఎమ్మెల్యే కావచ్చు.. ఎంపీ కావచ్చు.. సీఎం కావచ్చని రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్‌లో తొలి నుంచి భిన్నాభిప్రాయాలు వెలువరించే స్వేచ్ఛ ఉందని అన్నారు. భిన్నాభిప్రాయాలు చెప్పినంత మాత్రాన వారిని వేధించే సంస్కృతి పార్టీలో లేదన్నారు. మనలో మనం కొట్లాడుకుంటే పార్టీ కోసం కష్టపడే లక్షలాది కార్యకర్తలకు అన్యాయం చేసినవా ళ్లమవు తామన్నారు. ఎన్నికలకు సమగ్ర సన్నద్ధత, ప్రజలతో అనుస ంధానమే లక్ష్యంగా తెలంగాణ, ఏపీకి చెందిన డీసీసీ అధ్యక్షులకు




ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. పార్టీలో అందరి పనితీరుపై నిరంతరం పర్యవేక్షణ ఉంటుంది. మెరిట్ ఉన్న వారికి పార్టీలో కచ్చితంగా న్యాయం జరుగుతుందన్నారు. పార్టీ బాధ్యతలు తీసుకున్న వారిని వెతికి మరీ పదవులు ఇచ్చామని సీఎం చెప్పుకొచ్చారు. నాయకుల ప్రతీ కదలికను గమనిస్తూనే ఉంటామని, మెరిట్ కోటా తప్ప కాంగ్రెస్‌లో ఏ కోటా లేదని స్పష్టం చేశారు. మెరిట్ కోటాలో పాస్ అయితేనే పదవులు వస్తాయని చెప్పారు. కాంగ్రెస్ అధ్యక్ష పదవి చాలా విలువైనదని.. ఈ పదవిని దుర్వినియోగం చేస్తే దేవుడు కూడా కాపాడలేడన్నారు. డీసీసీ అధ్యక్ష పదవి ఉన్నతికి తొలిమెట్టు అని పేర్కొన్నారు. అవినీతి ఆరోపణలతో కాంగ్రెస్ అగ్రనాయకులను అవమానపరచాలని బీజేపీ కుట్ర చేస్తోందని మండిపడ్డారు. రాహుల్ గాంధీకి ఉండడానికి సొంత ఇల్లు కూడా లేదని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పొగడ్తల వర్షం కురిపించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలు తదితరులు పాల్గొన్నారు.

# వాట్సాప్ మెసేజ్ కి స్పందన బోరుకు మరమ్మతులు

**- కౌన్సిలర్ సమీనా తాహేర్ అలీ పనితీరుపై ప్రజల ప్రశంశాలు**

**పరిగి ఫిబ్రవరి 22 :** వాట్సాప్ గ్రూప్ లో సమస్య తెలిపిన బీసీ కాలనీ యూత్ సభ్యులు -- స్పందించిన 13వ వార్డు కౌన్సిలర్ సమీనా మీర్ తాహేర్ అలీ, పరిగి మున్సిపల్ పరిధిలోని 13వ వార్డు బీసీ కాలనీలో ప్రధాన వనరుగా ఉన్న నీటి బోరు దాదాపు ఆరు నెలలుగా పాడైపోయి కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో పలుమార్లు అధికారులకు విన్నవించినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని స్థానికులు తెలిపారు. వేసవికాలం సమీపిస్తున్న నేపథ్యంలో తాగునీటి సమస్య మరింత తీవ్రమవుతుందనే ఆందోళన నెలకొంది. ఈ క్రమంలో బీసీ కాలనీ యూత్ సభ్యులు నూతనంగా ఎన్నికైన 13వ వార్డు కౌన్సిలర్ మీర్ తాహేర్ అలీకి వాట్సాప్ గ్రూప్ ద్వారా సమస్యను వివరించారు. సమాచారం అందుకున్న వెంటనే కౌన్సిలర్ స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి



బోరును మరమ్మతు చేయించి తిరిగి యథావిధిగా నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకున్నారు. బోరు పునరుద్ధరణతో కాలనీవాసులు ఆనందం వ్యక్తం చేశారు. "ఆరు నెలలుగా బోరు పాడైపోయినా ఎవరూ పట్టించుకోలేదని, కేవలం ఒక వాట్సాప్ సందేశం పంపగానే కౌన్సిలర్ స్పందించి మా సమస్యను పరిష్కరించడం చాలా ఆనందంగా ఉందని, వారిపై నమ్మకంతోనే సమస్యను తెలియజేశాం," అని బీసీ కాలనీ యూత్ సభ్యులు తెలిపారు.

# మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

**- బిఆర్ఎస్ యువ నాయకులు, రసూల్ భాయ్**



**పరిగి ఫిబ్రవరి 22 :** మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని పరిగి మండల బిఆర్ఎస్ యువ నాయకులు, రసూల్ భాయ్ అన్నారు. శనివారం పరిగి మండలం చిట్యాల గ్రామంలో రసూల్ భాయ్, ఆధ్వర్యంలో తన నివాసంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొని విందును స్వీకరించిన అనంతరం రసూల్ భాయ్ ని శాల్వాతో సన్మానించిన మైనార్టీ సోదరులు, అనంతరం రసూల్ భాయ్ మాట్లాడుతూ.. రంజాన్ పవిత్ర మాసంలో ఉపవాసా దీక్షలను భక్తి శ్రద్దలతో జరుపుకొని రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించుకోవాలని
తన తోటి ముస్లిం సోదరులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మైనార్టీ సోదరులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# రంగాపూర్ లో సర్పంచ్ అధ్యక్షతన గ్రామసభ

**- అభివృద్ధి పట్ల గ్రామస్తులతో చర్చించిన సర్పంచ్ మందాకిని అరవింద్ రావు**



**పరిగి ఫిబ్రవరి 22 :** గ్రామంలోని ప్రతి వార్డులో ఎలాంటి సమస్య ఉన్న మా దృష్టికి తీసుకు వస్తే వెంటనే వాటిని పరిష్కరిస్తాం గ్రామసభలో సర్పంచ్ మందాకిని అరవింద్ రావు, శనివారం పరిగి మండలం రంగాపూర్ గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలపై వివిధ ప్రణాళికలపై గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కరణం మందాకిని అరవింద్ రావు, అధ్యక్షతన గ్రామసభ, కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచ్ మాట్లాడుతూ.. రానున్న వేసవికాలంలో తాగినటి సమస్యలు రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామంలో పారిశుద్ధ నిర్వహణన పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటామన్నారు. అంతేకాకుండా జీవ వైవిధ్య కమిటీ ఫార్మేషన్ గురించి వివిధ సమస్యల పట్ల గ్రామస్తులతో చర్చించినట్టు ఆమె తెలిపారు. రంగాపూర్ గ్రామాన్ని సమస్యరహిత గ్రామంగా తీర్చిదిద్దుతానని సర్పంచ్ కరణం మందాకిని అరవింద్ రావు, తెలిపారు.
ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అరవింద్ రావు, వార్డు సభ్యులు, గ్రామ నాయకులు , గ్రామ ప్రజలు,పంచాయతీ కార్యదర్శి గ్రామస్థాయి అధికారులు, వివో ఏ, ఆశా వర్కర్ ,మహిళా సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# భోజనానికి ముందు వీటిని తింటే బరువు ఇట్టే తగ్గుతారు



చిన్నగా ఉన్నప్పటికీ చియా విత్తనాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. రక్తపోటును తగ్గించడంలో, పేగుల ఆరోగ్యాన్ని మెరుగ ుపర చడంలో, బరువును అదుపులో ఉంచడంలో ఇవి ఎంతో సహాయపడతాయి. ఫైబర్, మొక్క ఆధారిత ప్రోటీన్ తో పాటు, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు, యాంటీ ఆక్సిడెంట్లు వీటిలో పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరానికి అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. చక్కటి ఆరోగ్యం కోసం వీటిని చాలా మంది ఆహారంలో భాగంగా తీసుకుంటున్నారు. అలాగే చాలా మందికి వీటిని ఏ సమయంలో తీసుకోవాలి అనే సందేహం కూడా కలుగుతూ ఉంటుంది. గరిష్ట ఫైబర్ ప్రయోజనాల కోసం చియా విత్తనాలను ఏ సమయంలో తీసు కోవాలి.. ఎంత మోతాదులో తీసుకోవాలి.. వీటిని ఎలా తీసుకోవడం వల్ల మేలు కలుగు తుందో.. వైద్యుల మాటల్లో తెలుస ుకుందాం .బరువు తగ్గేందుకు..ఒక టేబుల్ స్పూన్ చియా విత్తనాల్లో సుమారు 4 నుండి 5 గ్రాముల ఫైబర్ ఉంటుంది. వీటిలో కరిగే, కరగని రెండు రకాల ఫైబర్ లు ఉంటాయి. జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో, ప్రేగు కదలికలను పెంచడంలో, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో, గుండె ఆరోగ్యాన్ని కాపాడడంలో ఈ ఫైబర్ ఎంతో సహాయపడు తుంది. చియా విత్తనాల్లో ఉండే కరిగే ఫైబర్ కారణంగా జెల్ లాంటి స్థిరత్వం ఏర్పడుతుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడానికి, కడుపు నిండిన భావనను కలిగించడంలో సహాయ ంపడుతుంది. ఇక వీటిని తీసుకునే సమయాన్ని బట్టి శరీరానికి ఆరోగ్య ప్రయోజనాలు అందు తాయి. ఉదయం ఖాళీ కడుపుతో తీసుకోవడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. రోజంతా శక్తి స్థాయిలు స్థిరంగా ఉంటాయి. రాత్రి సమ ుయంలో తీసుకోవడం వల్ల పేగుల ఆరోగ్యం మెరుగుపడుతుంది. అలాగే భోజనానికి ముందు వీటిని తీసుకోవడం వల్ల ఆకలి నియంత్రణలో ఉంటుంది. తద్వారా శరీర బరువు అదుపులో ఉంటుంది.ఇలా తీసుకో వాలి..వీటిలో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వుల కారణంగా వీటిని చిరుతిండిగా కూడా తీసుకో వచ్చు. పెరుగు లేదా సలాడ్ వంటి వాటితో వీటిని సులభంగా కలిపి తీసుకోవచ్చు. అయితే నిద్రించే ముందు వీటిని తీసుకోకూడదని వైద్యులు చెబుతున్నారు. చియా గింజల్లో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది కనుక వీటిని ఎక్కువగా తీసుకోవడం వల్ల ఉబ్బరం, జీర్ణ వ్యవస్థలో అసౌకర్యంగా ఉండడం వంటివి జరుగుతాయి. కనుక వీటిని మొదటగా తక్కువ పరిమాణంలో తీసుకోవాలి. మొదట ఒక టేబుల్ స్పూన్ తో ప్రారంభించి నెమ్మదిగా 2 టేబుల్ స్పూన్ల మోతాదులో తీసుకోవాలి. రోజుకు 3 టేబుల్ స్పూన్ల కంటే ఎక్కువగా వీటిని తీసుకోకూడదు. ఇక చియా విత్తనాలను తీసుకునే ముందు అరగంట పాటు నీటిలో నానబెట్టాలి.

# ఉప్పరపల్లి ప్రభుత్వ పాఠశాలలో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం

**-పాలిటెక్నిక్ విద్యా ఉద్యోగ అవకాశాలపై సమగ్రంగా వివరించిన ఉప్పరపల్లి పూర్వ విద్యార్థి, పాలిటెక్నిక్ లెక్చరర్ వెంకటేశ్వర్లు.**







**చెన్నారావుపేట:21 ఫిబ్రవరి** వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలం,ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం నిర్వహిం చారు.ఈ సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తేజావత్ జయ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితుడిగా నల్గొండలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ లెక్చరర్ మరి యు ఉప్పరపల్లి హై స్కూల్ పూర్వ విద్యార్థి వెంకటేశ్వర్లు హాజరై విద్యార్థులకు పాలిటెక్నిక్ విద్యావకాశాలపై సమగ్రంగా వివరించారు.ఉప్పరపల్లి హెచ్ ఎం తేజావత్ జయ మాట్లాడుతూ: విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దడంలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. పాఠశాలలో బోధనతో పాటు విలువల విద్య, నైతికత, క్రమశిక్షణ వంటి అంశాలకు కూడా ప్రాధాన్యం ఇస్తు న్నామని తెలిపారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకుని కృషి చేస్తే మంచి ఫలితాలు సాధించగలరని ఆమె ప్రోత్సహించారు. పదవ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాల పేరు ప్రఖ్యాతలు నిలబెట్టాలని కోరారు.

ఈ సందర్భంగా పాలిటెక్నిక్ లెక్చరర్, పూర్వ విద్యార్థి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ: పదో తరగతి అనంతరం పాలిటెక్నిక్ విద్య ఎంతో మంచి అవకాశాలను కల్పిస్తుందని తెలిపారు. ఇంజినీరింగ్ డిప్లొమా కోర్సులు మూడు సంవత్సరాల వ్యవధిలో పూర్తి చేసి, తక్కువ ఖర్చుతో మంచి సాంకేతిక నైపుణ్యాలను సంపాదించవచ్చని చెప్పారు. అనంతరం బీటెక్‌లో లేటరల్ ఎంట్రీ ద్వారా రెండవ సంవత్సరంలో చేరే అవకాశమూ ఉందని వివరించారు.అలాగే పాలిటెక్నిక్ కోర్సులలో సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్, కంప్యూటర్ వంటి విభాగాలపై వివరించారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో ఫీజులు తక్కువగా ఉండటం, స్కాలర్‌షిప్‌లు అందుబాటులో ఉండటం వల్ల గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు ఇది మంచి మార్గమని పేర్కొన్నారు. విద్యార్థులు తమ ఆసక్తి, సామర్థ్యాలకు అనుగుణంగా కోర్సులను ఎంపిక చేసుకోవాలని సూచించారు.సమావేశంలో తల్లిదండ్రులు తమ సందేహాలను వ్యక్తం చేయగా, లెక్చరర్ వెంకటేశ్వర్లు వాటికి సమగ్ర సమాధానాలు ఇచ్చారు. విద్యార్థుల హాజరు, అభ్యాస స్థాయి, పరీక్షా ఫలితాలపై ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు వివరిం చారు. విద్యార్థుల అభివృద్ధికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పరస్పర సహకారం అవసరమని అన్నారు.

# చెన్నారావుపేట మండలంలోని పలు పాఠశాలలను సందర్శించిన ఇంటర్నల్ టీం అధికారులు





**చెన్నారావుపేట: 21 ఫిబ్రవరి** వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలంలోని సిద్ధార్థ గురుకుల హైస్కూల్, సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల (దుగ్గొండి) పాఠశాలలను ఇంటర్నల్ టీం అధికారులు శనివారం సందర్శించారు.ఈ సందర్భనలో పదవ తరగతి విద్యార్థుల రికార్డులను, ఫార్మటివ్ మార్కుల రికార్డులను, మూల్యాంకన విధి విధానాలను క్షుణ్ణంగా పరిశీలించారు.ఉపాధ్యాయులకు పలు సూచనలు సలహాలను అందించారు.అలాగే పదవ తరగతి వార్షిక పరీక్షలలో విద్యార్థులు అధిక సంఖ్యలో ఉత్తీర్ణత సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇంటర్నల్ టీం అధికారులు మానుపాటి పాపమ్మ, బోయినపల్లి ప్రభాకర రావు, టీమ్ సభ్యులు పోలేపల్లి రవి, కుంటపల్లి సంతోష్ కుమార్, నల్లతీగల యాకయ్య, కొండా కృష్ణమూర్తి, ప్రధానోపాధ్యాయులు అండేమ్ కరుణాకర్ రెడ్డి, జి.విజయలక్ష్మీ, ఉపాధ్యాయులు రమేష్, వేణు, గణేష్, కళ్యాణ్, వెంకటేశ్వర్లు, ప్రసాద్, చేరాలు, భద్రూ, రజిని, గ్లోరి, సుమలత, కవిత, అనూష, స్వప్న, సీఆర్పీలు సంపత్, బాలు తదితరులు పాల్గొన్నారు.

# సైన్స్ నే సమాజ పురోగతికి ఇంధనం లాంటిది- విజ్ఞాన దర్శిని ఫౌండర్ రమేష్



**కొమరంభీమ్ ఆసిఫాబాద్ :ఫిబ్రవరి 21 :**కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోకి ప్రకృతి వైజ్ఞానిక యాత్రకు ఘనంగా స్వాగతం పలికి కాగజ్ నగర్ వసుంధర డిగ్రీ కాలేజీలో ఏర్పాటు చేసిన సభలో రమేష్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టెక్నాలజీ విద్యార్థులు సైన్స్ తో సహవాసం చేస్తున్నా గానీ, సైంటిఫిక్ టెంపర్ ఉండటం లేదు. మనిషి విశ్వాంతరాల్లోకి ప్రయాణిస్తున్న మూడ నమ్మకాలు కూడా వెంటనే ప్రయాణిస్తున్నాయి. వీటిని వీడి శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలని ఆయన విద్యార్థులను చైతన్యం చేశారు. గూడాల్లోకి వెలుగులు విజ్ఞానమే తెచ్చింది. ఐబటీ బాబాలు, తయాత్తులు, నిమ్మకాయలు మనిషి ధైర్యాన్ని ఆపలేవు. అపన మ్మకాలు వీడి చదువుతో జ్ఞానవంతులు కావాలని ఆయన యువతకు పిలుపు నిచ్చారు. ముఖ్య అతిథి యాత్ర టీం లీడర్ జయరాజు మాట్లాడుతూ ప్రకృతే సకల జీవకోటికి ఆధారం. ప్రకృతిని రక్షించుకుంటేనే మానవ మనుగడ సాధ్యం లేకపోతే బతుకు కష్టమని ప్రకృతి కవి, ప్రజాకవి జయరాజు అన్నారు.

అడవులు, కొండలు, గుట్టలు మన నేస్తాలు, మనిషి అవసరాలకు వాటిని ధ్వంసం చేయడం అన్యాయం. మైనింగ్ పేరుతో గుట్టలు కొండలు తవ్వడం నేరం. ఆ నేరాన్ని అడ్డుకోవాలి. ప్రకృతి రక్షించే బాధ్యత నేటి తరందని అన్నారు.

ఈ ప్రకృతి రక్షణకు నడుంకట్టాలని నా వంతు ప్రయత్నంగా 113 స్టోరీలతో అవని అనే పుస్తకం రాసాను. అందరూ చదవాలి. అంతే కాక గత ఐదు ఏండ్లుగా ప్లాస్టిక్ లేని తెలంగాణకోసం ఒక బాటిల్, ఒక ప్లేట్, ఒక బ్యాగ్ తో ప్లాస్టిక్ వాడకుండా జీవిస్తున్నాను. అందుకే రెండు నెలలు బతికడం కష్టమన్న నేను ఇరవై ఏళ్ళు బతికాను. మీరూ అలా జీవించి ప్లాస్టిక్ ను దూరం చేయండని జయరాజు పిలుపునిచ్చారు.

యాత్ర కోఆర్డినేటర్, టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఏ. విజయ్ కుమార్, మాట్లాడుతూ మహనీయులు సైంటిఫిక్ టెంపర్ తో బతికారు కాబట్టే ప్రజల కోసం పనిచేశారని అన్నారు. రాజ్యాంగ శాస్త్రీయ దృక్పథంను అమలు చేయాలని, దాన్ని రక్షించుకోవాలని అన్నారు.కాలేజ్ ప్రిన్సిపల్ మాట్లాడుతూ సమాజం కోసం, ప్రకృతి వైజ్ఞానిక యాత్ర బృందం చెప్పిన విషయాలు పాటిస్తే మనం ఎంతో గొప్ప వ్యక్తులుగా అవుతారని అన్నారు.

ఇందులో అమ్మ అవయవ దాన సంస్థ ఫౌండర్ ఈశ్వర లింగం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన దర్శిని రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఆదం రాజు, అలీ లు, మధు, శోభారాణి, భాగ్యమ్మ, జన విజ్ఞాన వేదిక రవి,

సింగర్ జాని. వస్తుందిరా డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ నిరత్కర్ లెక్చరర్స్ చంద్రకళ, శ్రీకా ంత్,జ్యోతి,మనోజ్ రాయి. వివేకానంద డిగ్రీ కాలేజ్ లెక్చరర్స్, ప్రిన్సిపాల్ వ్యవసాయ కార్మిక సంఘం ముంజం ఆనంద్ కుమార్ విజ్ఞత దర్శిని కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా నాయకులు మస్క నాగేష్

దుత్త రమేష్. తదితరులు పాల్గొన్నారు

## అన్నదాతలకు భరోసా ఇవ్వని రాష్ట్ర ప్రభుత్వం

**-ఎన్నికల వరకే గ్యారెంటీలు: జల్లి గ్రామ బీఆర్ఎస్ యువజన నాయకులు కొర్ర మోహన్...**






**చెన్నారావుపేట: 21 ఫిబ్రవరి :**అన్నదాతలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే రైతు భరోసా ఎప్పుడు అంటూ చెన్నారావుపేట మండలం, జల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు కొర్ర మోహన్ ప్రశ్నించారు.ప్రజా ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన గ్యారెంటీలు పూర్తిస్థాయిలో అమలు చేయడంలో విఫలమైందని అన్నారు. రైతులు రైతు భరోసా ఎప్పుడు వస్తుందో అంటూ ఎదురుచూస్తున్న పరిస్థితి నెలకొందని, ఇప్పటికే పూర్తిస్థాయిలో రైతులు అప్పులు తెచ్చి పంట సాగు చేశారని, ఒకవైపు రైతు భరోసా మరోవైపు యూరియా తిప్పలు రైతులను ప్రజా ప్రభుత్వం తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు హామీలు చెప్పి ఎన్నికల తర్వాత కారణాలు అల్లుతూ పథకాలు అమలు చేయడం లేదని, నిధులు లేకపోవడమే కారణమైతే వేలకోట్లతో విగ్రహాలు ఏర్పాటు చేయడం ఏంటి అంటూ ప్రశ్నించారు.అన్ని పథకాల కంటే దేశానికి వెన్నుముక అనబడే రైతులకు అందించే పథకాలు కచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.గతంలో అసంతృప్తిలో ఉన్న రెండు లక్షల రైతు రుణమాఫీ పూర్తిస్థాయిలో చేయాలని, ప్రతి పంటకు గిట్టుబాటు ధర అందించాలని, అందుబాటులో ఎరువులు సరఫరా చేయాలని, 24 గంటల ఉచిత కరెంట్ అందించాలని, సబ్సిడీతో రైతులకు కావాల్సిన యంత్రాలను అందించాలని కోరారు.

## అంతర్జాతీయ టీ20లో భారత మహిళా జట్టు అద్భుత విజయం..



**ఆస్ట్రేలియా : ఫిబ్రవరి 21,** ఆస్ట్రేలియా గడ్డపై తొలిసారి టీ20 సిరీస్ గెలిచిన భారత మహిళలు - ఆస్ట్రేలియా జట్టును వారి దేశంలోనే ఓడించి టీ20 సిరీస్ కైవసం - 3 మ్యాచ్‌ల సిరీస్ ను 2-1 తేడాతో గెలిచిన భారత మహిళా జట్టు ద

-- స్కోర్లు : భారత్ 176/6, ఆస్ట్రేలియా 159/9..

## రణపంగ శ్రవణ్ పూలేకు గౌరవ డాక్టరేట్



**- నేటి సామాన్యుడికి దక్కిన అరుదైన గౌరవం.**

**- లయన్ డాక్టర్ ఆకుల రమేష్ చేతుల మీదుగా డాక్టరేట్ ప్రధానం**

**- ఈ గౌరవం నా ఒక్కడిది కాదు... నన్ను నమ్మిన ప్రతి ఒక్కరి విజయం**

**సూర్యాపేట జిల్లా, పెంపహాడ్ : ఫిబ్రవరి 21,** సూర్యాపేట జిల్లా పెన్ పహాడ్ మండలం లింగాల గ్రామానికి చెందిన రణపంగా శ్రవణ్ పూలే అతి చిన్న వయసులోనే సామాజిక, రాజకీయ వివిధ రంగాల్లో శక్తితో సమాజంలో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న బహుజన విద్యార్థి నాయకుడు,కవి - గాయ కుడు శ్రవణ్ కు అరుదైన గౌరవం దక్కింది. సామజిక సేవ ఆయన చేసిన విశిష్ట సేవలను గుర్తిస్తూ గౌరవ డాక్టరేట్ ప్రకటించారు. ఈ ప్రతిష్టాత్మక పురస్కారాన్ని ఏషియన్ వేదిక్ ఇంటర్నేషనల్ కల్చర్ అండ్ రీసెర్చ్ స్ఫూర్తి అకాడమీ ఫౌండర్ చైర్మన్ లయన్ డాక్టర్ ఆకుల రమేష్ చేతుల మీదుగా ప్రదానం చేయన ఎన్నారు.సమాజంలో జరుగుతున్న అన్యా యాలను వెలుగులోకి తీసుకురావడంలో ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి చేర్చడంలో బాధితులకు న్యాయం జరిగేలా నిరంతరం కృషి చేయడంలో శ్రవణ్ పాత్ర ప్రశంసనీయమని పలువురు పేర్కొంటున్నారు. స్థానిక ఎన్నికలలో యువత పాల్గొని డబ్బు లేని రాజకీయాలు చేయాలని ఎంతోమందికి స్ఫూర్తిదాయకాన్ని నింపిన చిన్న వయసులోనే పలు సేవా కార్యక్ర మాలు విద్యార్థి,ప్రజా సమస్యలపై అనునిత్యం పోరాడుతూ ముందుకు సాగుతున్న అతని ఆలోచనలు ఎంతోమంది మెదడులో చైతన్యా రేకెత్తించాయి.నిజాయితీ, నిష్పక్షపాత ధోరణి, సావ రాజిక బాధ్యతతో ఆయన ప్రజల నమ్మకాన్ని సంపాదించుకోవడం ఆయనకు లభించిన అతిపెద్ద బహుమతిగా భావిస్తున్నప్పటికీ, ఇప్పుడు లభించిన గౌరవ డాక్టరేట్ ఆయన సేవలకు అధికారిక గుర్తింపుగా నిలిచింది.

ఈ సందర్భంగా రణపంగా శ్రవణ్ పూలే మాట్లాడుతూ..ఈ గౌరవం నాకు ఎంతో ఆనందాన్ని ఇచ్చింది. ఇది నా వ్యక్తిగత విజయమే కాదు నన్ను నమ్మి ప్రోత్సహించిన ప్రతి ఒక్కరికి అంకితం అని ఈ అవార్డు నాకు మరింత బాధ్యతను పెంచింది. ఇకపై కూడా ప్రజల పక్షాన నిలబడి నిజం కోసం నిర్భయంగా గళం విప్పుతాను అని అన్నారు.సామాజిక చైతన్యం పెంపొందించడంలో యువతలో అవగాహన కల్పించడంలో ఆయన పాత్ర విశేషమని మేధావులు అభిప్రాయపడ్డారు. సామాజిక సేవలకు గౌరవ డాక్టరేట్ అందుకోవడం అరుదైన ఘనతగా పేర్కొన్నారు.

మార్చి 10, 2026న ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని సిటీ కల్చరల్ ఆడిటోరియంలో ఈ అవార్డు ప్రదానోత్సవం ఘనంగా జరగనుంది. ఈ కార్యక్రమంలో లయన్ డాక్టర్ ఆకుల రమేష్, ఏషియన్ వేదిక్ యూనివర్సిటీ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ డాక్టర్ ఫిరోజ్ థామస్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కర్ రావు, ఫిలిం యాక్టర్ డాక్టర్ ఘర్షణ శ్రీనివాస్, ఫిలిం ప్రొడ్యూసర్ ఠ డైరెక్టర్ డాక్టర్ మల్లం రమేష్, గూడూరి చెన్నారెడ్డి, డాక్టర్ ఆకుల మంజుల తదితర ప్రముఖులు ముఖ్య అతిథులుగా పాల్గొననున్నారు.

సామాన్య కుటుంబాల నుంచి వచ్చిన వ్యక్తులు తమ కృషి, సేవా భావం, నిబద్ధతతో ఉన్నత గౌరవాలను అందుకోవడం యువతకు స్ఫూర్తిదా యకమని పలువురు అభిప్రాయపడ్డారు. శ్రవణ్ పూలే కు లభించిన ఈ గౌరవ డాక్టరేట్ ఆయన భవిష్యత్ సేవలకు నూతనోత్సాహాన్ని నింపనుంది.


# ఆస్ట్రేలియాను చిత్తు చేసిన భారత్



## 2-1తో ద్వైపాక్షిక సిరీస్ కైవసం !

### సమిష్టిగా రాణించిన టీమిండియా మహిళలు

ఆస్ట్రేలియా గడ్డపై భారత మహిళల క్రికెట్ జట్టు అద్భుతం సృష్టించింది. అడిలైడ్ ఓవల్ వేదికగా శనివారం జరిగిన మూడో టీ20 మ్యాచ్‌లో ఆతిథ్య ఆస్ట్రేలియాపై 17 పరుగుల తేడాతో టీమిండియా ఘన విజయం సాధించింది. ఈ విజయంతో మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను 2-1 తేడాతో కైవసం చేసుకుని దశాబ్దాల చరిత్ర తిరగరాసింది. దాదాపు పదేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ఆస్ట్రేలియాలో ద్వైపాక్షిక సిరీస్ గెలవడం విశేషం. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ ఎంచుకున్న భారత జట్టు నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 176 పరుగుల భారీ స్కోరును నమోదు చేసింది. అనంతరం లక్ష్య ఛేదనలో ఆస్ట్రేలియా జట్టును మన బౌలర్లు తీవ్రంగా ఒత్తిడికి గురిచేశారు. కట్టుదిట్టమైన బౌలింగ్ ధాటికి ఆసీస్ జట్టు 20 ఓవర్లు ముగిసేసరికి తొమ్మిది వికెట్లు కోల్పోయి కేవలం 159 పరుగులకే పరిమితమైంది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ నేతృత్వంలోని భారత జట్టు సమిష్టి కృషితో సాధించిన ఈ అద్భుతమైన విజయం పట్ల దేశవ్యాప్తంగా క్రీడాభిమానులు సోషల్ మీడియా వేదికగా ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. వైస్ కెప్టెన్ స్మృతి మంధాన ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా నిలిచింది. భారత బ్యాటింగ్ ఇన్నింగ్స్‌లో స్టార్ ఓపెనర్ స్మృతి మంధాన, యువ బ్యాటర్ జెమీమా రోడ్రిగ్స్ వీరవిహారం చేశారు. ఆరంభంలోనే షఫాలీ వర్మ వికెట్ కోల్పోయిన దశలో ఈ ఇద్దరూ కలిసి ఆసీస్ బౌలర్లను దీటుగా ఎదుర్కొన్నారు. స్మృతి మంధాన కేవలం 55 బంతుల్లో 8 ఫోర్లు, 3 సిక్సర్లతో చెలరేగి 82 పరుగులు సాధించి ప్రత్యర్థి బౌలర్లకు చుక్కలు చూపించింది. మరోవైపు జెమీమా రోడ్రిగ్స్ కూడా ఎంతో ధాటిగా ఆడుతూ 46 బంతుల్లో 59 పరుగులు చేసి స్కోరు బోర్డును పరుగులు పెట్టించింది. వీరిద్దరూ కలిసి రెండో వికెట్‌కు అత్యంత కీలకమైన భాగస్వామ్యాన్ని నెలకొల్పడంతో భారత్ భారీ స్కోరు దిశగా పయనించింది. ఆఖర్లో వరుస వికెట్లు పడినప్పటికీ, వీరిద్దరి మెరుపు ఇన్నింగ్స్‌లే టీమిండియా చారిత్రక విజయానికి బలమైన పునాది వేశాయి. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఆస్ట్రేలియాకు భారత బౌలర్లు ఆరంభంలోనే కోలుకోలేని షాక్ ఇచ్చారు. యువ స్పిన్నర్లు శ్రేయాంక పాటిల్, శ్రీ చరణి తమ స్పిన్ మాయాజాలంతో ప్రత్యర్థి బ్యాటర్లను ముప్పుతిప్పలు పెట్టారు. పవర్ ప్లే లోనే ఆస్ట్రేలియా టాప్ ఆర్డర్‌ను కుప్పకూల్చి మ్యాచ్‌ను మన ఆధీనంలోకి తెచ్చారు. ఆస్ట్రేలియా బ్యాటర్లలో ఆష్లీ గార్డ్‌నర్ (57 పరుగులు) మాత్రమే ఒంటరి పోరాటం చేసింది.



# ఇషానీ జోహార్‌తో విడాకులు తీసుకున్న రాహుల్ చాహర్

భారత క్రికెటర్ రాహుల్ చాహర్, తన భార్య ఇషానీ జోహార్‌తో విడాకులు తీసుకున్నట్లు అధికారికంగా ప్రకటించారు. సుదీర్ఘ కాలం పాటు కొనసాగిన వీరి వివాహ బంధం ముగియడంపై రాహుల్ సోషల్ మీడియా వేదికగా ఒక భావోద్వేగపూరితమైన పోస్ట్ చేశారు. గత కొద్ది కాలంగా వ్యక్తిగత జీవితంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న భారత స్పిన్నర్ రాహుల్ చాహర్, తన వైవాహిక బంధానికి ముగింపు పలికారు. ఫ్యాషన్ డిజైనర్ అయిన ఇషానీ జోహార్‌తో పరస్పర అంగీకారంతో విడాకులు తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. రాహుల్ తన విడాకుల నిర్ణయం గురించి ఓ సందేశాన్ని పంచుకున్నారు. "నేను చాలా చిన్న వయసులోనే పెళ్లి చేసుకున్నాను. అప్పట్లో నన్ను నేను, నా విలువలను, జీవితం వైపు నా దిశను పూర్తిగా అర్థం చేసుకోలేకపోయాను" అని రాహుల్ పేర్కొన్నారు. గత 15 నెలలుగా కోర్టు ప్రక్రియల ద్వారా వెళ్తున్న సమయంలో సహనం, నిజాయితీ ప్రాముఖ్యతను తెలుసుకున్నట్లు ఆయన వివరించారు. "నేను ఈ బంధాన్ని కోపంతోనో, విచారంతోనో ముగించడం లేదు. పూర్తి స్పష్టతతో ముందుకు సాగుతున్నాను. కొన్ని సంబంధాలు కేవలం మనకు జీవిత పాఠాలు నేర్పడానికే వస్తాయి" అని రాహుల్ రాసుకొచ్చారు. ఈ విడాకులను ఒక ముగింపుగా కాకుండా కొత్త ప్రారంభంగా భావిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆత్మగౌరవం, ప్రశాంతత, భవిష్యత్తుపై స్పష్టమైన అవగాహనతో ముందుకు సాగుతానని, తన మనసులో ఎలాంటి చేదు అనుభవాలను ఉంచుకోవాలని అనుకోవడం లేదని స్పష్టం చేశారు. రాహుల్ - ఇషానీ బంధం నేపథ్యం.. 2019లో జైపూర్ వేదికగా రాహుల్, ఇషానీ నిశ్చితార్థం జరిగింది. ఆ తర్వాత 2022లో వీరిద్దరూ ఒక్కటయ్యారు.



# ఒత్తిడిలో ఉన్న భారత్‌ను ఓడిస్తాం

### - సౌతాఫ్రికా హెడ్ కోచ్ షుక్రి కాన్రాడ్

ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీలో వరుస విజయాలతో జోరు మీదున్న టీమిండియా.. అసలు సిసలు పోరుకు సిద్ధమైంది. సూపర్-8లో భాగంగా ఆదివారం సౌతాఫ్రికాతో టీమిండియా అమీతుమీ తేల్చుకోనుంది. ఆదివారం అహ్మదాబాద్ వేదికగా రాత్రి 7.30 గంటలకు ఈ మ్యాచ్ ప్రారంభం కానుంది. అయితే ఈ మ్యాచ్ నేపథ్యంలో తమ కంటే భారత్‌పైనే ఒత్తిడి ఎక్కువగా ఉందని సౌతాఫ్రికా హెడ్ కోచ్ షుక్రి కాన్రాడ్ అన్నాడు. ఈ మ్యాచ్ నేపథ్యంలో శనివారం మీడియాతో మాట్లాడిన షుక్రి కాన్రాడ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగుతున్న భారత్ మీదే ఒత్తిడి ఎక్కువగా ఉంటుందని చెప్పాడు. ఒత్తిడిలో ఏ జట్టు అయినా బలహీనపడుతుందని, దాన్ని క్యాష్ చేసుకొని విజయం సాధిస్తామని పేర్కొన్నాడు.'భారత్ మీదే ఒత్తిడి ఎక్కువగా ఉంటుంది. సెమీఫైనల్స్ చేరుకునే విషయంలో టీమిండియాపైనే అంచనాలు ఎక్కువగా ఉన్నాయి. వారు ఫైనల్‌కు కూడా చేరుకుంటారు. అయితే ఒత్తిడిలో వారు బలహీనపడుతారు. దాన్ని క్యాష్ చేసుకుంటాం. నిజానికి మా ఇరు జట్ల మీదా ఒత్తిడి ఉంటుంది.మేమంతా అత్యుత్తమ జట్టుతో మ్యాచ్ ఆడితే ఉండే ఒత్తిడి గురించి మాట్లాడుతున్నాం. నిజానికి వారు ఏ ఒత్తిడిలో ఉన్నారో తెలియదు. అభిషేక్ శర్మ ఆడిన మూడు మ్యాచ్‌ల్లో వరుసగా డకౌట్ అయిన వ్యక్తి, జట్టులో తన స్థానం గురించి పడే ఒత్తిడి గురించి నేను మాట్లాడటం లేదు.'అని షుక్రి కాన్రాడ్ పేర్కొన్నాడు. మూడు మ్యాచ్‌ల్లో డకౌట్ అయినా అభిషేక్ శర్మకు టీమిండియా మేనేజ్‌మెంట్ అండగా నిలుస్తోంది. అతను వరల్డ్ నెంబర్ వన్ బ్యాటర్ అని, కీలక సమయంలో తప్పకుండా ఫామ్ అందుకుంటాడని ఆశాభావం వ్యక్తం చేస్తోంది.

# అసలైన అసలైన సమరానికి తెర

### - నేడు భారత్, సౌతాఫ్రికా జట్ల మధ్య సూపర్-8 పోరు

### - అభిషేక్ శర్మ స్థానంలో జట్టులోకి సంజూ శాంసన్!



టీ20 వరల్డ్ కప్ 2026లో అసలైన అసలైన సమరానికి తెరలేచింది. ఆదివారం (ఫిబ్రవరి 22) అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా భారత్, సౌతాఫ్రికా జట్లు సూపర్-8 పోరులో తలపడనున్నాయి. గత టీ20 వరల్డ్ కప్ ఫైనలిస్టుల మధ్య జరుగుతున్న ఈ మ్యాచ్ అంటే అభిమానుల్లో అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. అయితే, ఈ మ్యాచ్‌కు ముందు టీమిండియా తుది జట్టు (ౠశ్రీఖఎఱఅస్త్ర-11) విషయంలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ముఖ్యంగా ఓపెనర్ అభిషేక్ శర్మ వరుసగా మూడు మ్యాచ్‌ల్లో సున్నాకే అవుట్ కావడంతో, అతని స్థానంలో సంజూ శాంసన్‌ను తీసుకుంటారా అన్న సందేహాలు మొదలయ్యాయి. శుక్రవారం జరిగిన ప్రాక్టీస్ సెషన్‌లో సంజూ శాంసన్ నెట్స్‌లో చాలా సేపు బ్యాటింగ్ ప్రాక్టీస్ చేయడంతో, అతను తుది జట్టులోకి వస్తున్నాడనే ఊహాగానాలు జోరందుకున్నాయి. సాధారణంగా మ్యాచ్‌కు ముందు ఎవరైతే ఎక్కువగా ప్రాక్టీస్ చేస్తారో, వారు ప్లేయింగ్-11లో ఉండే అవకాశం ఉంటుంది. ఇదే విషయాన్ని ప్రెస్ కాన్ఫరెన్స్‌లో కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ముందు ఉంచగా, ఆయన చాలా ఆసక్తికరంగా స్పందించారు. "ఏంటి.. సంజూను ఆడించడం కోసం అభిషేక్ శర్మను తప్పించమంటారా లేక నంబర్-3లో ఆడుతున్న తిలక్ వర్మను పక్కన పెట్టమంటారా" అంటూ ఎదురు ప్రశ్న వేశారు. దీన్ని బట్టి చూస్తుంటే, టీమ్ మేనేజ్మెంట్ అభిషేక్ శర్మపైనే పూర్తి నమ్మకంతో ఉన్నట్లు అర్థమవుతోంది. జట్టు ప్రదర్శనపై వస్తున్న విమర్శలను కూడా సూర్య సున్నితంగా తిప్పికొట్టారు. "ప్రస్తుతం అంతా బాగానే ఉంది.

# అభిషేక్ శర్మ గురించి టెన్షన్ లేదు

### • టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్

టీమిండియా మ్యాచ్ అంటే చాలు స్టార్ ఓపెనర్ అభిషేక్ శర్మ డకౌట్ల గురించే చర్చ జరుగుతోంది. అయితే మేనేజ్‌మెంట్ నుంచి అభిషేక్ శర్మకు కావాల్సినంత సపోర్ట్ లభిస్తోంది. అభిషేక్ శర్మ డకౌట్లపై టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ సరదాగా స్పందించాడు. తాను ఆందోళన చెందుతున్నది అభిషేక్ శర్మ ఫామ్ గురించి కాదని, ప్రత్యర్థి జట్ల గురించి ఆందోళన చెందుతున్నానని తనదైనశైలిలో బదులిచ్చాడు. టీ20 వరల్డ్ కప్ 2026 సూపర్-8లో టీమిండియా మొదటి మ్యాచ్ దక్షిణాఫ్రికాతో నేడు తలపడనుంది. మ్యాచ్‌కు ముందు రోజు శనివారం జరిగిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో టీ20ల్లో భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌ను అభిషేక్ శర్మ పేలవ ఫామ్ గురించి ప్రశ్నలు అడిగారు. అభిషేక్ గ్రూప్ స్టేజ్‌లో ఆడిన మూడు మ్యాచ్‌ల్లోనూ డకౌట్ అయ్యాడు. అయితే ఓపెనర్ బ్యాటర్ గురించి ఎలాంటి ఆందోళన లేదని, కానీ ప్రత్యర్థి జట్ల గురించి తనకు ఆందోళనగా ఉందని కెప్టెన్ సూర్య పేర్కొన్నాడు. 'అభిషేక్ శర్మ ఫామ్ గురించి ఆందోళన చెందుతున్న వారిని చూసి నేను ఆందోళన చెందుతున్నాను. అభిషేక్ శర్మ భవిష్యత్తులో ఎవరితో ఆడబోతున్నాడో ఆ జట్ల గురించి ఆందోళన చెందుతున్నారు. భవిష్యత్తులో అతనిని ఎదుర్కోబోయే జట్ల గురించి ఎక్కువ ఆందోళనగా ఉన్నారు. గత సంవత్సరం అభిషేక్ చాలా చేశాడు. ఇప్పుడు అతనికి మేం సహకరించాల్సిన సమయం వచ్చింది' అని సూర్య మద్దతుగా నిలిచాడు. ప్రతి మ్యాచులో 250 పరుగులు చేయాల్సిన అవసరం లేదని సూర్యకుమార్ యాదవ్ అన్నాడు. వికెట్లు కొంచెం భిన్నంగా ఉన్నాయని ఆయన చెప్పారు. తదుపరి మ్యాచ్‌లలో వచ్చే పిచ్ సవాళ్లను తాము ఎదుర్కొంటామని తెలిపారు. భారత్ నెదర్లాండ్స్‌పై ఇక్కడి నరేంద్ర మోదీ స్టేడియంలోనే విజయం సాధించింది, ఇప్పుడు దక్షిణాఫ్రికాతో సూపర్-8 మ్యాచ్ కూడా అక్కడే జరగనుంది. ప్రస్తుత ఎడిషన్‌లో దక్షిణాఫ్రికా కూడా ఈ గ్రౌండ్‌లో 2 మ్యాచ్‌లు ఆడి రెండింటిలోనూ విజయం సాధించింది. టీ20 వరల్డ్ కప్ 2026 సూపర్-8లో భారత్ వర్సెస్ దక్షిణాఫ్రికా మ్యాచ్ అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో ఆదివారం జరగనుంది. నెదర్లాండ్స్ మ్యాచులో అభిషేక్ వరుసగా మూడవసారి డకౌట్ అయ్యాడు. అంతకుముందు పాకిస్తాన్, అమెరికాలపై కూడా ఖాతా తెరవలేదు. ఇప్పటివరకు టోర్నీలో ఓడిపోనప్పటికీ, ఇకనుంచి అభిషేక్ పరుగులు చేయడం జట్టుకు అవసరం. కానీ తన ఆటగాడికి కెప్టెన్ నుంచి సపోర్ట్ లభించింది.




# తొలి సూపర్ 8 మ్యాచ్ రద్దు.. షాక్‌లో పాక్, న్యూజిలాండ్..!



పొట్టి ప్రపంచకప్ సూపర్ 8 ఆరంభ పోరులో విజయంపై కన్నేసిన పాకిస్థాన్, న్యూజిలాండ్‌కు బిగ్ షాక్. వర్షం కారణంగా మ్యాచ్ ఒక్కబంతి కూడా పడకుండానే రద్దయ్యింది. టాస్ పడడమే ఆలస్యం ప్రేమదాస స్టేడియాన్ని ముంచెత్తిన వర్షం.. ఎంతకూ తగ్గలేదు. కనీసం ఐదు ఓవర్ల ఆటైనా జరిపించాలనుకున్నా సాధ్యపడలేదు. వర్షం బ్రేకివ్వకపోవడంతో నాలుగ్గంటలే వేచిచూసిన అంపైర్లు చివరకు ఆటను రద్దు చేశారు.పొట్టి ప్రపంచకప్ సూపర్ 8 ఆరంభ పోరులో విజయంపై కన్నేసిన పాకిస్థాన్, న్యూజిలాండ్‌కు బిగ్ షాక్. వర్షం కారణంగా మ్యాచ్ ఒక్కబంతి కూడా పడకుండానే రద్దయ్యింది. టాస్ పడడమే ఆలస్యం ప్రేమదాస స్టేడియాన్ని ముంచెత్తిన వర్షం.. ఎంతకూ తగ్గలేదు. కనీసం ఐదు ఓవర్ల ఆటైనా జరిపించాలనుకున్నా సాధ్యపడలేదు. వర్షం బ్రేకివ్వకపోవడంతో నాలుగ్గంటలే వేచిచూసిన అంపైర్లు చివరకు ఆటను రద్దు చేశారు.

# ఇకపైనే టీమ్ఇండియాకు సిసలైన పోటీ



టీ20 ప్రపంచ కప్‌లో అసలైన పోరుకు రంగం సిద్ధమైంది. 20 జట్లతో ప్రారంభమైన టోర్నమెంట్‌లో 8 టీమ్స్ మిగిలాయి. ఈ ఎనిమిది జట్ల మధ్య శనివారం నుంచి సూపర్ 8 పోరు షురూ కానుంది. గ్రూప్ దశలో భారత్ ఓటమి లేకుండా నాలుగు మ్యాచ్‌ల్లోనూ నెగ్గి తదుపరి దశకు రెడీ అవుతోంది. అయితే ఈ టోర్నీలో భారత్ ఇప్పటిదాకా పాకిస్థాన్ మినహా బలమైన జట్టును ఢీ కొట్టలేదు. కానీ, ఇకపైనే టీమ్ఇండియాకు సిసలైన పోటీ ఉండనుంది. సూపర్ 8లో వెస్టిండీస్, సౌతాఫ్రికా లాంటి పటిష్ఠమైన జట్లను ఢీ కొట్టాల్సి ఉంది. మొత్తం ఎనిమిది జట్లను రెండు గ్రూపులుగా విభజించి సూపర్ 8 మ్యాచ్‌లు నిర్వహిస్తున్నారు. ఇందులో భారత్, సౌతాఫ్రికా, వెస్టిండీస్, జింబాబ్వే ఒక గ్రూప్‌లో ఉండగా, శ్రీలంక, న్యూజిలాండ్, పాకిస్థాన్, ఇంగ్లాండ్ ఇంకో గ్రూపులో ఉన్నాయి.

## రూమర్లపై కౌంటర్ ఇచ్చిన మీనా




తనపై వస్తున్న అనవసర రూమర్లకు ఈసారి గట్టిగానే కౌంటర్ ఇచ్చారు సీనియర్ హీరోయిన్ మీనా. చాలా కాలం పాటు దక్షిణ భారత సినీ పరిశ్రమలో అగ్ర కథానాయికగా వెలుగొందిన మీనా, తాజాగా సోషల్ మీడియాలో ప్రచారం అవుతున్న తప్పుడు కథనాలపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఎప్పుడూ వివాదాలకు దూరంగా ఉండే మీనా, ఈసారి మాత్రం తన సహనాన్ని పరీక్షిస్తున్నారని స్పష్టంగా చెప్పుకొచ్చారు. చైల్డ్ ఆర్టిస్ట్‌గా కెరీర్ ప్రారంభించి, ఆపై హీరోయిన్‌గా స్టార్ స్టేటస్ అందుకున్న మీనా. సీతారామయ్య గారి మనవరాలు, చంటి, అబ్బాయిగారు, అల్లరి అల్లుడు, ముత్తు వంటి చిత్రాలతో ప్రేక్షకుల మనసుల్లో శాశ్వత స్థానం సంపాదించారు. ఇప్పటికీ క్యారెక్టర్ రోల్స్, కీలక పాత్రలతో తన సెకండ్ ఇన్నింగ్స్‌ను విజయవంతంగా కొనసాగిస్తున్నారు.అయితే ఇటీవల మీనా రెండో పెళ్లి చేసుకోబోతున్నారంటూ వస్తున్న కథనాలు ఆమెను తీవ్రంగా కలచివేశాయట. వ్యక్తిగత జీవితంలో ఇప్పటికే పెద్ద విషాదాన్ని ఎదుర్కొన్న మీనా, మళ్లీ ఇలాంటి అసత్య ప్రచారాలు తనను మానసికంగా బాధిస్తున్నాయని తెలిపారు. “నిజం ఏంటో తెలుసుకోకుండా, మీ ఇష్టం వచ్చినట్లు కథలు అల్లడం ఎంతవరకు కరెక్ట్ ?” అంటూ ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను ఒక ఒంటరి మహిళనని, అంతేకాదు ఒక కుమార్తె తల్లినని గుర్తుచేశారు. ఈ వార్తలు తన కూతురు చూసినప్పుడు ఆమె మనసుపై ఎలాంటి ప్రభావం పడుతుందో ఆలోచించాలంటూ మీడియా, సోషల్ మీడియాను కోరారు.ఇలాంటి రూమర్లకు స్పందించి తన సమయం, ఆరోగ్యం, ఎనర్జీని వృథా చేసుకోవాలని తనకు లేదని, పాజిటివ్‌గా జీవించడమే తన లక్ష్యమని మీనా స్పష్టం చేశారు. “కర్మ అనేది ఉంటుంది అని అది ఎవరినీ వదిలిపెట్టదు” అనే ఆమె మాటలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. మొత్తానికి ఎప్పుడూ సైలెంట్‌గా ఉండే మీనా ఇలా ఫైర్ అవ్వటం చూసి అభిమానులు ఆశ్చర్యపోతున్నారు. ఇకనైనా ఇలాంటి తప్పుడు ప్రచారాలు ఆగిపోవాలని ఆమె స్పష్టమైన హెచ్చరిక ఇచ్చినట్టే భావించాలి.

## కోటి రూపాయలు పారితోషికం అందుకుంటుంది

‘ధమాకా’ తర్వాత హీరోయిన్ గా శ్రీలీల ఖాతాలో ఒక్క హిట్టు కూడా పడలేదు. బాలకృష్ణ- అనిల్ రావిపూడి కాంబినేషన్లో వచ్చిన ‘భగవంత్ కేసరి’ హిట్ అయినా.. అందులో శ్రీలీల హీరోయిన్ కాదు. అయినప్పటికీ దాని సక్సెస్ క్రెడిట్ శ్రీలీల ఖాతాలో పడలేదు.’స్కంద’ ‘ఆదికేశవ’ ‘ఎక్స్ట్రా ఆర్డియనరీ మెన్’ ‘గుంటూరు కారం’ ‘రాబిన్ హుడ్’ ‘జూనియర్’ ‘మాస్ జాతర’ ‘పరాశక్తి’ ఇలా అన్నీ డిజాస్టర్లే. వేరే హీరోయిన్ ట్రాక్ రికార్డు ఇలా ఉంటే.. ఈపాటికి దుకాణం సర్దేసేది. కానీ శ్రీలీల ఆ విషయంలో లక్కీ అనే చెప్పాలి. ఇన్ని డిజాస్టర్లు పడినప్పటికీ.. ఆమె డిమాండ్ ఏమీ తగ్గలేదు. ఇప్పటికీ ఆమె కోటి రూపాయలు పారితోషికం అందుకుంటుంది. ప్రస్తుతం ఆమె హిందీలో 2 సినిమాల్లో నటిస్తుంది.అవి రెండూ క్రేజీ ప్రాజెక్టులే. మరోవైపు తమిళంలో క్రేజీ ఆఫర్లు అందుకుంటుంది. ధనుష్ 50వ సినిమాలో సాయి పల్లవితో పాటు మరో హీరోయిన్ గా నటిస్తుంది. అలాగే అజిత్ హీరోగా అధిక్ రవిచంద్రన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమాలో కూడా హీరోయిన్ గా నటిస్తుంది.మరోవైపు పవన్ కళ్యాణ్ కి జోడీగా ‘ఉస్తాద్ భగత్ సింగ్’ సినిమాలో నటించింది. హరీష్ శంకర్ దర్శకత్వం వహించిన సినిమా అది. మార్చి 26న రిలీజ్ అవుతుంది. ఈ సినిమాకి సంబంధించి శ్రీలీల తన పాత్రకి డబ్బింగ్ చెప్పడం కూడా పూర్తయ్యింది. ఈ ఒక్క సినిమా హిట్ అయితే.. శ్రీలీల ఫ్లాప్స్ నుండి బయటపడినట్టే. దర్శకుడు హరీష్ శంకర్ కి కూడా ఫ్లాప్స్ లో ఉన్న హీరోయిన్స్ ని బయటపడేసిన ట్రాక్ రికార్డ్ ఉంది. సో శ్రీలీలకి గుడ్ టైమ్ స్టార్ట్ అయినట్టే...!




## భార్యపై ప్రేమను చాటుకున్న నిక్ జోనస్



తన భార్య, గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా సంస్కృతిని గౌరవిస్తూ ఆయన చేసిన ఈ పని ఇప్పుడు నెటిజన్ల మనసు గెలుచుకుంటోంది. పురుషులు కూడా ఇలా చేయవచ్చా? అని అందరూ ఆశ్చర్యపోయేలా చేసిన ఆ విశేషాలేంటో చూద్దాం.. ఆయన ఒక గ్లోబల్ మ్యూజిక్ ఐకాన్. ఆమె ప్రపంచం మెచ్చిన భారతీయ నటి. వీరిద్దరి జోడీ అంటేనే ఒక సెలబ్రేషన్. తాజాగా ఆ పాప్ సింగర్ తన భార్య నటిస్తున్న ‘ద బ్లఫ్’ సినిమాలోని ‘బ్లడీ మేరీ’ పాత్రకు గుర్తుగా ఒక కాక్టెయిల్ తయారు చేస్తున్న వీడియోను షేర్ చేశారు. అయితే, అందరి దృష్టి ఆ కాక్టెయిల్ మీద కంటే ఆయన మణికట్టుపై ఉన్న ఒక నల్లపూసల గొలుసు మీదకు వెళ్లింది. హిందూ సంప్రదాయంలో కేవలం మహిళలు మాత్రమే ధరించే మంగళసూత్రాన్ని ఆయన బ్రాస్‌లెట్ రూపంలో ధరించడం ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ఆ పాప్ స్టార్ మరెవరో కాదు.. నిక్ జోనస్. సాధారణంగా మంగళసూత్రం అంటే వివాహితలకు చిహ్నం. నల్లపూసలు, బంగారు సూత్రాలతో ఉండే ఈ పవిత్ర బంధం ఇప్పుడు ఫ్యాషన్ ప్రపంచంలో కొత్త పుంతలు తొక్కుతోంది. గతంలో సోనమ్ కపూర్ తన రాశి చక్రంతో కూడిన మంగళసూత్రాన్ని ఎంచుకోగా, ఆలియా భట్ తన హారంలో ఇన్ఫినిటీ గుర్తును చేర్చుకుంది. రాధికా మర్చంట్ సైతం తన మంగళసూత్రాన్ని బ్రాస్‌లెట్‌గా ధరించి ఆశ్చర్యపరిచింది. అయితే, ఇప్పుడు నిక్ జోనస్ దానిని ధరించడం ద్వారా ఒక సరికొత్త చర్చకు తెరలేపారు.పెళ్లయిన వస్తువులను, గుర్తులను కేవలం మహిళలు మాత్రమే ధరించాలా? అనే చర్చ ఎప్పటి నుంచో ఉంది. చాలామంది పురుషులు పెళ్లి ఉంగరాలను కూడా పెట్టుకోవడానికి ఇష్టపడని ఈ రోజుల్లో, నిక్ జోనస్ తన భార్య దేశపు సంప్రదాయాన్ని తన మణికట్టుపై ధరించడం విశేషం. ఇది కేవలం స్టైల్ కోసం చేసిన ప్రయత్నం కాదు, తన భార్య నమ్మకాల పట్ల ఆయనకు ఉన్న గౌరవానికి, ప్రేమకు నిదర్శనం. భార్యాభర్తలు ఇద్దరూ సమానమే అనే భావనను ఆయన ఈ చిన్న చర్య ద్వారా చాటిచెప్పారు. నిక్ జోనస్ ప్రభావంతో ఇప్పుడు పురుషుల మంగళసూత్ర బ్రాస్‌లెట్లకు విపరీతమైన డిమాండ్ పెరుగుతోందని ప్రముఖ జ్యువెలరీ డిజైనర్లు చెబుతున్నారు.

## పవర్‌ఫుల్ లాయర్‌గా తాప్సీ పన్ను




ఒకప్పుడు తన అందాలతో తెలుగు ప్రేక్షకులను అలరించారు ఉత్తరాది భామ తాప్సీ పన్ను. కానీ అందరు హీరోయిన్ల మాదిరిగానే ఆమెకు బాలీవుడ్‌పై మోజు పుట్టి అక్కడే సెటిలైపోయింది. ఒకటి రెండు హిట్లు తప్పించి హిందీ చిత్ర పరిశ్రమలో తాప్సీ కెరీర్‌లో పెద్దగా మెరుపులు లేవు. కానీ ఏదో కిందా మీదా పడుతూ ఉనికిని చాటుకునే ప్రయత్నం చేస్తున్నారు తాప్సీ. దోబారా, తడ్కా, బ్లర్, ధక్ ధక్, డూంకీ, ఖేల్ ఖేల్ మై తదితర సినిమాలలో ఆమె నటించారు. తాజాగా తాప్సీ పన్ను లీడ్ రోల్‌లో నటించిన చిత్రం అస్సీ. మహిళలపై లైంగిక వేధింపులు, అత్యాచారాల బ్యాక్‌డ్రాప్‌లో యదార్ధ ఘటనల తెరకెక్కిన లేడీ ఓరియెంటెడ్ మూవీ అస్సీ. కోర్ట్ డ్రామాగా తెరకెక్కిన ఈ చిత్రంలో తాప్సీ పన్ను పవర్‌ఫుల్ లాయర్‌గా నటించారు. ఫిబ్రవరి 20వ తేదీన ఈ సినిమా ప్రేక్షకుల ముందుకొచ్చింది. టీ సిరీస్ ఫిల్మ్స్, బెనారస్ మీడియా వర్క్స్ బ్యానర్‌పై భూషణ్ కుమార్, కృషన్ కుమార్, అనుభవ్ సిన్హాలు సంయుక్తంగా అస్సీ మూవీని నిర్మించగా.. అనుభవ్ సిన్హా దర్శకత్వం వహించారు. తాప్సీతో పాటు కని కుస్రుతి, రేవతి, మనోజ్ పహ్వా, కుముద్ మిశ్రా, మహమ్మద్ జీషన్ ఆయూబ్, సత్యజీత్ శర్మ, విపుల్ గుప్తా తదితరులు కీలకపాత్రలు పోషించారు. సీతా పహ్వా, సుప్రీయ పాఠక్, నసీరుద్దీన్ షాలు గెస్ట్ రోల్‌లో అలరించారు. ఈవారం ముల్లిగన్ ఈ సినిమాకు సినిమాటోగ్రాఫర్‌గా వ్యవహరించగా.. అమర్జిత్ సింగ్ ఎడిటింగ్ బాధ్యతలు నిర్వర్తించారు. రంజిత్ బరత్ సంగీత దర్శకత్వం వహించారు.

## స్టార్ హీరోహీరోయిన్లకు మించిన క్రేజ్



ప్రస్తుతం తెలుగు బుల్లితెరపై దూసుకుపోతున్న సీరియల్ గుండె నిండా గుడిగంటలు. అత్యధిక టీఆర్పీ రేటింగ్ తో ఈ సీరియల్ రెండు తెలుగు రాష్ట్రాల్లోని ఫ్యామిలీ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. సాధారణ మధ్య తరగతి కుటుంబ కథతో సాగుతున్న ఈ సీరియల్ ప్రతి ఒక్కరికి కనెక్ట్ అవుతుంది. అందుకే ఈ సీరియల్ కు రోజు రోజుకీ విపరీతమైన రెస్పాన్స్ వస్తుంది. ఇక ఇందులో ప్రధాన పాత్రలు బాలు, మీనా జోడికి సెపరేట్ ఫ్యాన్ బేస్ ఉందంటే అతిశయోక్తి కాదు. ముఖ్యంగా మీనా గురించి చెప్పుకుంటే.. అందంతోపాటు పద్దతిగా చీరకట్టులో కనిపిస్తూ అద్భుతమైన నటనతో కట్టిపడేస్తుంది. మీనా అసలు పేరు అమూల్య గౌడ. కన్నడ సినీరంగానికి చెందిన ఈ ముద్దుగుమ్మకు తెలుగులో ఫాలోయింగ్ ఎక్కువే. సీరియల్లో పద్దతిగా కనిపించే అమూల్య.. సోషల్ మీడియాలో మాత్రం గ్లామరస్ ఫోటోలతో రచ్చ చేస్తుంది. నెట్టింట ఈ అమ్మడు చేసే అరాచకం గురించి చెప్పక్కర్లేదు. మైసూర్ కు చెందిన అమూల్య గౌడ.. దాదాపు పదేళ్ల క్రితం సినీప్రయాణం స్టార్ట్ చేసింది. కన్నడ సీరియల్ స్వాతి ముత్తుతో నటిగా తెరంగేట్రం చేసింది. ఆ తర్వాత కోమలి సీరియల్ ద్వారా ఫేమ్ సంపాదించుకుంది. కన్నడలో పలు సీరియల్స్ చేసిన ఈ అమ్మడు.. కార్తీక దీపం సీరియల్లో శౌర్య పాత్రతో తెలుగు అడియన్స్ ముందుకు వచ్చింది. ఇందులో రౌడీ బేబీగా మరింత పాపులర్ అయ్యింది.ఆ తర్వాత గుండె నిండా గుడిగంటలు సీరియల్లో మీనా పాత్రతో మరింత పాపులర్ అయ్యింది. ఈ సీరియల్ ఆమె కెరీర్ టర్నింగ్ పాయింట్ అయ్యింది. ప్రస్తుతం ఈ సీరియల్ విజయవంతంగా దూసుకుపోతుంది. ఇక ఇప్పుడు ఆమె సోషల్ మీడియాలో గ్లామర్ లుక్స్ తో హీటెక్కిస్తుంది. ఇదిలా ఉంటే.. అమూల్య గౌడ ఒక్క ఎపిసోడ్ కోసం రూ.30 నుంచి రూ.35 వేలు తీసుకుంటుందట.

## ఫంకీ క్లోజింగ్ కలెక్షన్లు...

సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్‌పై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్యలు నిర్మించిన చిత్రం ఫంకీ. విశ్వక్‌సేన్, కాయదు లోహర్‌లు జంటగా నటించగా.. జాతిరత్నాలు ఫేమ్ అనుదీప్ కేవీ దర్శకత్వం వహించారు. వీకే నరేష్, వీటీవీ గణేష్, సంపత్ రాజ్, ఈశ్వరి రావు, రఘుబాబు, మురళీధర్ గౌడ్ తదితరులు ఇతర పాత్రలు పోషించారు. ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్ డైరెక్షన్ చేశారు.. నవీన్ నూలి ఎడిటర్‌గా, సురేష్ సారంగం సినిమాటోగ్రాఫర్‌గా వ్యవహరించారు. వాలంటైన్స్ డే కానుకగా ఫిబ్రవరి 13వ తేదీన ఫంకీ మూవీ వరల్డ్ వైడ్‌గా ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ నేపథ్యంలో ఫంకీ బడ్జెట్ ఎంత? ప్రీ రిలీజ్ బిజినెస్ ఎంత? బ్రేక్‌ఈవెన్ టార్గెట్ ఎంత? విశ్వక్‌సేన్ మూవీకి క్లోజింగ్ కలెక్షన్స్ ఎంత? ఫంకీకి లాభమెంత? నష్టమెంత? అనేది పరిశీలిస్తే...నటీనటులు, సాంకేతిక నిపుణుల రెమ్యునరేషన్, ప్రొడక్షన్ కాస్ట్, ప్రమోషనల్ ఖర్చులు కలిపి ఫంకీ సినిమాకు దాదాపు 25 కోట్ల రూపాయల బడ్జెట్ అయ్యింది.




Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,

Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com